

ఆంధ్రసచిత్ర వారపత్రిక
3-9, జనవరి, '86
రు. 2-50





లక్ష్మీ ఫిలింస్
డివిజన్
కిరాతకుడు
ఎ.కోదండరామిరెడ్డి
ఇళయరాజా
లోక్‌సింగ్
సత్యమూర్తి
కోటగిరి వెంకటేశ్వరరావు
లక్ష్మీ ఫిలింస్
Bhaskar
LAKSHMI PUBS



తొలి
ప్రథమ
తాంబూలం!
మా వెరైటీలు...
999, 888,
777 & 666
GB
గాంధి టెక్స్
కాటన్ శారీస్

కల్పాక్కంలో జియా రాజీవ్‌ల భేటీ?

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

అణుబాంబు అంటే ఏమిటో తెలియదని అంటున్న జనరల్ జియా ఉల్ హక్‌కి ఏ పరిస్థితిలోనూ భారతదేశం అణుబాంబుని తయారు చెయ్యదని చెప్తున్న రాజీవ్‌గాంధి ఈమధ్యనే కల్పాక్కం బ్రీడర్ రియాక్టర్ చూపించారు ఆ సమయంలో మనం రహస్యంగా వారిద్దరి సంభాషణని వింటే అది అచ్చు ఇలాగే ఉంటుంది

జియా రాజీవ్! మీరు చిన్నకుర్రవాళ్లయినా తెలివైన వారు ఇంత దూరం మీరు నన్ను తీసుకువచ్చారు కాని బాంబు ఎక్కడున్నదో మీకు తెలియదంటున్నారు

రాజీవ్ బాంబా! ఏ బాంబు? మీకు తెలుసు ఇది గాంధి పుట్టిన దేశం

జియా గుర్తు లేకేం వాళ్లిద్దరు ఉండేవారు మీ అమ్మగారు పొఖారన్‌లో బాంబు పేల్చారు దానిని మీరేదో ప్రయోగం అన్నారు మీ దగ్గర ఇంకా కొన్ని ఉన్నాయని నా నమ్మకం

రాజీవ్ మీతో వచ్చిన చిక్కే ఇది. మీరు ఎవరినీ నమ్మరు జనరల్ గారూ! భుట్టో మీద కూడా నమ్మకం లేక ఆయనని మీరు ఉరి తీసారు మొట్టమొదటి ఇస్లామిక్ బాంబు తయారు చెయ్యబోతున్నామని ఆయన చెప్పేవారు పాపం! మీరు ఆయనని ఉరి తీయకుండా ఉంటే ఈపాటికి మీకు ఒకటి ఉండేది

జియా భుట్టోని మరిచిపోండి ఆయన ఇస్లామిక్ బాంబు తయారు చెయబోతున్నామని అన్నారే కాని అణుబాంబు కాదు ఈ ప్రపంచంలో ఇస్లాం కంటే శాంతియుతమైన మతం లేదు బాంబుల మీద దానికి నమ్మకం లేదు మా అరాఫత్‌ని చూడండి, మహాత్మాగాంధిగారి అడుగుజాడలలో నడుస్తున్నాడు

రాజీవ్ మాకు కూడా బాంబులంటే నమ్మకం లేదు ఈస్టిండియా కంపెనీ కాలం నాటి పాతవి మా దగ్గర కొన్ని ఉన్నాయి మేము వాటిని అప్పుడప్పుడు, ముఖ్యంగా రిపబ్లిక్ దినోత్సవం నాడు ఎవరూ చూడకుండా వాటిని ఉపయోగిస్తుంటాము ఇప్పుడు మీరు చూసిన ఈ కేంద్రం ప్రపంచంలో అన్నిటి కన్నా శాంతియుతమైన అణువిద్యుత్ కేంద్రం ఇది తయారు చేసేది ప్లూటోనియం కొద్దిగా యురేనియం అంతకంటె ఏమీ కాదు

జియా అల్లా దయ మేము కూడా అదే చేస్తున్నాము ప్లూటోనియం, కొంత యురేనియం చేస్తున్నట్లు మా ఖాన్ నాతో అన్నారు కానీ అది విద్యుత్ కేంద్రాలకి తప్ప మరెందుకూ పనికిరాని సరుకు

రాజీవ్ మాది ఆ విద్యుత్ కేంద్రాలకి కూడా పనికిరాదు మీ శాస్త్రవేత్తలు మా వాళ్ల కన్నా సమర్థులని మీరన్నారు ఒప్పుకుంటాను మా విద్యుత్ కేంద్రాలు ఏదో సీల పోయిందనో బాయిలర్‌లలో నీళ్లు లేవనో నెలల తరబడి మూలపడి ఉంటాయి మా ఇంధనం కూడా సరైనది కాదు దానికి బొగ్గో, ఆవు పేడో కలిపితే తప్ప మండదు మళ్లీ ఎవరితోనూ అనకండి తారాపూర్‌లో మేము ఇంధనంగా వాడుతున్నది ఆవు పేడే మా శాస్త్రవేత్తలలో సగం మంది ఆఫీసు పని అయిన తర్వాత పొలాలకి వెళ్లి ఆవులని కాస్తుంటారు

జియా మా ఖాన్ కూడా ఇలాగే అంటూ ఉంటారు మీరందరూ ఎంతో దుమారం లేవదీసిన కహూటా ఒక పెద్ద గోశాల తప్ప మరేమీ కాదు అక్కడ చాలా గేదెలు కూడా ఉన్నాయి అక్కడి నించి సరాసరి పర్వెన్స్‌కి పేడని తీసుకు వెళ్లటానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన కన్వేయర్ బెల్ట్ ఏర్పాటు ఉన్నది

రాజీవ్ పర్నెస్‌లా! ఏమి పర్నెస్‌లు? కహూటాలో మీకు ఎలాంటి పర్నెస్‌లు లేవనుకున్నాను రహస్యంగా మీరేమీ చెయ్యటం లేదు కదా?

జియా రహస్యంగానా? మనం స్నేహితులమని నేను భావిస్తున్నాను ఈ ప్రపంచం మొత్తం మీద మీరొక్కరే నాకు మిత్రులు మేము ఏ బాంబూ చెయ్యటం లేదని గట్టిగా చెపుతున్నాను మళ్లీ తెలిపే వరకూ భవిష్యత్తులో కూడా మేము బాంబు చెయ్యబోవటం లేదు

రాజీవ్ మీరూ నా మాట నమ్మవచ్చు మా దగ్గర కూడా బాంబులు లేవు మళ్లీ తెలియచేసే వరకూ మేము వాటిని చెయ్యబోము

జియా మనం ఇప్పుడు మాట్లాడుకోవచ్చు మీకు ఆరో లేక ఎనిమిదో అణువిద్యుత్ కేంద్రాలు ఉన్నాయి మరో డజను పెట్టుకోబోతున్నారు కాని మీరు అణుబాంబు మాత్రం తయారు చెయ్యబోవటం లేదు


రాజీవ్ ఆత్మసాక్షిగా మీ వంటి మిత్రులున్నప్పుడు మాకు అణుబాంబుల అవసరం ఏముంటుంది? కాని మీరు మళ్లీ తెలియచేసే వరకని అన్నారే మరి దాని సంగతేమిటి?

జియా ఓహో! నాకు తెలియదు అప్పుడప్పుడు మా ఖాన్ నా దగ్గరికి వచ్చి అంతా సవ్యంగా ఉందో లేదో తెలుసుకోవాలంటే మనం కూడా పెద్ద ప్రేలుడు ఒకటి జరపాలని అంటూ ఉంటారు

రాజీవ్ నేను పొఖారన్ గురించి అడిగినప్పుడల్లా మా అమ్మగారు కూడా ఇలాగే అనేవారు ఈ రాజకీయవాదులంతా చాలా గడుసువాళ్లు తప్పించుకోటానికి ఎన్నో సాకులుంటాయి వాళ్లకి

జియా మనం అంటే మీరూ నేనూ రాజకీయవాదులం కాము నేను సైనికుడిని మీరు విమాన చోదకులు నా పని పూర్తి అయిపోగానే తిరిగి నేను బారక్స్‌కి వెళ్లిపోతాను మీరు విమానాశ్రయానికి వెళ్తారు అయితే మీరు మీ అమ్మగారిలా బాంబు పేల్చమని మాట ఇవ్వాలి

రాజీవ్ తప్పకుండా నేను ప్రతి నెలా మాస్కో




అందంగా ఉండే యిళ్ళ కోసం
నెరొలాక్ ఆయిల్ బౌండ్ డిస్టెంపర్
పెయింట్ టెక్నాలజీ తెలిసిన కంపెనీ నుండి.

వాతావరణం, కాలం ఈ రెండూ కలిగించే నష్టాన్నుండి ఏ యిల్లూ తప్పించుకోలేదు.

అందుకని మీ యింటికి కావలసింది ఒక ఉత్తమమైన పెయింట్ యిచ్చే రక్షణ నెరొలాక్ ఆయిల్ బౌండ్ డిస్టెంపర్ ఈ రంగుల యొక్క ఆకర్షణీయమైన ఛాయలు మీ యింటి గోడలలో కొత్త అందాలను నింపుతాయి వీటి యొక్క ఉత్తమ లక్షణాలు మీ గోడలకు చిరకాలపు రక్షణ నిస్తాయి నెరొలాక్ ఆయిల్ బౌండ్ డిస్టెంపర్, నెరొలాక్ సింథటిక్ ఎనామిల్, నెరొలాక్ ఏక్రలిక్ ఎమల్షన్ యివన్నీ పెయింట్ టెక్నాలజీని తెలుసుకొని అర్థం చేసుకున్న కంపెనీ వారిచే తయారు చేయబడ్డాయి కాన్సాయీ పెయింట్స్, జపాన్ వారితో, మా సహకారంతో భారత ధేశంలోకి, మారుతీ కోసం, అధునిక పెయింట్ టెక్నాలజీ వచ్చింది గుడ్‌లాస్ నెరొలాక్ పెయింట్స్— ఉత్తమమైన టెక్నాలజీ మీకు ఉత్తమమైన పెయింట్స్ అందిచ్చేందుకు

అందమైన రక్షణ





నెరొలాక్ పెయింట్స్

ప్రతి రూపం, ప్రతి రంగూ, మరెంతో మేలుగా!

ULKA-GNP-3-85 TEL

న్యూఢిల్లీ లేఖ

వెళ్తూ ఉంటాను కదా! గతనెల నేను అక్కడికి వెళ్లినప్పుడు అంతా సవ్యంగా ఉన్నప్పుడే మేము బాంబులు తయారు చెయ్యాలని వాళ్ళు అదే పనిగా చెప్పారు ఎందుకంటే ఆ జియా ఏదో గొడవ తీసుకు వస్తాడన్నారు మీరు దచ్చి వారి దగ్గర్నించి తెచ్చినట్లే వాళ్ళు అమెరికా నించి చాటుగా ఎత్తుకొచ్చిన తాజా సాంకేతిక విజ్ఞానాన్ని మాకు ఇస్తామని అన్నారు కానీ నేను అవసరం లేదన్నాను

జియా గోర్బచేవ్ అన్నారా అలా? ఈ అగ్రరాజ్యాలన్నీ ఒకటే రీగన్ నాతో ఏమన్నారో తెలుసా? సరిగ్గా అవే మాటలు ఆయన కూడా అన్నారు ఈ కుర్రవాడు రాజీవ్ నాకు చాలా ఇబ్బంది కలిగిస్తాడన్నారాయన

రాజీవ్ వాళ్లిద్దరూ మనకి ఇబ్బంది కలిగించాలనుకుంటున్నారు మనిద్దరం శాంతి కాముకులం, దైవభక్తి కలవాళ్లం మన మైత్రికి వాళ్ళు అసూయ చెందుతున్నారు సరే, ఇంతకీ రీగన్‌తో మీరేమన్నారు?

జియా మీరు గోర్బచేవ్‌తో చెప్పిన విధంగానే నేనూ రీగన్‌తో చెప్పాను అది ఉన్నతమైనటువంటిదైనా, తక్కువ రకంది అయినా మాకు ఎలాంటి సాంకేతిక విజ్ఞానమూ అక్కర లేదన్నాను మేము మా బయోగాస్ ప్లాంట్‌లతో హాయిగా ఉన్నామని చెప్పాను వాళ్ల దగ్గర ఆవులు కూడా ఉన్నాయి వాటికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వాళ్ళు నాకు ఉచితంగా ఇచ్చారు

రాజీవ్ నాకిప్పుడు మనశ్శాంతిగా ఉంది నేను కూడా గోర్బచేవ్ దగ్గర నించి ఈస్టిండియా కంపెనీ వాళ్ళు వదలి వెళ్లిన పాత తుపాకులకి సంబందించిన సాంకేతిక విజ్ఞానాన్ని తీసుకున్నాను మీకు తెలుసు కదా 'ఓల్డ్ ఈజ్ గోల్డ్' అంటారు రీగన్ మీకు తుపాకులు ఇచ్చారా? లేక వెన్న ఇచ్చారా?

జియా ఆ కౌబాయ్ దగ్గర నించి నాకే తుపాకులూ అక్కరలేదు మాకు కావలసిన తుపాకులని మేమే తయారు చేసుకుంటాము ఆ మాటకి వస్తే అంతకన్నా ఎక్కువే తయారు చేస్తాము కాబూల్‌లో గోర్బచేవ్ మనుషులతో పోరాడటానికి వాటిని మేము అక్కడికి పంపిస్తున్నాము

ఆ సమయంలో కల్పాక్కం కేంద్రం బయట ప్రేలుడు వినిపించింది కొంతమంది కుర్రవాళ్ళు నవ్వు ముఖాలతో గబగబా లోపలికి వచ్చారు

జియా ఏమిటది? మీరు మళ్లీ ప్రయోగాలు మొదలు పెట్టారా?


రాజీవ్ ఓహో! కాదు అవి కొన్ని మిగిలిపోయిన దీపావళి టపాకాయలు అబ్బాయిలూ! అంతా బాగా జరిగిందా?


బృందం చిట్టచివరి బాంబు పేల్చాము ఇంకేమీ మిగలలేదు

జియా నేను కూడా మా దేశం వెళ్లి చూడాలి ఖాన్ కూడా చిట్టచివరి బాంబు పేల్చాలని అంటున్నారు అదెలా ఉంటుందో? □

రాజ కయ్యాలు

—శంకు





చాలా బాగుంది

22-28 రాద ముఖ చిత్రముతో వెలుపడిన సంచికలో (అ)ప్రయోజకుడు కథ చాలా బాగుంది

ఏ శారదా శంకర్ విజయనగరం

కథలు

నటి రాధ ముఖ చిత్రంతో వెలువడిన 22-28 సంచికలో వక్కలంక పద్మావతిగారి అభిషేకం కథలో సందర్భోచితంగా ఎత్తుకున్న మంత్రాలు కుతూహలం కలిగించాయి సమాజ తృప్తికోసం అంటూ ఆభిషేకాలు ఆడంబరంగా జరుపుతూ తద్వారా తలకుమించిన భారాన్ని చేజేతులా మిదికెత్తుకుని సతమతమయ్యే రమణమూర్తి లాంటి సామాన్య సగటు మానవులు ఈ రోజులలో కూడా కానవస్తున్నారు

పాట్నాడి చక్రరావు విశాఖపట్నం

సీరియల్స్

ప్రతిభ సీరియల్‌ను ఇంత చక్కగా అందిస్తున్న డాక్టరు ముదిగొండ గారికి నాట్యకళారంగములో వారికి గల ప్రతిభను యినుమడింప చేస్తున్నది నాట్యం ప్రధానాంశముగా గల యింత మంచి కథను చక్కటి చిత్రముగా రూపొందిస్తే చాలా బాగుంటుందని నా కోరిక

బి రామచంద్రసింగ్, నందికుట్కూరు

* * *

మా అభిమాన నటుడు కమలహాసన్ ముఖచిత్రంతో వెలువడిన 1-11-85 నాటి సచిత్ర వారపత్రిక అత్యంత ఆకర్షణీయంగా ఉంది కాంచన పాదం సీరియల్ చాలా ఇంటరెస్టుగా ఉంటోంది

యం డి అస్లాం, పెద్ది రమేష్, ఇల్లెందు

* * *

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో 3 వారాల బట్టి ప్రచురిస్తున్న సీరియల్ త్రివేణీ సంగమం చదువుతున్నాము ఈ సీరియల్ చదువుతున్నప్పుడు మంచి ఆసక్తికరంగా ఉంటున్నది. రచయిత సులభ శైలిలో చదువరులకు మంచి ఉత్కంఠత కలిగించే విధంగా రచన సాగిస్తున్నారు నేటి సమాజములో వరకట్న పిశాచానికి బలైపోతున్న ఎందరో యువతులు ఈ కథలోని హీరోయిన్ అరుంధతి వలె కట్నం తీసుకొనే వారిని వివాహము చేసుకొనమని ఒక ప్రమాణంపై నిలబడిన నాడు కొంత వరకు ఈ సమస్య పరిష్కరించ వచ్చును ఈ సమస్యపై ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా సమాజంలోని మనుష్యులలో మార్పు రావాలి ముందేమి జరుగుతుందో అన్న టెంపోతో రచన సాగిస్తున్న శ్రీ దూరి వెంకట్రావు గారికి మా ధన్యవాదములు

ఏ ఎస్ ఎన్ మూర్తి, విజయనగరం

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : (1938-1972)

3-9 జనవరి, '86

శ్రీ క్రోధన నామ సం మార్గశిర బ సప్తమి

సంపుటము 78 : సంచిక 17

సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల రు 2-50

పోస్టులో 6 నెలల చందా రు. 71-50


పోస్టులో 12 నెలల చందా రు. 143-00

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధినగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

కొత్త సీరియల్ ప్రారంభం!



సిరిపురానికే సిరిలా కనిపించే మేడ అది. ఆకుపచ్చటి రంగులో అందరి దృష్టిని ఆకర్షించి క్షణం నిలిచి చూసేలా చేస్తుంది.

గేటు దాటి లోపలికి వెళ్ళగానే బంతులు చేమంతులు తలలూపుతూ స్వాగతం చెబుతాయి. జాజుల ఘుమాళింపు మనసును పరవశింప చేస్తుంది.

ఎంత బాధనైనా మరిపించే ప్రశాంత సుందర గృహమనిపించే ఆ ఇంట్లో వున్న వ్యక్తి బాల్కనీలో అశాంతిగా అటు ఇటు తిరుగుతున్నాడు. అతణ్ని చూస్తోంటే ఏదో సమస్యతో సతమతమౌతున్నాడని పిస్తోంది.

గేటు వరకు వచ్చిన ప్రతిమ అతణ్ని చూడగానే ఆగిపోయింది.

"రవి ఏదో ఆలోచిస్తున్నాడు తను వెళితే విసుగు పడతాడేమో .." అనుకుంటుండగానే ఆమెను చూసిన రవి "ప్రతిమా ..." అని పిలిచాడు.

ప్రతిమ సందేహం వదిలి గేటు తెరుచుకొని లోపలికి వెళ్ళింది

పైకి రా అక్కడి నుండే చెప్పాడు రవి

ప్రతిమ పైకి వచ్చింది

ఆమె చేతిలో ముద్ద మందారాలు వున్నాయి

వాటి వంక, ఆమె వంక మార్చి చూశాడు రవి

ఏమిటి, మందారాలు పట్టుకొచ్చావు" చిన్నగా నవ్వాడు

ఇవి వనజ అదే మా స్నేహితురాలిచ్చిందని ప్రతిమ స్వరం తడబడుతోంది మాటలు పెగలడమే కష్టంగా ఉంది

తనీ పూలు గుళ్ళో అమ్మవారికివ్వ రావల్సింది అనుకుంది లోలోపల

కూర్చో రవి ఆమెకు కుర్చీ చూపించాడు

నేను మీతో మాట్లాడాలని వచ్చాను కూర్చోకుండానే అంది ప్రతిమ

'నీవు వచ్చావంటేనే ఏదో ముఖ్యమైన పని వుంటుందనుకున్నాను లేకపోతే ఇలా రావుగా అంటూ ఆమె వైపు చూసి నేనేదో కొత్తవాడినైనట్లు ఏమిటా భయం? అన్నాడు నిష్ఠూరత ధ్వనించే గొంతుకతో

భయంకాదు మీకెలా చెప్పాలో నని

'అలా ఆలోచిస్తున్నావంటే భయపడుతున్నావన్న మాటేగా అన్నాడు రవి

ప్రతిమ తలొంచుకుంది



"అతడు తనకు కొత్త కాదు అతడితో మాట్లాడాలనుకున్న విషయమే తనకు భయం కలిగిస్తోంది అతడేమనుకుంటాడో!"

'ఏమిటి, అలాగే నిల్చున్నావు? కూర్చో" మరో సారి చెప్పాడు రవి

ప్రతిమకు అతడి ఎదురుగా కూర్చోవాలంటే ఇబ్బంది అనిపించినా అతడు రెండుసార్లు చెప్పాక బాగుండదని కూర్చుంది

'ప్రతిమా, ఈ ఇల్లు ఈ వాతావరణం నీకు కొత్త అనిపిస్తున్నాయా?' పరిసరాలు చూస్తూ అన్నాడు రవి

ప్రతిమ కూడా చుట్టూ చూసింది

"తనకా ఆలోచనే రాలేదు తను చెప్పాలనుకున్నది ఎలా చెప్పాలని అనుకుంటున్నదే తప్ప దేన్ని గురించి ఆలోచించలేదు తనకీ ఇల్లు కొత్త కాదు చిన్ననాడు చాలాసార్లు వచ్చేందిక్కడికి రవి తల్లి ఆదరణ తను మరిచిపోలేదు. తననెంతో ప్రేమగా చూసేది బిస్కెట్లు చాక్లెట్లు ఇచ్చేది తను ఆశగా చూసే పూలను కోసి చేతిలో పెట్టేది తనను అప్పుడప్పుడు వస్తుండమని మరీ మరీ చెప్పేది

ప్రతిమా, నువ్వీ రోజు ఇక్కడికి రాగానే నాకు నువ్వు రెండు పిలక జడలతో భయం భయముగా వచ్చిన మొదటి రోజే గుర్తొచ్చింది ఆ భయం బెరుకుదనం



...ఎయిపుతో పాటు పెరిగినట్లున్నాయి నవ్వుతూ అన్నాడు రవి

ప్రతిమ అతడి వంక చూసి మెల్లని స్వరాన అంది అవి మాలాంటి కుటుంబాలలో ఆడపిల్లలకు సహజంగా వచ్చేవి

అలాగా నవ్వాడు రవి ఆ సహజ గుణాలున్న నీవు ఇలా రావడం ఆర్థోక్తిగా ఆగాడు

చాలా అవసరం అనిపించి వచ్చాను వెంటనే అంది ప్రతిమ

మా వాళ్ళ భవిష్యత్తు కష్టాల పాలు కాగూడదని మీ దగ్గరికి వచ్చాను

ఏమయింది? మాష్టారుగారి కోసం నేనేమైనా చేస్తాను చెప్పు ప్రతిమా నువ్వేం అనుమానించనక్కర్లేదు ఆలోచించనక్కర్లేదు మాష్టారుగారు నీకు తండ్రి అయితే నాకు దైవంతో సమానం ఆయన్నాదుకోవడం నా ధర్మం"

'మీరా మాట మీదే నిలవాలి ' అంది ప్రతిమ సూటిగా అతడి వైపు చూసి

'ఏం, నన్ను నమ్మలేక పోతున్నావా? బాధగా చూశాడు రవి

'మీకు నాన్నగారి మీద వున్న గౌరవం ' తెలుసు అందుకే నమ్మలేకపోతున్నాను నాన్నను చూడగానే మీరు మంచుముద్ద అవుతారు ఆయన అడిగింది కాదనలేరు "

రవి ఆశ్చర్యంగా చూశాడు

'ఆయన అడిగింది ఇస్తే ఆయనకు బాధ కలుగుతుందా?'

ప్రతిమ క్షణం మాట్లాడలేదు

ఔను మా నాన్న అడిగేది నా కోసం డబ్బు అది కొద్ది మొత్తం కాదు వేలల్లో దానితో నాకు వున్నత జీవితం లభ్యమవుతుందని నాన్న, అన్నయ్య అనుకుంటున్నారు కాని రవి నాతోనే మా ఇంట్లో పెండ్లి సమస్య తీరదు అన్నయ్యకు నలుగురు ఆడపిల్లలు వున్నారు

అందుకె నకు తొందరగా పెండ్లి చెయ్యాలనుకుంటున్నారు డబ్బు సర్దుబాటు చేస్తాను అన్నాడు రవి

మీరు డబ్బు ఇస్తానంటారని నాకు తెలుసు ఇవ్వవద్దని చెప్పేందుకె నేనిక్కడికి వచ్చాను

డబ్బివ్వవద్దా? చిత్రంగా చూశాడు

డబ్బులేదంటే పెండ్లి ఆగిపోతుంది మాష్టారు బాధపడతారు '

మా నాన్నకి బాధ కొత్త కాదు 'దానిగురించి మీరు ఆలోచించకండి నాకోసం మా వాళ్ళు అప్పు చెయ్యడం నాకిష్టంలేదు

ప్రతిమా ఆమె వైపు చూశాడు

నేనో మాట అడగనా?

అడగమన్నట్లు చూసింది ప్రతిమ

నీకా సంబంధం ఇష్టంలేదా?

'మీరలా అడుగుతారనే అనుకున్నాను కాని నేను ఇష్టం కష్టం గురించి ఆలోచించలేదు నాన్న, అన్నయ్యలకు భారంగా వున్నాను వీలైనంత తొందరగా వెళ్ళిపోవాలనే వుంది కాని వాళ్ళకు ముందు జీవితం శూన్యంగా మిగిల్చి వెళ్ళలేను ప్రతిమ చెబుతోంది

పెండ్లివాళ్ళ దగ్గర నుండి వాళ్ళు చూసి పోయిన నాలుగో రోజే లెటర్ వచ్చింది ఆ లెటర్ చూసి అన్ని సంబంధాలలాగే ఇది డబ్బు దగ్గరే తప్పి పోతోంది బాధగా అన్నాడు పరంధామయ్య

వాళ్ళు ఇదివరకు వచ్చిన వాళ్ళకన్నా కట్నం ఎక్కువ అడగడమే కాకుండా లాంఛనాలు, సామాను కావాలన్నారు

పోన్లెండి నాన్నా వాళ్ళ కోర్కెలు మనం తీర్చలేనప్పుడు ఏం చేస్తాం?మరో సంబంధం చూసుకుందాము తండ్రిని ఓదారుస్తున్నట్లుగా అన్నాడు శ్రీనివాసరావు

రవి రానట్లయితే ఆ ఆలోచన అంతటితో తెగి పోయేదే కాని అనుకోకుండా రవి ఆ లెటర్ వచ్చిన రెండవరోజే వచ్చాడు

అతడ్ని చూడగానే పరంధామయ్య ఆశ చిగురించింది

...అప్పు ...ఆలోచన వచ్చింది అతడికి

రవిని అప్పు అడిగి ప్రతిమకా సంబంధం చేసేస్తే బాగుంటుందనుకుంటు న్నాను కొడుకు ఆఫీసు నుండి రాగానే సలహా అడుగుతున్నట్లుగా అన్నాడు పరంధామయ్య

మంచి ఆలోచనే అన్నాడు శ్రీనివాసరావు

అతడికి చెల్లెలి పెండ్లి తొందరగా చెయ్యాలని వుంది

వాళ్ళ మాటలు వింటున్న ప్రతిమ వులిక్కి పడింది

'వీళ్ళకేమైనా మతిపోయిందా? శక్తికి మించిన పని చెయ్యాలనుకుంటు- న్నారు ' రాత్రి పరువులు వేశాక తండ్రి దగ్గరికి వచ్చి తన అభిప్రాయం చెప్పింది

వద్దు నాన్నా అంత డబ్బు తెచ్చి ఆ సంబంధం చెయ్యక్కర్లేదు

పరందామయ్య నవ్వాడు

పిచ్చి తల్లి అప్యాయంగా తల నిమిరాడు

'మనం ఇవ్వగలిగే డబ్బుకు ఎవరూ వచ్చేలా లేరు అప్పు తేక తప్పనప్పుడు కొద్దిలో వెనుకంజ వెయ్యడం ఎందుకు? ఈ సంబంధం అయితే నీవు సుఖపడతావు "

ప్రతిమ ఆ విషయమై తండ్రితో ఇంకేం మాట్లాడలేకపోయింది

వదినెతో చెప్పింది తర్వాత విషయం ఆలోచించకుండా ఇంత ధైర్యం చెయ్యొద్దని

'ప్రతిమా ఆమె వంక పరీక్షగా చూసింది హేమలత

'నీకీ సంబంధం ఇష్టంలేదు గదూ?'

అది కాదు వదినా 'ప్రతిమ ఏదో చెప్పబోతున్నా వినిపించుకోలేదామె

ఇంతవరకు వచ్చిన సంబంధాలలో చెప్పుకోదగ్గ వుద్యోగం వున్నవాళ్ళెవరూలేరు ఇతడు లెక్చరర్ నీవు సుఖపడతావు మళ్ళీ ఇలాంటి సంబంధం వస్తుందో లేదో! మనిషి అందమైనవాడు కాకున్నా కురూపి కాదు సరిపెట్టుకుని చేసుకోక తప్పదమ్మా మనలాంటి మధ్యతరగతి కుటుంబాలలో అంతకన్నా గత్యంతరంలేదు

నేను అతడు నచ్చలేదనడం లేదు వదినా అతడి స్థితికి అంత డబ్బు ఆశించకూడదు '

అలా అనుకునేవారెవరమ్మా?' అంది హేమలత

"మనం అనుకోవచ్చుగా

' అనుకుంటే నష్టం ఎవరికి? నీకీ సంబంధం గూడా తప్పిపోతుంది

"అయినా ఫరవాలేదు అంది ప్రతిమ

"నువ్వనుకున్నా మేమనుకోలేమమ్మా నిన్నో ఇంటిదాన్ని చెయ్యాల్సిన బాధ్యత మా మీద వుంది

'నా బాధ్యతే కాదు నీకు నలుగురు ఆడపిల్లలు వున్నారు' గుర్తు చేస్తున్నట్లుగా అంది

"అందుకే ఈ తొందర వాళ్ళు పెద్దవాళ్ళు కాక ముందే నీకు పెండ్లిచేసి పంపిస్తే మాకు కొంత దిగులు తగ్గుతుందనే, నీకు మనస్ఫూర్తిగా ఇష్టంలేదని తెలిసినా ఈ సంబంధం చేసుకోమంటున్నాను అంది హేమలత ఆమె మాటల్లో భయం, బాధ ప్రతిమను నోరెత్తనివ్వలేదు

'వదిన తన నింతవరకు పల్లెత్తు మాట కూడా అనలేదు తల్లి పోయాక ఆమెలో మార్పు వస్తుందని, తను అవస్థపడుతుందని అనుకున్నారు కొందరు కాని ఆమెలో మార్పులేదు తల్లి లేని లోటే తనకు తెలియనివ్వలేదు ఆమె మంచితనానికి తనవల్ల లభ్యమయ్యేది బాధా వీల్లేదు అలా జరగ్గూడదు వదులుకోలేనంత గొప్ప సంబంధం కాదది పొడవు పొట్టి కాని చామన ఛాయ విగ్రహంలో ఏ లోపం లేకున్నా కళ లేని మనిషనిపిస్తాడు పెండ్లికొడుకు అతడి వుద్యోగం చూసి తప్ప అతడ్ని చూసి మెచ్చుదగ్గ ప్రత్యేకతలేం లేవు అతడిలో అలాంటప్పుడు తను అతడ్ని చేసుకొని తన వాళ్ళను కష్టాల మడుగులో కూల్చటం ఎందుకు?' రాత్రంతా ఆలోచన్లతోనే గడిచింది

'తనే తండ్రి కన్నా ముందుగా రవి దగ్గరికి వెళ్ళాలి విషయం చెప్పి అప్పు ఇవ్వవద్దని కోరాలి ' అనుకుంది

తెల్లవారాక చకచక పనులు ముగించుకొని పెరట్లో మందారాలు కోసుకుని వదినా, వనజకు మందారాలు ఇష్టం ప్రొద్దెక్కితే వన్నె తరుగుతుంది ఇచ్చి వస్తాను అంది వనజ తన స్నేహితురాలు క్రిందటేడే పెండ్లై వారం కిందటే పురిటికి పుట్టింటికి వచ్చింది

మందారాలిచ్చేందుకు కాదు పెండ్లి కుదరబోతున్నదని చెప్పేందుకులే అంది హేమలత పరిహాసమాడుతూ

. ఆమెకు అనుమానం రాకుండా ఔనన్నట్లు ముసి ముసిగా నవ్వుతూ బైటికి వచ్చింది ప్రతిమ

తనేం చెయ్యబోతున్నదో తెలిస్తే వదిన తనను గుమ్మం దాటనిస్తుందా? ఇప్పటికే తనకు పెండ్లి కాలేదని బాదపడుతోంది రవి ఇంటి దగ్గరికి వచ్చింది

రవి వుండేది హైదరాబాదులో అప్పుడప్పుడు ఆ ఊరు వచ్చి ఒకటి రెండు రోజులు వుండిపోతాడు అతడి పొలం పనులు చూసే రంగయ్య ఆ ఇంటి కాంపౌండులోనే ఓ ప్రక్క గుడిసె వేసుకుని భార్యాపిల్లలతో వుంటూ ఆ ఇంటిని ఎప్పుడూ మనుషులున్న ఇల్లులాగే వుంచుతున్నాడు అలా వుంచాలని రవి ఆదేశం అతడు తెలపకుండానే వస్తుండడం వల్ల రంగయ్య అశ్రద్ధ చేసేందుకు వీల్లేదు రవి అంటే అతడికి ఎంత అబిమానమో అంత బయంకూడా

రవి గురించి ఆలోచిస్తూ అతడ్ని చూసి 'లోపలకు వెళ్ళాలా? వద్దా?' అనుకుంటుండగా ఆతడు ఎలవడం జరిగింది .

మీరు రమ్మనగానే వచ్చాను కాని నేను చెప్పాలనుకున్నది చెప్పగలనో లేదోననుకున్నాను కాక మీ మాటలే నా మనసును బైటికి లాగేశాయి తను వచ్చిన కారణం వివరించింది ప్రతిమ

నీ మాటల్లో నీ మనసు నాకు కనిపించింది కాని నిన్ను నీవు తెలుసుకోలేకపోయావు అన్నాడు రవి

'నన్ను నేను తెలుసుకోవడమేమిటి? అర్ధం కాని దానిలా చూసింది ప్రతిమ

అంటే నీలో బావం నీకే తెలియలేదు

ఏమిటది? అంది ప్రతిమ

మీ వదినగారు తెలుసుకుని నీతో చెప్పారు కూడా

రవీ, మీరేమంటున్నారు? కలవరంగా చూసింది

అసలు నీకా సంబంధం ఇష్టంలేదు

ఇష్టం లేదంటే తప్పించుకొనేందుకు ఈ మార్గం ఎన్నుకొనక్కర్లేదు

రవి మెల్లగా నవ్వాడు

నిజమే కాని నీ వుద్దేశ్యం వేరు నీవు అతడి గురించి ఆలోచించలేదు అతడు కోరిన డబ్బు గురించి ఆలోచించావు దరకు తగిన వస్తువా? కాదా? అని చూసినట్లు చూశావు రేటు ఎక్కువనిపించింది వస్తువు ఆకర్షణీయంగా వుండి మనసు పడ్డదైతే దర గురించి ఆలోచించము అందుకోలేనట్లయితే అందుకోలేక పోయామని బాధపడతాము ఎలాగైనా అందుకోవాలని ప్రయత్నిస్తాము అతడు నిన్ను ఆకర్షించలేదు అందుకే నీకి బాద

ప్రతిమ అవాక్కురాలై చూస్తోందతడి వైపు

తన మనసును అతడు చూడడమే కాదు, తనకూ చూపిస్తున్నట్లుగా వుందామెకు

'రవి అన్నట్లు ఇష్టమయితే తనకి ఆలోచన వచ్చి వుండేది కాదేమో అతడ్ని చూడగానే తనకెందుకో అసంతృప్తి కలిగింది తర్వాత అతడు కోరిన డబ్బు పూర్తిగా విముఖురాలిని చేసింది తన వాళ్ళు తన కారణంగా కష్టపడగూడదనుకోడం అబద్ధం కాదు కాని అదే కారణం తననింత పట్టుదలగా వుండనివ్వదు' రవి మాటలు నిజమేనన్నట్లుగా చూసింది

నీవు తప్పు చేశాననడం లేదు ప్రతిమా న్యాయంగానే ఆలోచించావు వస్తువుల్లా అమ్ముడు పోతున్నప్పుడు వస్తువుల నాణ్యతను చూసినట్లుగా అతడికి తగిన ఖరీదో కాదో ఆలోచించాల్సిందే నీవు మంచి నిర్ణయం తీసుకున్నావు మీ వదిన చెప్పినట్లు సరిపెట్టుకుని చేసుకునేందుకు అతడు వూరికే వచ్చే వస్తువులాంటి వాడుకాదు శక్తికి మించిన డబ్బు పెట్టి నచ్చనిదాన్ని ఎవరూ తీసుకోరు నీకిష్టం లేని జీవితంలోకి బలవంతంగా వెళ్ళేలా చెయ్యను నిశ్చింతగా వుండు అన్న రవి మాటలు ఆమెకు అమితానందం కలిగించాయి

'రవి తననర్థం చేసుకున్నాడు' అనుకొని రవీ మీ మేలు మరిచిపోలేను అంటూ కుర్చీలో నుండి లేచింది

నేను చేసిన మేలేముంది?, నవ్వాడు రవి

మీరు దబ్బిస్తే నాకు బాధగా అంటూ అక్కడి నుండి వచ్చింది ప్రతిమ

తను అనుకున్నది సాదించిందని సంతోషంగా వుంది చేతిలో పూల విషయం మరిచి ఇంటి ముఖం పట్టింది కొద్ది దూరం వచ్చాక గుర్తొచ్చి దగ్గరే వున్న అమ్మవారి ఆలయానికి వెళ్ళి అమ్మవారికి ఇచ్చింది

★ ★ ★ ★ ★ ★


'మాష్టారు వచ్చి డబ్బు అడిగితే ఏం చెప్పాలి?' ప్రతిమ వెళ్ళాకతను బాదపడుతున్న విషయం మరిచిపోయి కొత్త ఆలోచనలో పడ్డాడు రవి

'మాష్టారుకు లేదని మాత్రం చెప్పలేడు తను ధనవంతుడు ఆ విషయం అందరికీ తెలుసు తనకు చిన్నప్పుడు చదువు చెప్పిన మాష్టారు తననీ నాడూ ప్రేమగా పలకరించే మాష్టారు వచ్చి డబ్బు అడిగితే లేదని చెప్పడమా ' మనసొప్పడం లేదు

'తన మీద కొండంత నమ్మకంతో వచ్చే మాష్టారికి తను ఇవ్వనని చెప్పడం ఎలా? డబ్బు దగ్గరికి వచ్చేసరికి మనిషి మారిపోయాడనుకోరూ! ఏం చెయ్యాలో తోచడం లేదతడికి

'ప్రతిమ కాసంబందం ఇష్టం లేదని చెప్తే ఆ ఆలోచనే నచ్చలేదతడికి

'ప్రతిమ ఇంట్లో స్నేహితురాలి ఇంటికి వెళుతున్నానని చెప్పి వచ్చానన్నది ఆమె ఇక్కడికి వచ్చి తనకి విషయం చెప్పిందంటే మాష్టారికి ఆమె మీద కోపం రావచ్చు తను ఆమెను బాద పెట్టినట్లవుతుంది భోజనం చేసి విశ్రాంతి



మనసుకు సంకెళ్ళు

తి ఎగొ వెంధుకు గదిలోకి వెళుతుంతగా ఎరందామయ్య వచ్చాడు

రండి మాష్టారూ   అతడ్ని చూడగానే సాదరంగా ఆహ్వానించాడు రవి

పరందామయ్య లోపలికివచ్చి సోఫాలో కూర్చున్నాడు

రవి చదువుకొనే రోజులలో తనెప్పుడూ ఇక్కడికి రాకున్నా తర్వాత చాలా సార్లు వచ్చాడు రవితో ఎవో కబుర్లు చెబుతూ చెరువు కట్ట మిదికి వెళ్ళి వస్తున్నప్పుడు రవి లోపలికి రమ్మనగానే వచ్చేవాడు రవి పెద్దవాడై బిజినెస్ మొదలు పెట్టాక ఈ ఊరికి వస్తున్నప్పటి నుండి తనకు విద్యార్థిలా కాకుండా స్నేహితుడిలా కనిపిస్తున్నాడు కాని రవి తనను గురువుగారి లాగే చూస్తున్నాడు ఆనాటి లాగే మాటల్లో భయభక్తులు కనిపిస్తాయి కాకపోతే అప్పటికన్నా ఎక్కువ కనిపించేది ఆత్మీయత ఈ ఊరికి వస్తే తనను చూడకుండా వెళ్ళడు

ఊరు విడిచి వెళ్ళి అప్పుడప్పుడు వస్తుంటే బాగా తెలిసిన వాళ్ళ మీద అభిమానం పెరగడం సహజం రవికి గూడా తన మీద అలాగే అభిమానం పెరిగినట్లుంది

రవికి తను చిన్నప్పుడు పాఠాలు చెప్పడం తప్ప చేసిందేమి లేదు కాలేజి చదువు కోసం అతడు హైద్రాబాదు వెళ్ళినప్పటి నుండే తమ మధ్య అనుబంధం పెరిగింది అతడు సెలవులకు ఊరికి వచ్చినప్పుడు కాలేజి కబుర్లెన్ని చెప్పేవాడో   పరందామయ్యకారోజులు గుర్తొస్తుంటే అక్కడ కూర్చోలేకపోతున్నాడు

అతడి అభిమానాన్ని తను అవసరానికి వుపయోగించుకోవాలనుకోడమా   లేచి వెళ్ళిపోవాలనిపించింది కాని అవసరం మరో వైపు హెచ్చరించడంతో కదలలేకపోయాడు

అతడి పరధ్యానం రవికి అతడి అంతర్యాన్ని అవగతం చేసింది

ఆత్మాభిమానం అతడి నోరు నొక్కుతోంటే అవసరం గుండెను ఎండుతోంది అవసరం గెలిస్తే   తనేం చెప్పాలి? భయంగా అనుకుంటున్న అతడి కప్పుడే మెరుపులా ఏదో ఆలోచన వచ్చింది మాష్టారు అడక్కముందే తన ఆలోచన అతడి ముందుంచాలనుకున్నాడు

ఇది మాష్టారు ప్రతిమ సమస్య కాదు తన సమస్య గూడా తీరే మార్గం అతడి కేదో బరువు దిగినట్లుగా వుంది

నేను మీతో ఒక ముఖ్య విషయం మాట్లాడేందుకు సాయంత్రం మీ యింటికి రావాలనుకున్నాను అనుకోకుండా మీరే వచ్చారిక్కడికి   ఆ మాట అంటుంటే రవికి మనసు నెవరో గట్టిగా పట్టుకున్నట్లనిపించింది

ఏమిటి? అడిగాడు పరందామయ్య డబ్బు అడిగే విషయమై అతడిలో ఇంకా సంఘర్షణ జరుగుతునే వుందని అతడి ముఖంలో గంభీరతే చెబుతోంది

నేను ప్రతిమను పెండ్లి చేసుకోవాలనుకుంటున్నాను రవి మాటలు వినగానే మాటలే కరువయ్యాయి పరందామయ్యకు

రవీ ఏమిటి ఏమిటి నువ్వంటున్నది? కొద్ది సేపటి తర్వాత తేరుకొని అన్నాడు

నేను పుట్టి పెరిగిన ఊరిది ఈ ఊరితో అనుబంధం పెంచుకోవాలనుకుంటున్నాను

దాని కోసం నువ్వు ప్రతిమను చేసుకోనక్కర్లేదు నీకిక్కడ భూమి పుట్ర వున్నాయి నీకి ఊరి మీద వున్న అభిమానం నిన్ను వాటిని వదులుకో నివ్వదు వాటి వల్ల బ్రతుకుతున్న వాళ్ళు నీ దయార్ద్ర హృదయాన్ని పొగుడుతూ నీరాజనాలిస్తున్నారు

నాకు కావల్సింది పొగడ్తలు నీరాజనాలు కాదు మాష్టారు ఆత్మీయత అది మీనుండి పరిపూర్ణంగా లభ్యం అవుతుందని నా నమ్మకం నా కోరిక కాదనకండి మాష్టారు

రవీ ఆత్మీయత అంటూ అంతస్తును మరిచి పెండ్లి చేసుకోడం అవివేకం ప్రతిమ మధ్యతరగతి కుటుంబం ఎల్లి హైస్కూలు వరకే చదువుకున్నది నీ చదువుకు హోదాకు గూడా తగని అమ్మాయిని చేసుకుంటే బాధ పడాల్సి వస్తుంది

నేను మీకు అంతస్తు కొలిచేవాడిగా కనిపిస్తున్నానా   మాష్టారూ

నేనలా అనడం లేదు రవీ

నేను మీతో కోరుకొనేది అనుబంధాన్ని అది నాకు బాధ కలిగిస్తుందని నేను అనుకోడం లేదు

రవీ   ప్రేమ పొంగుతున్న స్వరంతో అన్నాడు పరందామయ్య

ఏ గొప్పింటి పిల్లనో చేసుకోవలసిన వాడివి కోరి అల్లుడి నౌతానంటే అంతకన్నా కావల్సిన దేముంది ' ఆనందంతో అతడి కండ్లు చెమర్చాయి

మాకన్నా ఒక మెట్టు ఎక్కువగా వున్న వ్యక్తిని అందుకోలేక నీ సహాయం కోసం వచ్చాను కాని ఎన్నో మెట్లు ఎక్కువలో వున్న నువ్వు దిగి వచ్చి ప్రతిమను చేసుకుంటానంటున్నావు రవీ నీదెంత సంస్కార హృదయం

'నేను మీరనుకున్నంత గొప్పవాడ్ని కాదు మాష్టారు నా కోసం నేను కోరడంలో విశేషమేముంది? అన్నాడు రవి

నీ కోరిక నీకు చిన్నదే కావచ్చు కాని నా దృష్టిలో అది గొప్పపని

మాష్టారూ   ఏదో ఆలోచిస్తూ అన్నాడు

నేను నా కోరిక చెప్పాను దీనికి ప్రతిమ సమ్మతి గూడా కావాలి ఆమె కిష్టం లేదంటే తీసుకోలేను

చ అదేం లేదు ప్రతిమ సంతోషంగా ఒప్పుకుంటుంది అన్నాడు పరందామయ్య

ఆమె అంగీకారాన్ని స్వయంగా తెలుసుకుంటే కాని నాకు తృప్తి వుండదు

అలాగే తెలుసుకుందువు గాని సాయంత్రం ఇంటికి రా   అన్నాడు పరందామయ్య

అతడికప్పుడు అనిపించింది తను ఇంతవరకు ఏ సంబంధం విషయంలో గూడా ఆమె అభిప్రాయం తెలుసుకోలేదని ఆమె ఇష్టం లేదంటే మరో సంబంధం దొరుకుతుందో లేదో నన్న భయం తననలా అడగనివ్వ లేదేమో! ప్రతి సంబంధం కట్నకానుకల దగ్గరే తప్పిపోతోంది ఆ మాట రవితో గూడా అన్నాడు

ఆమె అభిప్రాయం తెలుసుకున్నా లాభమేమిటి? ఇష్టం వున్న వ్యక్తిని తేలేకపోయానని బాధ పడడం తప్ప   మళ్ళీ తనకు తనే చెప్పుకంటున్నట్లుగా అన్నాడు

రవి రంగయ్యకు చెప్పి కాఫీ తయారు చేయించి తీసుకొచ్చాడు

కాఫీ తాగి లేచి వెళుతూ సాయంత్రం ఇంటికి 'వస్తావు గదూ! అన్నాడు పరందామయ్య

(ఇంకా ఉంది)

శాశ్వత కేలండరు

కూర్పు
మద్దాలి రాఘవ రామచంద్రరావు

	క్రీ శ సంవత్సరాలు				నెలలు							క్రీ పూ సంవత్సరాలు				
	IV	III	II	I	V 1	V 2	V 3	V 4	V 5	V 6	V 7	I	II	III	IV	
H 14	16 44 72	20 48 76	24 52 80	28 56 84 00	అక్టోబరు (31)	మే (31)	ఫిబ్రవరి (29) ఆగస్టు (31)	మార్చి (31) నవంబరు (30)	జూన్ (30)	సెప్టెంబరు (30) డిసెంబరు (31)	జనవరి (31) ఏప్రియల్ (30) జూలై (31)	12 40 68 96	8 36 64 92	4 32 60 88	28 56 84	H 14
H 13	12 40 68 96	16 44 72	20 48 76	24 52 80	సెప్టెంబరు (30) డిసెంబరు (31)	జనవరి (31) ఏప్రియల్ (30) జూలై (31)	అక్టోబరు (31)	మే (31)	ఫిబ్రవరి (29) ఆగస్టు (31)	మార్చి (31) నవంబరు (30)	జూన్ (30)	16 44 72	12 40 68 96	8 36 64 92	4 32 60 88	H 13
H 12	8 36 64 92	12 40 68 96	16 44 72	20 48 76	మార్చి (31) నవంబరు (30)	జూన్ (30)	సెప్టెంబరు (30) డిసెంబరు (31)	జనవరి (31) ఏప్రియల్ (30) జూలై (31)	అక్టోబరు (31)	మే (31)	ఫిబ్రవరి (29) ఆగస్టు (31)	20 48 76	16 44 72	12 40 68 96	8 36 64 92	H 12
H 11	4 32 60 88	8 36 64 92	12 40 68 96	16 44 72	మే (31)	ఫిబ్రవరి (29) ఆగస్టు (31)	మార్చి (31) నవంబరు (30)	జూన్ (30)	సెప్టెంబరు (30) డిసెంబరు (31)	జనవరి (31) ఏప్రియల్ (30) జూలై (31)	అక్టోబరు (31)	24 52 80	20 48 76	16 44 72	12 40 68 96	H 11
H 10	28 56 84	4 32 60 88	8 36 64 92	12 40 68 96	జనవరి (31) ఏప్రియల్ (30) జూలై (31)	అక్టోబరు (31)	మే (31)	ఫిబ్రవరి (29) ఆగస్టు (31)	మార్చి (31) నవంబరు (30)	జూన్ (30)	సెప్టెంబరు (30) డిసెంబరు (31)	28 56 84 *00	24 52 80	20 48 76	16 44 72	H 10
H 9	9 43 82 15 54 93 26 65 99 37 71	2 41 75 13 47 86 19 58 97 30 69	*00 62 6 34 73 17 45 79 28 51 90	10 49 83 21 55 94 27 66 38 77	ఆగస్టు (31)	ఫిబ్రవరి (28) మార్చి (31) నవంబరు (30)	జూన్ (30)	సెప్టెంబరు (30) డిసెంబరు (31)	ఏప్రియల్ (30) జూలై (31)	జనవరి (31) అక్టోబరు (31)	మే (31)	2 41 75 13 47 86 19 58 97 30 69	9 43 82 15 54 93 26 65 99 37 71	5 39 78 11 50 89 22 61 95 33 67	1 35 74 7 46 85 18 57 91 29 63	H 9
H 8	3 42 81 14 53 87 25 59 98 31 70	1 35 74 7 46 85 18 57 91 29 63	5 39 78 11 50 89 22 61 95 33 67	9 43 82 15 54 93 26 65 99 37 71	ఫిబ్రవరి (28) మార్చి (31) నవంబరు (30)	జూన్ (30)	సెప్టెంబరు (30) డిసెంబరు (31)	ఏప్రియల్ (30) జూలై (31)	జనవరి (31) అక్టోబరు (31)	మే (31)	ఆగస్టు (31)	3 42 81 14 53 87 25 59 98 31 70	10 49 83 21 55 94 27 66 38 77	*00 62 6 34 73 17 45 79 28 51 90	2 41 75 13 47 86 19 58 97 30 69	H 8
H 7	24 52 80	28 56 84	4 32 60 88	8 36 64 92	జూన్ (30)	సెప్టెంబరు (30) డిసెంబరు (31)	జనవరి (31) ఏప్రియల్ (30) జూలై (31)	అక్టోబరు (31)	మే (31)	ఫిబ్రవరి (29) ఆగస్టు (31)	మార్చి (31) నవంబరు (30)	4 32 60 88	28 56 84	24 52 80	20 48 76	H 7
H 6	10 49 83 21 55 94 27 66 38 77	3 42 81 14 53 87 25 59 98 31 70	1 35 74 7 46 85 18 57 91 29 63	5 39 78 11 50 89 22 61 95 33 67	మే (31)	ఆగస్టు (31)	ఫిబ్రవరి (28) మార్చి (31) నవంబరు (30)	జూన్ (30)	సెప్టెంబరు (30) డిసెంబరు (31)	ఏప్రియల్ (30) జూలై (31)	జనవరి (31) అక్టోబరు (31)	1 35 74 7 46 85 18 57 91 29 63	3 42 81 14 53 87 25 59 98 31 70	10 49 83 21 55 94 27 66 38 77	*00 62 6 34 73 17 45 79 28 51 90	H 6
H 5	20 48 76	24 52 80	28 56 84	4 32 60 88	ఫిబ్రవరి (29) ఆగస్టు (31)	మార్చి (31) నవంబరు (30)	జూన్ (30)	సెప్టెంబరు (30) డిసెంబరు (31)	జనవరి (31) ఏప్రియల్ (30) జూలై (31)	అక్టోబరు (31)	మే (31)	8 36 64 92	4 32 60 88	28 56 84	24 52 80	H 5
H 4	2 41 75 13 47 86 19 58 97 30 69	*00 62 6 34 73 17 45 79 28 51 90	10 49 83 21 55 94 27 66 38 77	3 42 81 14 53 87 25 59 98 31 70	జూన్ (30)	సెప్టెంబరు (30) డిసెంబరు (31)	ఏప్రియల్ (30) జూలై (31)	జనవరి (31) అక్టోబరు (31)	మే (31)	ఆగస్టు (31)	ఫిబ్రవరి (28) మార్చి (31) నవంబరు (30)	9 43 82 15 54 93 26 65 99 37 71	5 39 78 11 50 89 22 61 95 33 67	1 35 74 7 46 85 18 57 91 29 63	3 42 81 14 53 87 25 59 98 31 70	H 4
H 3	1 35 74 7 46 85 18 57 91 29 63	5 39 78 11 50 89 22 61 95 33 67	9 43 82 15 54 93 26 65 99 37 71	2 41 75 13 47 86 19 58 97 30 69	సెప్టెంబరు (30) డిసెంబరు (31)	ఏప్రియల్ (30) జూలై (31)	జనవరి (31) అక్టోబరు (31)	మే (31)	ఆగస్టు (31)	ఫిబ్రవరి (28) మార్చి (31) నవంబరు (30)	జూన్ (30)	10 49 83 21 55 94 27 66 38 77	*00 62 6 34 73 17 45 79 28 51 90	2 41 75 13 47 86 19 58 97 30 69	9 43 82 15 54 93 26 65 99 37 71	H 3
H 2	*00 62 6 34 73 17 45 79 28 51 90	10 49 83 21 55 94 27 66 38 77	3 42 81 14 53 87 25 59 98 31 70	1 35 74 7 46 85 18 57 91 29 63	ఏప్రియల్ (30) జూలై (31)	జనవరి (31) అక్టోబరు (31)	మే (31)	ఆగస్టు (31)	ఫిబ్రవరి (28) మార్చి (31) నవంబరు (30)	జూన్ (30)	సెప్టెంబరు (30) డిసెంబరు (31)	5 39 78 11 50 89 22 61 95 33 67	1 35 74 7 46 85 18 57 91 29 63	3 42 81 14 53 87 25 59 98 31 70	10 49 83 21 55 94 27 66 38 77	H 2
H 1	5 39 78 11 50 89 22 61 95 33 67	9 43 82 15 54 93 26 65 99 37 71	2 41 75 13 47 86 19 58 97 30 69	0 34 73 6 45 79 17 51 90 23 62	జనవరి (31) అక్టోబరు (31)	మే (31)	ఆగస్టు (31)	ఫిబ్రవరి (28) మార్చి (31) నవంబరు (30)	జూన్ (30)	సెప్టెంబరు (30) డిసెంబరు (31)	ఏప్రియల్ (30) జూలై (31)	0 34 73 6 45 79 17 51 90 23 62	2 41 75 13 47 86 19 58 97 30 69	9 43 82 15 54 93 26 65 99 37 71	5 39 78 11 50 89 22 61 95 33 67	H 1
	3 43 83 7 47 87 11 51 91 15 55 95 19 59 99 23 63 27 67 31 71 35 75 39 79	2 42 82 6 46 86 10 50 90 14 54 94 18 58 98 22 62 26 66 30 70 34 74 38 78	1 41 81 5 45 85 9 49 89 13 53 93 17 57 97 21 61 25 65 29 69 33 73 37 77	0 40 80 4 44 84 8 48 88 12 52 92 16 56 96 20 60 *00 24 64 28 68 32 72 36 76	ఆ 1 8 15 22 29 సో 2 9 16 23 30 మం 3 10 17 24 31 బు 4 11 18 25 గు 5 12 19 26 శు 6 13 20 27 శ 7 14 21 28	ఆ 7 14 21 28 సో 1 8 15 22 29 మం 2 9 16 23 30 బు 3 10 17 24 31 గు 4 11 18 25 శు 5 12 19 26 శ 6 13 20 27	ఆ 6 13 20 27 సో 7 14 21 28 మం 1 8 15 22 29 బు 2 9 16 23 30 గు 3 10 17 24 31 శు 4 11 18 25 శ 5 12 19 26	ఆ 5 12 19 26 సో 6 13 20 27 మం 7 14 21 28 బు 1 8 15 22 29 గు 2 9 16 23 30 శు 3 10 17 24 31 శ 4 11 18 25	ఆ 4 11 18 25 సో 5 12 19 26 మం 6 13 20 27 బు 7 14 21 28 గు 1 8 15 22 29 శు 2 9 16 23 30 శ 3 10 17 24 31	ఆ 31 3 10 17 24 సో 4 11 18 25 మం 5 12 19 26 బు 6 13 20 27 గు 7 14 21 28 శు 1 8 15 22 29 శ 2 9 16 23 30	ఆ 30 2 9 16 23 సో 31 3 10 17 24 మం 4 11 18 25 బు 5 12 19 26 గు 6 13 20 27 శు 7 14 21 28 శ 1 8 15 22 29	0 40 80 4 44 84 8 48 88 12 52 92 16 56 96 20 60 *00 24 64 28 68 32 72 36 76	1 41 81 5 45 85 9 49 89 13 53 93 17 57 97 21 61 25 65 29 69 33 73 37 77	2 42 82 6 46 86 10 50 90 14 54 94 18 58 98 22 62 26 66 30 70 34 74 38 78	3 43 83 7 47 87 11 51 91 15 55 95 19 59 99 23 63 27 67 31 71 35 75 39 79	
	IV	III	II	I	V 1	V 2	V 3	V 4	V 5	V 6	V 7	I	II	III	IV	
	క్రీ శ శతాబ్దాలు				వారాలు తేదీలు							క్రీ పూ శతాబ్దాలు				

1901–1999 వరకు గల సంవత్సరాలు వాడుకలో 20వ శతాబ్దం ఉన్నప్పటికి ఈ కేలండరు చూచేటప్పుడు 19 శతాబ్దం చూడాలి సంవత్సరాలన్నీ శతాబ్దాలుగాను సంవత్సరాలుగాను సూచించబడ్డాయి 1 నుంచి 99 వరకు గల శతాబ్దాలు 4 వర్గాలుగా విభజించబడి, క్రీ శ చెందినవాటిని వారాలు తేదీలు భాగానికి ఎడమవైపున క్రీ పూ నికి చెందిన వాటిని (1 IV) కుడిప్రక్కన అమర్చటం జరిగింది, వాటికి సంబంధించిన సంవత్సరాలు అదే నిలువుగడిలో ఉన్నాయి

మధ్యభాగంలో నెలలు వారాలు తేదీలు ఉంచడం జరిగింది

ప్రతి నిలువుగడిలో ను మాసాలు, వాటికి సంబంధించిన వారాలు తేదీలు ఇవ్వబడ్డాయి

ప్రతి అడ్డగడిలో ను కొన్ని సంవత్సరాల వర్గాలు వాటికి సంబంధించిన మాసాలు ఉన్నాయి ప్రతి అడ్డగడి మాసాల క్రమంతో నిమిత్తం లేకుండా ఒక సంవత్సరాన్ని సూచిస్తుంది

మాసాల ప్రక్కన బ్రేకెట్లలో ఆ మాసపు దినాల సంఖ్య ఇవ్వబడింది ఆ సంఖ్య పూర్తవగానే తరువాతి నెల చూడాలి

ఉదాహరణలు ప్రక్కన ఇవ్వబడ్డాయి

ఉదాహరణలు :


	శతాబ్దం	సంవత్సరం	నెల	తేదీ వారము
మే 31 1985	= 19 (IV క్రీ శ)	85 (H 3 IV క్రీ శ)	మే (H 3 V 4)	31 శుక్రవారము
జన 1 1986	= 10 (IV క్రీ శ)	86 (H 4 IV క్రీ శ)	జన (H 4 V 4)	1 బుధవారము
జన 1 2000	= 20 (I క్రీ శ)	*00 (H 14 I క్రీ శ)	జన (H 14 V 7)	1 శనివారము
నవం 1 1885	= 18 (III క్రీ శ)	85 (H 8 III క్రీ శ)	నవం (H 8 V 1)	1 ఆదివారము
నవం 1 1785	= 17 (II క్రీ శ)	85 (H 6 II క్రీ శ)	నవం (H 6 V 3)	1 మంగళవారము
నవం 1 1685	= 16 (I క్రీ శ)	85 (H 2 I క్రీ శ)	నవం (H 2 V 5)	1 గురువారము

1600 = 16 (I క్రీ శ) *00 (క్రీ శ I H 14)
1700 = 17 (II క్రీ శ) *00 క్రీ శ II H 9)
1800 = 18 (III క్రీ శ) *00 క్రీ శ III H 4)
1900 = 19 (IV క్రీ శ) *00 క్రీ శ IV H 2)

9999వ సం తరువాత వచ్చే సంవత్సరాలకు ఆఖరి 4 అంకెలు పరిగణన తీసుకోవాలి
10000 = 1 తరువాత వచ్చే *00 శతాబ్దం *00 సంవత్సరం (0000 వరి)
99999 = 9 తరువాత వచ్చే 99 శతాబ్దం 99 సంవత్సరం (9999 వరి)

“తమసోమాజ్యోతిర్గమయ”

జె.వి.సుబ్రహ్మణ్యం



ఊరు సమీపిస్తూ ఉంటే, ముందు కనిపించేవి దూరంగా ఉన్న నీలి కొండలు. ఆ తరువాత, ఈ వేపున ఉన్న మామిడి తోట. దాన్ని అప్పయ్య గారి తోట అంటారు. ఎన్నడో బతికి బావున్న రోజుల్లో బెంగుళూరు నుంచీ రకరకాల మామిడి అంట్లు తెప్పించి, వేసి, పెంచి, పెద్ద చేశాడు వాటిని అప్పయ్య గారు. ఆయన పోయినా, ఆ పండ్ల రుచి ఆయన చూడకపోయినా, తోట మాత్రం ఆయన పేరుతో మిగిలి పోయింది. ఆయన అన్నగారు నరశింహ శాస్త్రులు వేదపండితులు. శిష్యులకు భోజనం పెట్టి, వారికి వేద శాస్త్రాలు బోధించే వాడట! కాని ఆయన పేరు తలుచుకునే వాళ్ళెవరూ లేరు!

మొదట్లో అది పెద్ద అగ్రహారం. ఇప్పటికీ దాని పేరు అగ్రహారమే! తీర్చిదిద్దినట్లుగా విశాలంగా ఉన్న వీధులు, ఇంటింటి వాకిటా చెట్లూ, చెట్లకిరు వైపులా తిన్నెలూ, మట్టి రోడ్లైనా అందమైన ముగ్గులతో, శుభ్రంగా, ఉండే వీధులు, చూడముచ్చటగా ఉండేది ఊరంతా. ఒక వీధి వీధంతా అగ్రహారికులది. మరో వీధిలో వైశ్యులు.

అలాగే ఒక్కో వీధిలో ఒక్కో తెగ వారు, నాయుళ్ళు, వెలమలు, రెడ్లు, కమ్మవారు..... నాలుగు వీధుల కూడలిలో విశాలమైన ప్రదేశంలో చిన్న మందిరం అదే ఆంధ్రుల అభిమాన దైవం శ్రీరాముల వారిగుడి. శ్రీరామ నవమికి భజనలు ఉత్సవాలు జరుగుతాయి. ఎంత మంది ఒచ్చినా ఆరోజు అందరికి వడ పప్పు పానకం ఇచ్చేవాళ్ళు!

జమిందార్లు– జమిందారిలు అంతర్ధానం కావటం, క్రొనా గుణ్యమైన మార్పుల రీత్యా ప్రజల మనఃప్రవృత్తుల్లో గూడా మార్పులు రావడం, పాశ్చాత్య విద్యలు ఆకర్షణీయంగా కనిపించటం, ఉన్న ఊళ్ళో స్వయంగా వ్యవసాయం చేసి కొటం రాక, బతకటం చేతకాక, ఉన్న వూరు ఒదిలి, దూర దేశాలకి వలస పోయారు అగ్రహారికులంతా!...... మా నాన్నగారు బతికి ఉన్నన్నాళ్ళు, అప్పు డప్పుడూ ఒస్తూ పోతూ ఉండేవాడిని. అసలిప్పుడైనా సుబ్బా రెడ్డి గారు, "పొలానికి బేరం ఒచ్చింది. రండి" అని ఉత్తరం రాయక పోతే ఒచ్చే అవసరం ఉండేదికాదు.

మా వంశంలో మూల పురుషుడు కోదండరామయ్యగారు.–

తర్కంలో నిధి అట ఆయన – అగ్రహారాన్ని అందుకొన్న పదహారు మంది పండితుల్లో ఒకడు. కొన్ని తరాల తరువాత పదహారో వంతు నుంచి, నాలుగో వంతుకు పెరిగి, మా నాన్న గారి హయాంలో, మా చదువులు పూర్తయ్యే సరికి సహస్రాంశంగా మారిపోయింది. దాన్ని ఇప్పుడు . పూర్ణానుస్వారంగా మార్చాలనే నాసంకల్పం!

అన్నట్లు, మా వూరికి అంటే అగ్రహారానికి, –స్వతంత్రం ఒచ్చి పదేళ్ళైనా, తారు రోడ్లు గాని, బస్సులుగాని లేవు. ఊరికి మూడు మైళ్ళ అవతల మొగిలిగుట్ట దగ్గిఱ బస్సు దిగి నడిచి పోవలసిందే! బస్సు దిగి, అప్పయ్య గారి తోట సమీపించే సరికి గత స్మృతులన్నీ గుర్తుకి వచ్చే సరికి, ఎండ ఎంతో తీవ్రంగా ఉన్నట్లు, చెట్లమీది పిందెలెంతో మధురంగాఉన్నట్లూ అనిపించి, కంచె సమీపించ-



సాగాను అరవై ఏళ్ళ వృద్ధుడు కంచెకు ఆవైపు నుంచి నా వేపే చూస్తూ, మాంచి ఎండలో బయల్దేరారు అయ్యగారు!" అంటూ పలకరించాడు!

మనూరికేనా?"

'అవును'

'ఇంకా కోసెదుంది! గొడుగేనా తెచ్చుకున్నారు గాదు'

ఎందుకో నాకు గొడుగంటే ఇష్టం లేదు. ఎంత ఎండైనాసరే గొడుగు వాడేది లేదు

'మామిడి పిందెలున్నాయి! రుచి చూస్తారా?'

ఈ పల్లీయులు ఎంత ఆర్ద్ర హృదయులు అడక్కుండానే, మామిడి కాయ లిస్తానంటున్నాడి రైతు బహుశా, నేనెవరైందీ తెలుసేమో!

ఆ మాటే అడిగాను

'చూపు సరిగా ఆనటం లేదు బాబయ్యా'

నేను చెప్పాను

నరిశింహ్మయ్య గారి కుమారుడివా? ఏమనుకోకు బాబయ్యా నేను మి తాత గార్ని కూడా ఎరుగుదును ఎంత ఎత్తు! ఎంత లావు! మి నాయన కాడి నించే మిరు పిట్ట మనుసులు!"

మి నాయనమ్మ పిట్ట మనిషి అయ్యుంటుంది!

* * * * * *

ఇంటికి వచ్చి, కాళ్ళు చేతులు కడుక్కొని, మంచంమ్మిద చేరగిల బడ్డాను ఉసేనమ్మ- ఆమె కెవరూ లేరు. ఒక అన్నతప్ప- ఇల్లు కనిపెట్టుకొని

'తమసోమా జ్యోతిర్గమయ'

ఉంటుంది నేను ఒస్తానని తెలుసేమో ఇల్లంతా శుభ్రంగా అలికి ముగ్గులు వేసి ఉంచింది నేనుఉన్న నాలుగు రోజులు, వాళ్ళనాన్నగారి ఇంట్లో పడుకుంటుంది

నిద్రలేచే సరికి, శివయ్య గారి కుమారుడు కృష్ణమూర్తి, -

ఇంటరు ఫెయిలై ఇంట్లో ఉంటున్నాడు- మా నాన్న గారు మిమ్మల్ని పిలుచుక రమ్మంటున్నారు' అంటూ వొచ్చాడు

శివయ్య గారు ఒక్కరే ఇంకా అగ్రహారాన్ని అంటి పెట్టు కొని ఉన్నాడు రెండు గాండ్ల సేద్యం పెండ్లికి, పేరంటానికి ఊళ్ళో ఆయనే దిక్కు

"ఏమంటున్నాడురా మినాన్న" అన్నాను, మొహం తుడుచుకొంటూ

వాడు నవ్వుతో, 'నేరుగా అక్కడికే రాకుండా, మి రిక్కడి కెందుకొచ్చారో, అడిగి రమ్మంటున్నారు' అన్నాడు

'సరే పద' అన్నాను

వాకిట్లోనే , ఎదురై 'ఏరా రాముడూ నేనీవూళ్ళో ఉన్నానను కున్నావా? లేనను కున్నావా? అని, నిలదీశాడు

అది కాదు బాబాయి!"

'ఏది కాదోయ్! సరే పదలో పలికి'

ఒచ్చి మంచం మ్మిద కూచునే సరికి, కాఫీ కప్పుతో శాంతమ్మగారు ఒచ్చి "అంతా కులాసేనా?" అంటూ పలకరించింది ఎంతో దగ్గఱ బంధువు ఒచ్చినట్లు! ఇక్కడ ఈ మనుషుల్లో, ఎంత ఆప్యాయత, ఎంత ఆదరం ఉన్నాయి!

పోలమ్మ ఒక సొరపిందా, ఇన్ని వంకాయలు, పాలూ పట్టుకవచ్చింది !

"ఏం పోలమ్మత్తా! ఎందుకివన్నీ! మా యింట్లో పాలు కూడా లేవనుకున్నావా? అంది శాంతమ్మ-గారు

"మి ఇంట్లో లేవనా? మా అయ్యగారు ఒచ్చారనిగాని!'

హఠాత్తుగా నక్కొక్క సందేహం ఆవరించింది పొలం అమ్మటమా? మానటమా? రిటైరయింతరవాత ఇక్కడకు వొచ్చి ఎందుకుండగూడదు? ఇంకొక్క పదేళ్ళేగా? కళ్ళు మూసి కొంటే , ఆ మురికి కూపంలోంచి బయట పడి, చక్కటి ఈ ప్రశాంత వాతావరణంలో శేష జీవితం హాయిగా గడిపేయ వచ్చు! ఇక్కడ కులాలు లేవు! మతాలు లేవు! ఒకరొకరు అత్తా అని, అన్నా అని, ఎంత ప్రేమగా పిలుచుకొంటూ కలిసి మెలిసి జీవిస్తారు! సుఖంలో దుఃఖంలో అందరూ భాగం పంచుకుంటారు! ప్రక్క ఇంట్లో ఎవరున్నారో తెలిసి

కోవాలనే అవసరం లేనట్టు జీవించే నగర వాసులుగారు వీళ్ళు!

★ ★ ★ ★ ★ ★

మరుసటి రోజు పొద్దున నిద్దర్లేచి, శివయ్యా గారింట్లో కాఫీ తాగి నాలుగు వీధులు చుట్టి, అందర్నీ పలకరించి వొచ్చాను పొద్దు గుంకిన తరువాత సుబ్బారెడ్డి ఒచ్చి పొలం విషయం మాట్లాడి వెళ్ళాడు. బేరం కుదర లేదు నాలుగు రోజు లుండక తప్పేట్టు లేదు

★ ★ ★ ★

ఆ వీధిలో ఆఖరు ఇల్లే మాది పడమటి చివరని, తూర్పు మొహంగా ఉంటుంది ఇంటి కెదురుగా, వీధి కవతల వైపున ఇండ్లు లేవు దొడ్లు ఉన్నాయి ఇంటి ముందు పెద్ద జువ్వి చెట్టు, ఇంటి వెనక పెద్ద ధిగుడు భావి భావిలోకి వేలాడే ఊడలో గట్టున ఓ పెద్ద మఱ్ఱి చెట్టు ఎన్ని ఏండ్లుగా ఉన్నాయో వాకిట్లో జువ్వి చెట్టూ, దొడ్డివైపు దిగుడు భావి, అందుకేనేమో మా యింటి పేరు జువ్వినూతుల వారై పోయింది! భావి పక్కగా వెనక్కు వెళ్ళితే కొండకు దారి, ముంధు నుంచి, ఈశాన్యంగా వెళ్ళితే చెరువుకో దారి

★ ★ ★ ★

నేను నిద్దర్లేచేసరికే, ఊసేనమ్మ వచ్చి, కసవు ఊడ్చి, నీళ్ళు చల్లి, ముగ్గు వేసి వెళ్ళిపోయింది లేచి, వాకిట్లోకి వొచ్చేసరికి "దండాలయ్యా!" అంటూ ఒక ఆజానుబాహుడు రోడ్డు కవతలి వైపు నుంచొని ఉన్నాడు ముతక చొక్కా, ముతక పంచె, నల్లటి శరీరం, ఆరడుగుల ఎత్తు ధృఢమైన విగ్రహం! తలకు ఎఱ్ఱటి పాగా, కాళ్ళకు కిఱ్ఱు చెప్పులు. బుంగమీసాలు, వెడల్పైన ఛాతి, పురి తిరిగిన కండలు లోతైన చిన్నటి కళ్ళు సౌమ్య రౌద్రాలు చెరి సగంగా ప్రతిబింబించే వదనం!

ఎవరో నాకు గుర్తు రాలేదు


'నేనండి' వెంకటాయి కొడుకును!అంకులుగాణ్ణి!"

వీడా అంకులు గాడు! అంకులుగాడి పేరు అందఱికి తెలుసు! వాడు ఒట్టి గజదొంగ పగలు చెప్పి, రాత్రికి వొచ్చి దొంగతనం చేస్తాడని అంటారు "అదుగో అంకులుగాడు వొస్తున్నాడంటే" చిన్న పిల్లలు మారాం చేయటం మాని పాలు తాగుతారని వదంతి! నేను ఎప్పుడూ వాణ్ణి చూడలేదు! పొలం అమ్మి డబ్బు చేసికొన్నానని తెలిసికొని రాలేదు గదా!

'అంకులు అంటే " ఏం చెప్పాలో తోచక, అర్థాంతరంలో ఆగాను బుంగమీసాల్లోంచి, చిరునవ్వులు వెదజల్లుతో, "అవును . ఆ అంకులు గాణ్ణే" అన్నాడు

ఓరి పిడుగా! నేనేమి అనుకునేది కూడా వీడికి తెలుసా! నా అదృష్టం బావుంది పొలం అమ్మాను-గాను

కొత్త జోడు తెచ్చి నా కాళ్ళ ముందు ఉంచి నిల్చున్నాడు అంకులుగాడు ఆచారం ప్రకారం వెంకటాయి ఏడాదికి ఓ జోడు ఇవ్వాలి!



"మఱి మీ అయ్య ఎందుకు రాలేదు?'

"ఒంట్లో బాగో లేదు అయ్యాగోరు!"

"మఱి నువ్వు ఇన్నాళ్ళు వాడలో లేవుగా . ఎన్నాళ్ళయి వొచ్చి?"

"ఏడాదిపైగా అయ్యిందండి! ఇప్పుడవ్వంతా మానేసినాను."

వాణ్ణి నమ్మటమో, మానటమో తెలీలేదు కానున్నది కాకమానదు అని ధైర్యం తెచ్చుకొని, "ఎలా ఉంది మీ నాయనకు?" అన్నాను

"నారి కురుపు లేచి శలఏసిందండి! ఏడకి తిరగటం లేదు!"

"ఇదుగో అంకులూ! ఇది తీసికొని, మీ నాయన కెఫైనా మందులూ మాకులూ కొనియ్యి" అంటూ పది రూపాయల నోటు ఇచ్చాను. ఒద్దంటూంటే, బలవంతంగా ఇచ్చి పంపి వేశాను అంకులుగాణ్ణి! చెప్పులు దిట్టంగా, ఎఱ్ఱటి కుచ్చులతో, అందంగా ఉన్నయి. కిఱ్ఱు చెప్పులు! చిన్నప్పుడు ఇలాంటి జోడు కాలేజికి వేసి కెళ్ళితే, అందరూ నావైపు వింతగా, మృగాన్ని చూచినట్టుగా చూచారు నేనైతే లెఖ్ఖ చేయలేదు గాని, నన్ను మాత్రం స్నేహితు లందరూ "ఒరేయి! కిఱ్ఱు జోడూ!" అని పిలవ సాగారు

★ ★ ★ ★

సాయంకాలం . "చెరువు వైపు వెళ్తున్నాను ఒస్తారా" అన్నాడు కృష్ణమూర్తి ఈ పల్లెటూళ్ళల్లో, పనిబాటల్లో, పగలంతా, ఎవరికి తీరిక ఉండదు నాతో మాట్లాడేందుకు, గంటయ్య శెట్టి తప్ప మరెవరూ లేరు. అదీ, అతని అంగడికి వెళ్తేనే! చిల్లర వ్యాపారం చూచుకొంటూ అవధానం చేసినట్టుగా నాతో కబుర్లాడుతాడు! ఇక ఈ కృష్ణమూర్తే నాకు తారకం!

"సరేపద "

ఊర భావిదాటి, తుమ్మల మధ్య డొంక గుండా తాటితోపు సమీపించాము సూర్యుడింకా అస్తమించ లేదు. సాయంకాలపు ఎండలో, తాటి ఆకులు మిలమిల్లాడు తున్నాయి గాలిలో ఊగుతూ, తాఢి చెట్లు దయ్యాల్లాగా, వాటి ఆకుల్లోంచి వీచే గాలి చేసే శబ్దం, ఎవరో కనిపించని వ్యక్తి చేసే రోదనంలాగా ఉంది! కృష్ణమూర్తి ఏదో చెప్తున్నాడు నేను మాత్రం అంకులుగాణ్ణి గూర్చే ఆలోచిస్తున్నాను రాత్రికి దొంగతనానికి ఒస్తాడేమో! కృష్ణమూర్తిని అడిగితేనో? నా పిఱికితనాన్ని ఎలా బయట పెట్టుకోను! నా దగ్గఱ ఎక్కువేం లేదు. ఓ రెండొందలు మాత్రం ఉన్నాయి అయినా తెలిసి, తెలిసీ ప్రమాదంలో చిక్కుకోటం వివేక మెలా ఔతుంది?

నా గుండెలో దిగుళ్ళలాగా, చీకట్లు వ్యాపించ-సాగాయి. ఇంటి ముఖం పట్టేం

ఊర భావి దగ్గఱనుంచి తూర్పుగా తిరిగితే పోలేరమ్మ గుడి వొస్తుంది ఎందుకో గుడికి వెళ్ళాలని పించింది అయినా, అక్కడ ఏముందని! ధూప దీప నైవేద్యాలు లేవు ఈ అమ్మవారికి ఏ పదేళ్ళకో జాతర జరుగుతుంది! కాని ఆ రోజు ఆమెకు అన్ని నాళ్ళకూ సరిపడే నైవేధ్యం లభిస్తుంది. లెఖ్ఖలేనన్ని ఏటలు! గుడికి ప్రహరి గోడ లేదు. ద్వారానికి తలుపు ల్లేవు. ఎదురుగా బలి పీఠం ఉంది. ఇక అమ్మవారు, నల్లగా, పెద్ద కళ్ళతో, చాచిన నాలుకతో, ఒక చేతో కత్తి, మరో చేత కపాలంతో, భయంకరంగా ఉంది ప్రజలకి ఏవో కోరికలు, ఏదో భయం, వాళ్ళు అమ్మవారికి మొక్కుంటారు. ఆమె వాళ్ళ కోరికలు తీరుస్తుంది. వాళ్ళు తమ మొక్కులు చెల్లించు కొంటారు

నేనూ మొక్కుకునేదా?

నాకు నవ్వు వొచ్చింది

"ఒచ్చే ఆదివారం అమ్మవారికి జాతర" అన్నాడు కృష్ణమూర్తి

★ ★ ★ ★

నా దగ్గిఱ ఉన్న రెండొందల రూపాయిల్ని ఓ డబ్బాలో దాచి, పడమ టింటిలో, దేముడి గదిలో (అక్కడ నాలుగు పరాలు, మరో రెండు మట్టి బొమ్మలూ ఉన్నాయి- పోలేరమ్మలాగానే, వీళ్ళకి

ధూపదీప నైవేద్యాలు లేవు!) పెట్టి ఎత్తైనపీట కనపడకుండా పెట్టాను. బట్టలున్న హాండ్ బాగ్ మాత్రం– దానితో పర్సు, పది రూపాయ లుంచి– హాల్లో ఉంచాను.

రాత్రి చాలాసేపు నిద్రపోలేదు ఆకాశంలో నక్షత్రాల్ని లెఖ్ఖగడుతూ గడిపాను ఎప్పుడు నిద్రపోయానో అర్ధరాత్రి– కుక్కలు మొరగటం ప్రారంభించేసరికి మెళుకువ వచ్చింది ఏదో కదిలినట్టు అలికిడి కాని, నేను కదలకుండా పడుకున్నాను లేచి నేను చేయగలిగిం దేమున్నది గనక? ఆరడుగుల అంకులుగాడితో యుద్ధం చేసి నేను గెలవ గలనా?

★ ★ ★ ★

తెల్లవారింది. పెట్టిన వస్తువులు పెట్టినట్టుగా ఉన్నాయి అంకులుగాడు రాలేదు! నాకు ధైర్యం ఒచ్చింది నా సర్పరజ్జు భ్రాంతిని తలుచుకొని నవ్వుకున్నాను

★ ★ ★ ★

ఆదివారం. ఈ రోజే పోలేరమ్మ జాతర ఊరంతా, అందంగా, కొత్త సొబగులు సంతరించు కొన్నట్టుగా ఉంది గుడి చుట్టూ దడి కట్టారు బయట చిన్న చిన్న దుకాణాలు వెలిసినాయి అందరూ, పెద్దలూ, పిన్నలూ, కొత్త కొత్త బట్టలతో కోలాహలంగా తిరుగు తున్నారు ఈ రోజు పొలం పనులన్నీ స్థంభించి పోయినట్లే! తమ తమ మొక్కుల్ని చెల్లించు కునేందుకు గుడివైపు భక్తులు సాగిపోతూంటే, వాళ్ళ వెంట గింజాకుంటూ వొస్తున్న కోళ్ళు, పొట్టేళ్ళు, విచారంగా, అవ్యక్త రోదనలు చేస్తున్నాయి గుడి నుంచి తప్పెట్ల దరువులు, కొమ్ముల సంగీతం, పెట్లదుమ్ముల మోత– వినిపిస్తున్నాయి పెట్లదుమ్ములంటే– పొడవాటి కట్టె చివర బిగించిన ఇనపగొట్టంలో గంధకం కూరి, మూతపెట్టి చిన్న రంధ్రం గుండా నిప్పంటిస్తారు అది భయంకరమైన శబ్దం చేస్తూ పేలుతుంది– ఇక రాత్రి దున్నపోతును బలి

'తమసోమా జ్యోతిర్గమయ'

ఇస్తారు ఒక్క వేటుతో దాన్ని నరకాలి దాని ప్రేవులు మెళ్ళో వేసికొని, అన్నంలో నెత్తురు కలిపి, ఆ రుధిరాన్నాన్ని వీధులంట "పొలియో! పొలి" అంటూ కేకలు వేస్తూ చల్లుతారు వాళ్ళ కెవ్వరు ఎదురు పడకూడదు అందరూ తలుపులు బిగించుకొని, ఇళ్ళల్లో దాక్కుంటారు. తలుపు సందుల్లోంచి చూడాలన్నా భయం.

గుడిలో, అమ్మవారి కెదురుగా టెంకాయి చిప్పల్లా పొట్టేళ్ళ తలలు, మొండాలూ, కోళ్ళు పడి ఉన్నాయి బీభత్సంగా నెత్తురు మడుగులు, మడుగులుగా సాగి, సుడులు తిరిగి, కాల్వలుగా పారి, భయానకంగా కన్పిస్తున్నాయి అసలే భయంకరాకారం ఒడలంతా రుధిరధరాలు స్రవిస్తోంటే, అమ్మవారు మరి భయంకరంగా కనిపిస్తోంది మనస్సంతా విహ్వలంకాగా, జుగుప్సతో బయటికి నడిచాను

ఈ రక్తస్రావం, ఈ జీవహింస ఎందుకు? మనలో చెలరేగే భయమూ, అశాంతియేనా ఇందుకు మూలం? అయితే ఆ సృష్టికర్త మనం చేసికొనే విన్నపాలు వింటాడా? అర్పించే నైవేద్యం స్వీకరిస్తాడా? ఏమో! గజేంద్రుడి మొఱ విన్నాడట విష్ణుమూర్తి ఐతే, "ఒంటినిల్చి పురాణ పురుషులు కంటిమందురు గాని, కానరు భవరాకృతిన్' అని పోతన ఎందుకన్నాడు! ఆయన కనిపించినా, కనిపించకున్నా, ఈ దుఃఖాక్రందనలు ఆయనకి వినిపించినా, వినిపించక పోయినా, మానవుడి హృదయం ఆశాబద్ధమైనంత కాలం, అతని గుండెల్లో భయాందోళనలు చెలరేగేంత కాలం, దేవుడి అవసరం అతనికి తప్పదు! భయవిభ్రమాల వల్ల కలిగే ఒంటరితనాన్ని ఒంటరిగా, దేవుడు లేకుండా అతను ఎదిరించ లేడు!

దగ్గర్లో తప్పెటమోత, గజ్జలరవళి, మధురంగా వినిపిస్తోంది. తలకు పాగా చుట్టుకొని, బిగువైన పాంటూ, చేతులు లేని వేస్టుకోటూ ధరించి, కాళ్ళకు గజ్జలు, నొసట కుంకుమ రేఖలతో, తప్పెట మ్రోగిస్తూ, అందంగా నృత్యం చేస్తున్నాడు అంకులుగాడు! నెమిలిపించెం దాల్చి, కాళ్ళకు గజ్జలు కట్టుకొని, కమ్మగా మురళిగానం చేస్తూ, యమునా సైకతాల్లో మధుర మధురంగా నృత్యం చేసే గోపాలకృష్ణుడి దివ్యసుందర రూపం నా కనుల ముందర మెదిలింది! ఛీ!... ఛీ!.. తప్పెట వాయించే అంకులుగాణ్ణి మురళిగానం చేసే పరమాత్ముడితో ఉపమించటమా! నిజమే! పోలిక లేదు!

కాని, పెద్దలూ, పిల్లలూ, వయస్సులో ఉన్న పడుచులూ, అందరూ చుట్టూ చేరి తదేకంగా చూస్తున్నారు వాడి నృత్య విన్యాసాన్ని

★ ★ ★ ★

రాత్రి తొమ్మిది గంటలకు దున్నపోతును బలి యిచ్చి, నాలుగు వీధుల్లో అమ్మవారిని ఊరేగించి, మళ్ళీ ఆమెను గుడిలోకి చేరుస్తారు ఊరేగింపు ప్రారంభంలో, పెద కొమ్ము వేయాలని కొందరు, వేయకూడదని కొందరూ భక్తు లందరూ రెండు తెగలుగా చీలిపొయ్యారు ఇది ఆచారం అంటే, ఇది ఆచారమని, పంతం ఎక్కువైంది చివికి, చివికి గాలివాన వచ్చేట్టుగా ఉంది ఎవరో వొచ్చి నన్నడిగారు నేనేం చెప్పేది? ఇన్ని ఏటలు తెగ నరుకుతూంటే, ఇన్ని అమాయిక జీవుల అంతిమ ఆక్రందనాలు నిశ్శబ్దంగా వింటూ, నిర్లిప్తంగా చూస్తూ, సాక్షిభూతంగా నుంచున్న అమ్మవారు– ఆమెకు ఎడకొమ్ము వేస్తే యేమి, పెడకొమ్ము వేస్తే యేమి? ఆమెకివన్నీ అఖ్ఖర్లేదసలు! కాని మనసులో ప్రోవు చేసికొన్న భయం – ఏం చేస్తే ఏమౌతుందో అన్న భయం – మనుష్యుణ్ణి విహ్వలుడిగా, కర్తవ్యతా విముఖిడిగా చేస్తాయి ఈ భయాన్ని నేనెలా తీర్చగలను?

ఇంటికి వచ్చి పడుకున్నాను నేను చేస్తున్న పని సరిఅయినదో కాదో నాకు తెలీటం లేదు. ఒక పక్క మళ్ళీ అక్కడకు వెళ్ళి వాళ్ళకు నచ్చ చెప్పాలనీ, మరో పక్క నే చేయగలిగిం దేమిలేదని.

అరగంట గడిచింది

తలుపు తెరుచుకొని ఎవరో లోపలికి వచ్చారు. మళ్ళీ తలుపు బిగించి, నా దగ్గఱకు వచ్చి, "తవరు నన్ను ఇప్పుడు కాపాడాలి" అంటూ అంకులుగాడు నుంచున్నాడు, కాళ్ళ దగ్గిర మోకరిల్లి


"ఏమైంది అంకులూ?"


"వాళ్ళు సంపాలని తరుము కొస్తున్నారు."

వీడేం చేయకపోతే, వాళ్ళెందుకు చంపాలను కుంటారు? ఎంత మందిని చంపి వచ్చాడో వీడు?

'నేనోర్ని సంపలేదు బాబయ్యా! వాళ్ళ మాట వినకుండా పెదకొమ్ము వేసి తప్పెట కొట్టాము' వాళ్ళు కట్టె లుచ్చుకొని, తరిమి తరిమి కొడ్తుండారు!"

ఎందుకో వాడి మాట నమ్మాలని పించింది నాకు





ఎవరన్నారు నేను రిటైర్ అయ్యానని. కొత్త జీవితాన్ని ప్రారంభించానంతే! ప్రతి రోజు చిన్ననాటి స్నేహితులతో కలిసి షికారుగా పార్కుకి వెడతాను. పాట కచేరీలకు, హరికధలకు, గ్రంధాలయానికి వెడతాను. పెరట్లో మొక్కలకు నీళ్ళు పోస్తా. మనవలతో ఆడుకుంటా. ఇలా రోజంతా గడిచిపోతుంది. నేను రెండుపూటలా హార్లిక్స్ తాగుతాను. నా పనులు నేను చేసుకుని, హాయిగా కాలం గడపడానికి హార్లిక్స్ నాకు తోడ్పడుతుంది.
మాల్టెడ్ బార్లీ, వెన్నతో కూడిన పాలు, బంగారు పచ్చె గోధుమలలోని పోషక శక్తుల మంచితనమంతా చక్కగా రంగరించబడిన హార్లిక్స్ ఎంతో రుచికర మైన పానీయం.
పోషక శక్తిని సమకూర్చేందుకు ఉత్తమ మార్గంగా అందరు నమ్ముతారు. 100 సంవత్సరాలకు పైగా ప్రపంచమంతటా లక్షలాది కుటుంబాలు హార్లిక్స్‌ని నమ్ముకున్నాయంటే ఆశ్చర్యం ఏముంది?
Horlicks
The Great Nourisher
కొత్త సమయం, కొత్త రూపం
మంచి పుష్టికరమైనది
HTD-HMM-6071 TEL

దీని వెనక ఎంతో కథ దాగి ఉంది దాన్ని తెలుసుకోటానికి ఇది సమయం కాదు నిశ్శబ్దంగా వాళ్ళి లోపల గదిలో దాచి ఒచ్చి పడుకున్నాను పది నిమషాల తరువాత ఎవరో తలుపు దబదబా బాదసాగారు తెరిచి, నే చెప్పిన సమాధానం విని, వాళ్ళు పలక్కుండా వెళ్ళిపోయారు

★ ★ ★ ★

అంకులుగాడు చెప్పిందంతా నిజం కాదు అంతా అబద్ధం కాదు. రెండు పక్కల వాళ్ళకి దెబ్బలు తగిలాయి. కాని ఒక తెగవారికి తగిలిన దెబ్బలు శరిరమ్మిద కంటె, వాళ్ళ "అహం' మిద, వాళ్ళ గౌరవ మర్యాదలపైన మరుసటి రోజు సాయంకాలానికల్లా వాడలోని ముసలీ, ముతకా, స్త్రీలు, పిల్లలూ ఎంతమందో బలిఐనారు. వెంకటాయి కూడా చచ్చాడు. అంకులుగాడు, పెళ్ళాం పిల్లలతో పరిగెత్తి పోయాడు!

★ ★ ★ ★

పన్నెండేళ్ళు గడిచాయి నేను రిటైరయ్యాను యాత్రలు చేయాలని ఉంది కాని ఒకసారి స్వంత వూరికి వెళ్ళి రావాలనుకున్నాను నిజానికి ఆ వూరుతో ఎలాంటి సంబంధమూ లేదు యిల్లమ్మాను, పొలం అమ్మాను. అయినా, ఒసారి వెళ్ళి రావాలని ఉంది ఏమ్మమకారమో!

★ ★ ★ ★

ఊరు కూడా ఇప్పుడు పెరిగి పోయింది 500ల

'తమసోమా జ్యోతిర్గమయ'

నుంచి, 5000ల గడప ఐంది. పోలీసు స్టేషను, హైస్కూలు, ఎలక్ట్రిసిటీ ఆఫీసు, ఇంజనీరు ఆఫీసు– హోటళ్ళూ, అంగళ్ళూ, అన్నిటికంటె ముఖ్యంగా, రామాలయం పెద్ద గుడిగా మారిపోయింది ఒక చర్చి, ఒక మసీదు కూడా వెలిశాయి

★ ★ ★ ★

పూటకూళ్ళ ఇళ్ళు తప్ప, లాడ్జీలు ఇంకా రాలేదు లక్ష్మీనరసమ్మ హోటల్లో మకాం వేసి, ఊరు నాలుగు మూలలా తిరిగి వొచ్చాను రాత్రి భోజనం చేస్తోంటే, "రేపుంటారా?" అని అడిగింది.

"ఏం పని లేదు వెళ్దామను కుంటున్నాను" అన్నాను

"పోనీ, అర్జంటు పని లేకపోతే, రేపు ఆగండి. శ్రీరామ నవమి ఉత్సవాలు, ఈ నడుమ బాగా చేస్తున్నారు చూచి పోదురుగాని "

"అదేమిటి? శ్రీరామ నవమి దాటిం తరువాతేగా నేను బయలు దేరింది?"

"నవమి నుండి వారం రోజులు చేస్తారు. రేపు బ్రహ్మాండమైన ఊరేగింపు, ఆఖరు రోజు అదే!"

నన్నుండమంది, నరసమ్మ తన గిరాకి కోసం కాదన్న మాట, పరాయి ఊరివాళ్ళు, ఈ వూరి విశేషాలు చూచి ఆనందించాలని ఆమె కోరిక కాబోలు

★ ★ ★ ★

నిద్దర్లేచి గుడివైపు బయలు దేరాను విశేషాలు ఏమున్నాయో అని

ఎత్తైన ప్రహరి గోడ. గర్భ గుడిపై ఎత్తైన విమానం పెద్ద ధ్వజ స్థంభం ఇత్తడి రేకులు తాపిన ద్వార బంధాలు సజీవ కళతో ఉట్టి పడే విగ్రహాలు సీతా లక్ష్మణ హనుమత్సమేతుడైన శ్రీరామచంద్ర-మూర్తి దివ్య మంగళకరంగా ఉన్నాడు


వాకిట్లో– కబీరుదాసట. ఏదో ముఖ్య ప్రచారక్‌గా ఉంటున్నాడుట తనకు తానే పరిచయం చేసికొని, తమ సంస్థ సంఘానికి, మతానికి చేస్తున్న సేవను గూర్చి చెప్పసాగాడు

నేను శాంతంగా విన్నాను

"ఐదు గంటలకు ఊరేగింపు. అంతకు ముందే పూజ ఐపోతుంది. పూజకు మాత్రం తప్పకుండా రాండి' అంటూ అభివాదం చేసి వెళ్ళి పోయాడు

★ ★ ★ ★

నేను పూజకు వెళ్ళ లేదు. ఊరేగింపుకు వెళ్ళ లేదు సిగరెట్టు కోసం బయలు దేరితే, ఎక్కడా అంగళ్ళే కనిపించ లేదు మసీదు వీధిలో ఓ చిన్న అంగడి మాత్రం తెరిచి ఉంది సిగరెట్టు అంటించుకొని, నుంచొన్నాను. ఇంతలో ఊరేగింపు దగ్గరైంది చేతిలోని సిగరెట్టు కిందపడేసి స్వామివారికి దణ్ణం



మహాభక్తుల భక్తి భావం

ధర్మపథం



భగవద్భక్తులు లెక్కలేనంత మంది ఉంటారు పురాణ ప్రసిద్ధులైన పరమ భాగవతోత్తములు మాత్రం కొలది మంది మాత్రం ఉన్నారు వారు "ప్రహ్లాద నారద పరాశర పుండరీక -" ఇత్యాది శ్లోకంలో చెప్పబడి ఉన్నారు వారిలో తండ్రికి విరుద్ధంగా శ్రీహరిని స్తుతిస్తూ, జనకుని వల్ల పెక్కు కష్టాలకు లోనయియున్నా, సర్వదా శ్రీహరినే ధ్యానిస్తూ ప్రాచీన భక్తుల్లో అగ్రస్థానాన్ని ఆక్రమించాడు ఆతడు పానీయం త్రాగుతున్నా, భుజిస్తున్నా, నడుస్తున్నా -నిద్రిస్తున్నా - సర్వకాల సర్వావస్థల యందూ విష్ణువునే ధ్యానించేవాడు నారదాదులున్నూ ఇటువంటివారే!

ఈ కోవకు చెందినవారే విశిష్టాద్వైత మతానికి చెందిన పన్నిద్దరాళ్వార్లు వారిలో రాజుగా ఉండిన కుల శేఖరాళ్వారు, రామాయణం వింటూ, శ్రీరాముడు రావణుని పైకి యుద్ధానికి వెళ్ళే సంఘటన, అప్పుడు జరుగు చున్నట్లే భావించి, శ్రీరామునికి సహాయంగా తానూ సైన్యాన్ని సమ కూర్చుకొని యుద్ధానికి బయలు దేరాడట! ఆయన విష్ణు భక్తి అట్టిది! ప్రగాఢమైన ఆ విష్ణుభక్తి, ఆయన ముకుందమాలలో తన శరీరావ యవాలను ప్రబోధిస్తూ చెప్పిన మనోహరమైన శ్లోకం వల్ల వ్యక్త మవుతూ ఉన్నది

ఆయన ఈ విధంగా ప్రబోధించారు -

"జహ్వే కీర్తయ కేశవం, మురరిపురి
చేతో భజ, శ్రీధరం
పాణి ద్వంద్వ సమర్చయా, చ్యుత
కధాః
శ్రోత్రద్వయ, త్వం శృణు,
కృష్ణం లోకయ లోచన ద్వయ, హరే
ర్గచ్ఛాంఘ్రి యుగ్మాలయం,
జిఘ్ర ఘ్రాణ! ముకుంద పాద
తులసీం
మూర్ధన్! నమాధోక్షజమ్ "

"ఓ నాలుకా! కేశవుని స్తుతించు, మనస్సా!మురారిని సేవించు, హస్తములారా! శ్రీధరుని పూజించండి చెవులారా! అచ్యుతుని కధలను వినండి కన్నులారా! శ్రీకృష్ణుని దర్శిం చండి పాదములారా! శ్రీ విష్ణుదేవుని ఆలయానికి నడవండి నాసికా! ముకుందుని పాదములపై ఉంచబడిన తులసిని వాసన చూడు శిరస్సా! అధోక్షజునికి నమస్కరించు" అని దీని అర్థం

పరమ భక్తాగ్రేసరులు తమ తమ అవయవాలను, వాని వాని పనుల నుండి మళ్ళించి, శ్రీహరి సేవయందే ఆసక్తాలయి ఉండేటట్లు చేస్తారు ఇది వారి సహజగుణం

-బులుసు వేంకట రమణయ్య

పెట్టి నంచున్నాను. కిళ్ళీ కొట్టువాడు, కొట్టు కట్టేసి, "మీ రెవరో కొత్త వాళ్ళ లాగున్నారు ఇక్కడ నుంచి తొరగా వెళ్ళండి, ఈ రోజు ఏదో గొడవ జరిగేట్టుంది' అన్నాడు

పన్నెండేళ్ళ జాతర దగ్గిఱ నుంచి నన్ను పరిగెత్తించిన పిరికితనం ధైర్యంగా మారి, అక్కడే నుంచో మంది

ఊరేగింపు మసీదు ముందుకు వచ్చి ఆగిపోయింది ఏమిటో తర్జన భర్జనలు ఎక్కడ-నుంచో కట్టెలతో, కత్తులతో వంద మంది వచ్చారు ఎక్కడి వాళ్ళక్కడ పరిగెత్తటం ప్రారంభించారు క్షణంలో అది యుద్ధభూమిగా మారి పోయింది.

నా కెటు పోవటానికి తోచలేదు ఎక్కడన్నా తెరచిన ఇల్లు ఉంటే పోదామను కుంటుండగా, ఓ గడ్డం వ్యక్తి ఎక్కడి నుంచి వచ్చాడో నా చేయి పుచ్చుకొని ఓ ఇంట్లోకి లాక్కు వెళ్ళాడు!

నాకు ముచ్చెమటలు పోయసాగాయి ఇంట్లోకి తీసి కెళ్ళి ఎవ్వరు చూడకుండా చంపాలను కున్నాడా?

కుర్చీ చూపించి, కూర్చోమని చెప్పి పకపకా నవ్వటం ప్రారంభించాడు నా భయం చూచి నవ్వుతున్నాడా? లేక నవ్వుతూ, నవ్వుతూ, నన్ను నరికి వేస్తాడా?

కాని ఆ నవ్వును ఎక్కడో చూచినట్లుంది! ఎక్కడ చూచాను?

నేనలాగే గుడ్లప్పగించి చూస్తుంటే, సార్! మికు అంకులుగాడు గుర్తున్నాడా?' అన్నాడు

నా మనస్సులో, వాడి నాట్యం, వాడి భయం, వాళ్ళ నాన్న చావు అన్నీ ఒక్కసారి మెదిలాయి


ఆ అంకలుగాడే ఈ ఖాదర్ మొహిద్దీన్!'

★ ★ ★ ★

ఇది కలో నిజమో తెలీలేదు నాకు ఎదురుగా నుంచొని, 12 ఏళ్ళ చరిత్ర చెప్పసాగాడు వాళ్ళ నాన్నను వాళ్ళలా చంపింది, నిరాశ్రయంగా వాళ్ళలా బాధపడింది, మతం మార్చుకొని, అదే వూళ్ళో తనెలా మరానాగా బ్రతగ్గలిగింది

ఓరి భగవానుడా! ఇది ఆనాటి జాతర సృష్టించిన, విష వృక్షమేనా! ఈ దేశానికి ఎన్నటికీ మోక్షం లేదా? యుగ యుగాలుగా సాగుతున్న సంగ్రామమేనా ఇది? ఏ నాటికైనా- ఈ అజ్ఞాన తిమిరం అంతరించి పోతోంది అది ఎన్నేళ్ళైనా కాని, వెలుగు తప్పకుండా ఒస్తుంది □

"వీరభోగ వసంతరాయా స్వాగతం"



శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, సిద్ధయ్య
(శ్రీకాకుళం జిల్లా, సోంపేట గ్రామం కోవెలలోనిది ఛాయాచిత్రం)

"ధర్మ సంస్థాప నార్థాయా, సంభవామి యుగే యుగే!"
ప్రతీయుగాన్ని ఒక అవతారం తోనే సంస్కరించిన ఆ మహేశ్వరునికి, కలియుగంలో పెక్కు రూపాలూ, మార్గాలూ అనివార్య మవుతున్నట్లుంది. ఎంతటి మహిమాన్వితుడుద్భవించి యత్నించినా, ఈ కలియుగంలో "నీతి-న్యాయం" నేతిబీరకాయలో నేతి చందమే అవుతోంది.

"ధర్మసంస్థాపనార్థాయా, సంభవామి కాలానుగుణే" అని శ్లోకాన్ని మార్చుకోవాలేమో!

ఈ భరతఖండంలో ఎందరో దైవాంశ సంభూతులు జనించి, మానవుల్లో మానవతను, ధార్మికచింతనను కనీసం వారి కాలంలోనైనా మేల్కొల్పి, పుడమితల్లికి ఆత్మతృప్తినిస్తున్నారు. పల్లె పల్లెనా తన కాలజ్ఞాన సూక్తులతో చిరంజీవియై వర్థిల్లుతున్న శ్రీ వీరబ్రహ్మంగారు అందులో వొకరు. లోక కళ్యాణానికి సాంఘిక సంస్కరణలకు వారు శిష్యులతో పాటుబడిన తీరు చూస్తే, నాస్తికులు కూడా వారినో "మహామనిషి"గా అంగికరిస్తారంటే అతిశయోక్తి కాదు.

ప్రస్తుతం రాజకీయాలలో చరిత్ర ప్రసిద్ధినొందుతున్న ఓ రాజకీయ ప్రముఖుని కాషాయ వస్త్రధారణకు బ్రహ్మంగారి సూక్తులే ప్రేరణని వొక వదంతి బహుళ వ్యాప్తిలో నుంది. ఆ విషయం ప్రస్తుత మఠాధిపతి బ్రహ్మంగారి ఏడవతరం వారు అయిన 'శ్రీ వీరభోగ వసంత వేంకటేశ్వర స్వామి వారిని' అడుగగా, ఆయన నవ్వి "లేదండీ! అదంతా అసత్య ప్రచారమే. బ్రహ్మంగారు అలా ఎప్పుడూ చెప్పలేదు. 'మిసాల్లోని వోళ్ళు దేశాన్నేలుతారు, మూడు పదుల మీద పంచాంగం వాడు మహా కొండకు జండా వేస్తాడు' అని చెప్పారు" అని అన్నారు. మిసాల్లోని వోళ్ళు అంటే విదేశీయులైనా కావచ్చు, నటులయినాగావచ్చు. ఇక మూడు పదులమీద పంచాంగం వాడు (మూడు×పది+ఐదు=ముప్పై ఐదు) మహికొండకు జండా వెయ్యడం భవిష్యత్‌లో మనం గమనించాలి. (ఆ రోజుల్లో ఢిల్లీ దగ్గర నుండి మంచుకొండ ప్రాంతమని భావించే వారు.)

జీవిత కథ : చరిత్ర:–

క్రీ. శకం 1600 ప్రాంతంలో దేశం 'హిందూ ముస్లిం' అంతర్గత కలహాలతో అరాజకంగా వుండేది. ప్రజల ధన మాన గౌరవాలకు రక్షణ లేకుండా వుండేది. హరిజనులపై అగ్ర వర్ణాల ఆధిపత్యం, దౌష్ట్యం బాగా ప్రబలివుండేది. అటువంటి రోజుల్లో ధర్మ సంస్థాపనార్థం త్రిమూర్తులే 'వీరబ్రహ్మేంద్రస్వామి, సిద్ధయ్య, అన్నాజయ్యలుగా' జన్మించేరని భక్తుల నమ్మకం.

క్రీ. శకం 1608 ప్రాంతంలో 'పరిపూర్ణ యాచార్యులు, ప్రకృతాంబాదేవి' అనే విశ్వ బ్రాహ్మణ దంపతులకు జన్మించిన బ్రహ్మంగారు విధిలీలాను సారం బాల్యంలోనే తల్లిదండ్రులను కోల్పోయి 'అత్రిముని పుంగవుని'చే , సాకబడ్డారు. తదుపరి యనమదల వీరభోజ యాచార్య స్వామి, వీర పాపమాంబ' దంపతుల దత్తపుత్రునిగా 'వీరప్పయ్య' పేరుతో పెంచబడ్డారు. "భట్టు" అంటే పండితుడని అర్థం. కాల గమనానుసారం విజ్ఞాన వంతుడయిన వీరప్పయ్య 'వీరప్పయ్య భట్టు, వీరంభట్టు,వీరబ్రహ్మం' గా పిలువ బడ్డారు. క్రీ. శకం 1693 ప్రాంతంలో 'కందిమల్లయ్య పాలెం' గ్రామంలో సమాధినొందేరు.

సాంఘిక సంస్కరణలు:–


తురుష్కుడయిన 'సిద్దయ్యను' ప్రథమ శిష్యునిగా స్వీకరించి హిందూ ముస్లిం సమైక్యతకు దోహదం చేసేరు.

"అన్నాజయ్య"తో కాలజ్ఞానాన్ని ఊరూరా వ్యాప్తి చేసి, ప్రజలను భవబంధ భ్రాంతుల నుంచి మేల్కొలిపి ధర్మ సంస్థాపన గావించేరు.

బాల్య వివాహాలు జరిగే ఆ రోజుల్లో రజస్వలయిన "గోవిందమ్మను" మనువాడి రజస్వలా నంతర వివాహాలకు శ్రీకారం చుట్టేరు.

అంటరానితనం బాగా ప్రబలివున్న ఆ రోజుల్లో మాదిగ కులస్తుడు "కక్కయ్య" ఇంట ఆతిథ్యం స్వీకరించి, వానికి జ్ఞానబోధ చేసి, అంటరాని తనం నిర్మూలనకై నాంది ప్రస్తావన గావించేరు.

హిందూ ధర్మాన్ని నాశనం చేస్తున్నాడని ఎగతాళి



శ్రీ బ్రహ్మంగారి మఠం – కంది మల్లయ్యపాలెం

చేసిన నాటి బ్రాహ్మణులకు:

"జన్మనాజాయతే శూద్రః,
కర్మణా జాయతేద్విజః
వేద పాఠవా విప్రస్యాత్,
బ్రహ్మజ్ఞానంతు బ్రాహ్మణః"

"జనన మందు ప్రతీవాడూ శూద్రుడే. ఆత్మ సంస్కారంతో కర్మానుసారం బ్రాహ్మణు డవుతాడు. వేదాధ్యాయనం చేసేవాడు విప్రుడు. బ్రహ్మజ్ఞానం కలవాడు బ్రాహ్మణుడు" అని నిర్వచించి వారి జాత్యహంకారాన్ని తొలగించి, కళ్ళు తెరిపించేరు.

తాను సమాధి నొందినంత మాత్రాన, స్త్రీకి సహజ ప్రసాదితాలైన గాజులు, బొట్టు, శిరోజాలంకారణ తీసి వెయ్యద్దని భార్య కుపదేశించిన, స్త్రీ జనోద్ధారకు డాయన.

ఇలా ఆయన ప్రతీగమనాన్ని విశదీకరించి చూస్తే ఆయనలో మంచి సంఘ సంస్కర్త, జ్ఞాని, వేదాంతి ఒక టేమిటి, దైవజ్ఞ ప్రజ్ఞ లెన్నో అగుపిస్తాయి.

కాలజ్ఞానం:

బ్రహ్మంగారి కాలజ్ఞాన సూక్తులలో కొన్ని ముఖ్య మయినవి.

1. ఉత్తర భూమి యందు కోమటి కులంబున ఓ మహాత్ముడు పుట్టును.

2. స్త్రీలు పునర్వివాహం చేసుకుందురు. ముండమోపులంతా ముత్తయిదువ లగుదురు– "స్త్రీ సహగమనం, బాల్య వివాహ రోజుల్లో ఇలా ఊహించడం అపూర్వం."

3. ఎద్దులు అవసరం లేకుండా బండ్లు నడుచును.

– "నాటి రోజుల్లో ఊహా మాత్రంగానైనా మోటారు వాహనాలు వస్తాయని భావించడానికి అవకాశం లేదు."

4. రాజాధి రాజులు రాజ్యములు వదిలి భ్రష్టు లగుదురు. మున్నూరు వత్సరాలకు రాజు లేని ముద్రిక రాజ్య మేలుతుంది. ప్రజలే ప్రభువు లవుతారు.

–"17వ శతాబ్ది వారయిన బ్రహ్మంగారు, 20వ శతాబ్ది ఫరిపాలన గురించి ఎలా వూహించేరో గమనార్హం."

భవిష్యత్ నిర్దేశం:

సమాధి లోనికి వెడలుతున్న బ్రహ్మంగారు తన మనుమరాలు "ఈశ్వరమ్మ" ఆ జన్మ బ్రహ్మచారిణియై, సమాధి నొంది పూజ లందు కుంటుందని చెప్పడం, జరగడం, విచిత్రం.

మఠం వివరాలు:

రాయలసీమలో కడప జిల్లా, బద్వేలు మండలానికి 30 కి.మి. దూరంలో, కంది మల్లయ్యపాలెం గ్రామంలో బ్రహ్మంగారు సజీవ సమాధి నొందిన మఠం వుంది. కడప, బద్వేలు, మైదుకూరుల నుండి బస్సులు, మెటడార్లు భక్తులకు అందుబాటులో వున్నాయి. టి.టి.డి వారి సత్రం కంది మల్లయ్యపాలెంలో వసతి సౌకర్యం కల్గిస్తోంది. ప్రతీ సంవత్సరం మే నెలలో జరుగు ఆరాధన ఉత్సవాలకు, మహాశివరాత్రికి దేశం నలు మూలల నుండి భక్తులు వచ్చి, మఠాన్ని సందర్శిస్తారు. ప్రతీ రోజూ వందల కొలది భక్తులు బ్రహ్మంగారిని దర్శిస్తారు.


చివరి మాట:

"కలియుగంలో పాపం పండినప్పుడు, న్యాయం–ధర్మం పూర్తిగా కుంటుబడి నప్పుడు, స్త్రీకి విలువ లేనప్పుడు, సామాన్యుని ధన మాన ప్రాణానికి రక్షణ కొరవడినప్పుడు "వీరభోగ వసంతరాయలుగా" జన్మించి దుష్ట శిక్షణ శిష్ట రక్షణ గావించి, లోకాన్ని సంస్కరించి, ధర్మ సంస్థాపన గావిస్తానని" సమాధిలోనికి వెడలు తున్నప్పుడు, అశ్రునయనాలతో నిలిచి వీక్షిస్తున్న భక్త కోటికి "కాలజ్ఞాని" సందేశ మిచ్చేరు. ఆ పరిస్థితులన్నీ వచ్చేసినట్లే వున్నాయి. మరి ఆ శుభ ఘడియెప్పుడో .....

—నిడమర్తి ఆదిలక్ష్మీప్రసాద్

సమర్పణ

శ్రీ వీరబ్రహ్మంగారి మఠానికి "ఆంధ్రపత్రిక" వారి సౌజన్యంతో, నా, ఈ చిరుకానుక సమర్పితం – వ్యాసకర్త.



ఈశ్వరమ్మ వారి మఠం – కంది మల్లయ్యపాలెం



వై. ఆర్. ఆర్. మర్రివాడ

★ మగవాడు అడదాన్ని మోసం చేస్తే మోసగాడు అంటున్నారు ఆడది మగవాడిని మోసం చేస్తే -ఏమనాలి?

● తెలివైనది!

సి. ఆర్. ఆర్. శ్రీకాళహస్తి

★ సినిమా సంఘాన్ని చెడుస్తుందా? సంఘం సినిమాని చెడుస్తుందా? కారణములు తెల్పుము?

● చిత్రం. కూచుని చెప్పొచ్చా సార్?

(1) సినిమా చూసి మనుషులు తద్వారా సమాజం కలుషితం అయే అవకాశాలున్నాయి కనుకనే -'మంచి' చేసే సినిమాలు తియ్యండోయ్ అంటారు

(2) సంఘంలో కుళ్ళు భూతద్దంలోంచి చూపి సమాజాన్నే వక్రీకరిస్తుంటాయి సినిమాలు అంచేత సినిమాలలో కనిపించే సమాజం సహజమైనదని అనుకోనక్కరలేదు

టి. వి. వి. ఎమ్మిగనూరు

★ ప్రతి మనిషి జీవితంలో మరిచి పోలేని .సంఘటన ఒకటుండాలంటారు

● అదెలా నిర్ణయించడం- చావుకి ముందు!

★ రైలు వెళ్ళాక ప్లాట్‌ఫారమ్ మీదికి వచ్చే మనిషి నేమనాలి

● లేజీ బోన్సు!

పి. వి. బ్రాహ్మణక్రాక

★ "ఇదిగో నాకు పెళ్ళాం ఒక్కతుంది చాలు నాల్గు జన్మలకూ సరిపోతుంది" అన్న ఆరుద్రగారి సరసోక్తి పేపర్లో చదివి ఆ సభకు వెళ్ళ లేక పోయానే అని బాధపడ్డాను

● బాధెందుకు? ఆ సరసోక్తిలో అత్యాశ ధ్వనించడం లేదా? ఈ జన్మలో నాల్గు జన్మల సాధింపు పడేస్తున్నాను- యిక పై జన్మలు పెద్ద రిలీఫ్! అని కాబోలు కవిగారి ఆశ!!

పి.వి.వి.ఎస్. పటాన్‌కోట్

★ ఇప్పటి దేశ పరిస్థితులను చూస్తే పాకిస్తాన్‌లో లాగ మిలటరి పరిపాలన వుంటే?

● నియంతల పరిపాలనను అనుభవించిన వారికి గాని ఆ కష్టాలు తెలియ వంటారు అత్యవసర పరిస్థితినే తట్టుకోలేని మనం నియంతకి తల ఒగ్గుతామా? కనీసపు స్వేచ్ఛలేని నియంతల రాజ్యం కన్న- వేపకాయ అంత వెర్రి వున్న ప్రజా ప్రతినిధుల రాజ్యమే మెరుగు కనీసం ఓటు" వుపయోగించి వాళ్ళని తిప్పి పంపవచ్చు

బి. కె. ఆర్. సోంపేట

★ ఇప్పటివరకూ ఎవరినీ ప్రేమించని నా మనస్సు ఆమెను చూడగానే ఆదినం తప్పింది కాని చెలిలాగా భావించే ఆమెను నేను అన్నయ్యలా చూస్తున్న నా మిత్రుడు పరిస్థితుల ప్రభావంగా చెల్లీ అని సంబోధిస్తే ఏం చెయ్యమంటారు?

● తూర్పు తిరిగి దండం పెట్టవయ్యా మహానుభావా" ముందా ఒత్తులు ఏరి పెట్టు మాటలకి అయినా ఇదేం గోల" మీ అందరి బుర్రలూ ఓసారి చెక్ చేయించాలని వుంది వయసొచ్చిందే కాని బుద్ధి వికసించని రకాల్లా తోస్తున్నారు!

ఐ.యు.ఆర్. పర్లాకిమిడి

★ మాట తీపి మనసు చేదు.

● దూరంగా వుండండి ఎప్పుడు కాటేస్తారో తెలియదు అదే మాట కటువు మనసు మెత్తన వారితో హాయిగా స్నేహం చేయవచ్చు

ఎస్.డి.ఎస్. తిప్పనపల్లి

★ యువతీ యువకులకి యీ శీర్షిక ద్వారా మీరిచ్చేసందేశం?

● ఏం లేదు!!

ఎస్.ఎమ్. సంగారెడ్డి

★ స్త్రీగా పుట్టి స్త్రీనే గౌరవించడం ఏ సంస్కారమా? మంచి మానవత్వం కల మనిషి, మనుషులు సంఘ సంస్కర్తలు నాటికి- యీనాటికి ఉన్నారు అవివేకంతో సమాధానం యివ్వడం సబబు కాదు

● చిత్రం! స్త్రీని మీరు చెప్పిన వాళ్ళంతా గౌరవిస్తారు- సాటి స్త్రీ గౌరవించక్కర లేదనేగా మీ అభిభాషణకి అర్థం? స్త్రీని గౌరవించిన మహానుభావులు ఎప్పుడూ వుంటారు కాని వారి సంఖ్య - సముద్రంలో నీటిబొట్టు- గుర్తుంచుకోండి

జి.వి.ఆర్. తుని

★ 16 సం పెంచిన ప్రేమ మరచి, 6 నెలల స్నేహం ప్రణయంగా మార్చుకుని అన్యకులం వాడిని పెళ్ళాడుతానని కుమార్తె ప్రశ్నించింది వారు అంగికరించకపోతే తల్లి తండ్రులను వదులు కోడానిక కూడా సిద్ధమే ఈ సమస్య ఎలా తేలుతుంది?

● సులభంగా తేలుతుంది- 16 సంవత్సరాల పెంచిన ప్రేమతోనా, ఆర్నెల్లలో ప్రణయంగా మారిన స్నేహంతో నా మిపెచి అన్నది తెలిస్తే!

పానకాలు, గుంటూరు

★ ఏకాంతంగా వున్నప్పుడు మనిషి తప్పులని తలచు కుంటాడు తర్వాత మళ్ళీ వెనకటి మాదిరిగానే ప్రవర్తిస్తాడు ఎందుకు?

● ఏకాంతంలో అంతరాత్మ ఘోష పెడుతుంది నల్గురిలో ఉన్నప్పుడు నోరు మూసుకుంటుంది అంతకంటె ఏం లేదు

టి.వి.వి. ఎమ్మిగనూరు


★ పుట్టుట- పెరుగుట- చచ్చుట- జీవిత మింతేగదా?

● కాదు- ఈ మూడింట మధ్య వ్యవధిలో మీరేం చేశారన్నది- జీవితం

ఎస్.ఎస్.బి. సిమెంట్‌నగరు


★ జన్మ నిచ్చిన స్త్రీనే దూషిస్తా రెందుకు?

● ఇన్ఫీరియారిటీ కాంప్లెక్సు అది! తాము చెయలేని పని స్త్రీ చేయకలదన్న బాద □




"పాఠశాల - పశువుల పాక"
టూ ఇన్ వన్!....
పగలు పాఠశాల రాత్రి గొడ్లపాక
పవిత్ర భారతదేశంలో విద్యాబోధనపట్ల ఎంత మాత్రం శ్రద్ధ కనబడడంలేదు పాఠశాలలకు సరైన భవనాలుకాని, ఇతర సదుపాయాలుకాని వుండడంలేదు అనంతపురం జిల్లా ధర్మవరం తాలూకా గొల్లపల్లిలోని పాఠశాల పరిస్థితి కూడా ఇంతే ఈ పాఠశాల భవనం చాలా అధ్వాన్నంగావుంది కిటికీలు సరిగా లేవు ద్వారబంధాలుతప్ప తలుపులు లేవు
బయట నుంచి ఎవరూ లోపల అక్రమంగా ప్రవేశించకుండా చూడగల భద్రతలు ఏమీ లేవు అందువల్ల పగలు పాఠశాలగా కనిపించే ఈ భవంతి చీకటిపడే సరికి పశువుల పాకగా మారిపోతుంది ఇళ్లదగ్గర చోటులేని కొందరు తమ పశువులను తీసుకువచ్చి రాత్రిపూట ఈ భవంతిలో కట్టివేస్తారు తెల్లవారేటప్పటికి క్లాసుగదులు రొచ్చుగా తయారవుతాయి ఆ పేడ, గడ్డిమధ్యనే కూర్చొని పిల్లలు చదువుకోవలసి వస్తోంది మురికిగా, అసహ్యంగా వుండే ఆ స్థలంలో పాఠాలు చెప్పడం దుర్భరం
ఆకుండి సాయిరాం
నాన్నా! - ఇకనుంచి నేనుబడికి వెళ్ళను! - నన్ను చూసి అంతా - పేడకంపు అంటూ దూరం పోతున్నారు! -
ఏమేవ్! - స్కూలికెళ్తున్నా! -
P గుర్నాథం హెడ్మాస్టర్ గొల్లపల్లి SCHOOL
ఒరేయ్! నానీ! - మనింటికి చుట్టాలొచ్చారు కదా! - మీ బళ్ళో మంచి గేదెను చూసి, ఈ చెంబునిండా పాలు పితుక్కొని రారా! -
నాల్గో తరగతి గదిలో వున్న గేదెని బయటకి తోలుతూంటే మాష్టారిని తన్నిందట! -
అయ్యయ్యో! - ఇనస్పెక్టరు గారూ! - పొరపాట్న పేడ మీద కాలు వేశారా?! -
చచ్చాను బాబోయ్! - నడుం విరిగింది! -
AKUNDI SAIRAM

రెడి. సీరియల్



(గత సంచిక తరువాయి)

5

రెండేళ్ళుకాదు మూడేళ్ళూ కాదు రెండున్నరేళ్ళు పోయాయి

నిఖిల్ - నిశ్చింతంగా రెసిడెన్షియల్ స్కూల్‌లో గొప్పవాళ్ల పిల్లల మధ్య గొప్ప చదువు చదువుకుంటూంటె

రామారావు ఉన్నవూళ్లోనే మునిసిపల్ బడిలో తనలాటి సామాన్యుల పిల్లల మధ్య సామాన్యపు చదువు చదువుకుంటున్నాడు వాళ్ల దైనందిన కార్యక్రమాలలో ఏ విధమయిన మార్పుకానీ ఎగుడు దిగుళ్ళు కానీలేవు అలాటి ఎగుళ్ళూ దిగుళ్ళూ ఎంకటేసు బతుకులోనే ఎందుకంటె వాడు పేదవాడూ వాడిబతుకు బారమూ కనుక

ఆ రోజు

సాయంత్రం మిద రాత్రి తెరవేస్తూ చీకటి పడుతున్న సమయంలో. మహానందంగా ఉన్నారు వెంకటేశ్వరరావ్ ఆయన చుట్టూ నలుగురు గొప్పవాళ్ళూ స్నేహితులూ ఉన్నారు ఆయన మేడమిద గదిలో మిత్రుల మధ్య ఉన్నారు ఆయన ముందు - టేబులుంది. టేబులు చుట్టూ ఖరీదయిన స్నేహితులున్నారు టేబులు మధ్యలో - విదేశీ సీసాలున్నాయి వాటిలో స్కాచ్ విస్కి ఉంది సీసా చుట్టూ పిల్లల్లా - గాజు గ్లాసులున్నాయి అవి తళతళ మెరుస్తున్నాయి కొంచెం దూరంలో టేబులుమిద నీలంరంగు ప్లాస్టిక్ బకెట్‌లాటిది ఉంది నిజానికది ఐస్‌ఫ్లాస్క్ దానినిండా ఐస్ క్యూబ్స్ ఉన్నాయి ఆ బకెట్ పక్కగా బిస్లేరి సోడా సీసాలున్నాయి కేసులో

బట్లర్ వొచ్చి - సీసాలలో స్కాచ్ పోశాడు ఐస్ క్యూబ్స్ - చేతితో ముట్టుకోకుండా - టాంగ్స్‌తో తీసి - సోడాలు గ్లాసుల్లోపోసి దానిమిద మంచుముక్కలు వేశాడు బంగారు రంగు ద్రవంమిద - ఐసు ముక్కలు చిత్రంగా తేలుతున్నాయి - సబ్‌డ్యూడ్ లైటింగ్‌లో హాలులోని ఒక మూలనుంచి - మెల్లగా మృదువుగా సంగీతం పాశ్చాత్య జంత్ర వాద్య సంగీతం

"మా అబ్బాయి - నిఖిల్ .. ఫోర్త్‌కి ప్రమోటయిన శుభ సందర్భంలో " గ్లాసులు గాలిలోకి లేచాయి - వాళ్ల చేతులలో

'కంగ్రాట్స్ మి వాడి కిటువంటి విజయాలు అనేకం లభించాలి ఛీర్స్ " కరాలు పలికాయి కలకలం ప్రారంబమ యింది 'అక్కడ - సంతోషం సంరంభం. సందడి . సంగీతం. కాలం ఆగిపోయింది అక్కడ మత్తు మైకం మాటలు

అక్కడా - అలాగే ఉంది. కాని అది నివాస గృహం కానీ నివాస గృహం తాలూకు ఉపరి భేదా అంతర్భాగం కానీ కాదు అది - బార్ డబ్బు చెల్లించగలిగే ఎవరయినా ఎక్కడికి చేరవొచ్చు ఒంటరిగా కాని, మిత్రులతో కాని

పాపారావు మిత్రులతో రాలేదు ఒంటరిగానే వొచ్చాడు అతనెప్పుడూ వొంటరిగానే వొస్తాడక్కడికి అతనికి - మిత్రులు లోటనో లేరనో కాదు ఆ మిత్రులకి మందు కొట్టించ..లిగేంత డబ్బులతని దగ్గర ఉండవు పాపారావుకి జీవితం అనుభవించడమంటే - కనీసం వారానికో సారయినా యిలా బార్‌కి వొచ్చి తాగడం పాపారావ్‌కి బార్ విచిత్రమైన బ్రహ్మానందాన్ని కలుగజేస్తుంది ఇంటికంటె గుడిపదిలమో కాదో కాని, బార్ మాత్రం బహు విధాల స్వర్గం

ఖరీదయిన వాళ్ళు - చవుకబారు బార్ అని కొట్టి పారేసె యీ మధురిమ బార్ పాపారావ్‌లాటి సామాన్యుడి (కి) స్వర్గం ఈబార్ పై అంతస్తులో ఓపెన్ టెర్రేస్‌లో ఉంది అక్కడికి ఫ్యాన్లక్కర్లేకుండా చల్లని గాలి వీస్తుంది ఆగకుండా. గాలీ వెలుగూ చొరని అద్దె యింటినుంచి యిరుకు గదులనుంచి - యిక్కడకు వొచ్చేసరికి ప్రాణానికి హాయిగా ఉంటుంది ఇక్కడ - సోఫాల్లాటి కుర్చీలు. కుషన్ కుర్చీలు అతి మెత్తగా ఉంటాయి కాలు విరిగిన కర్ర కుర్చీలలో కూర్చునే అతనికి తెలుసు యీ కుర్చీల సౌఖ్యం కుర్చీల ముందు టేబుళ్ళు. ప్యాన్సీగా ఉంటాయి. ఇంట్లో టీపాయే ఉండదు ఉన్నా దానినిండా పనికిరాని చెత్త నిండిపోయుంటుంది మరకలుపడి మహాసహ్యంగా ఉంటుంది కేన్ దయితే - తేగి - తాళ్ళు వేలాడుతూ ఉంటుంది. దానికి - బార్ టేబుల్‌కి పోల్చడమే అన్యాయం

పాపారావ్‌ని - యింకా ఎక్కువగానూ . బయటికి చెప్పుకోలేకుండా రహస్యంగానూ ఆకర్షించేది .. అమితంగా ఆకర్షించేది గోడవేపు పడుకున్న పడతి ఆమె వొళ్ళు పచ్చగా ఉహుం. ఎరుపుకి తిరుగుతున్న రంగులో . నున్నగా . అద్దంలా . గాజులా ఉంటుంది. ఆ వొంటిమిద వొక్క మచ్చయినా ఉండదు. దంతంలాంటి ఆ శరీరంమిద

జరిగిన కథ -2 : ఎమ్మెల్యేకి పోటీ చేస్తున్న బాబా మునిసిపల్ గ్రౌండులో సర్వమానవ సమానత్వం గురించి ఉపన్యసిస్తుండగా, అతను గొంతెత్తి చాటుతున్న సమానత్వాన్ని పరిహసించడానికే అన్నట్లు టాపులేని కారులో ఎత్తయిన శయ్యలాగా అమర్చిన సీటు మీద ఐశ్వర్యవంతుడి శవం, ఏడుకట్ల సవారిపై ఒక సామాన్యుని శవం, చాపలో చుట్టి మునిసిపాలిటీ వాళ్ళు ఈడ్చుకుపోతున్న బిచ్చగాడి శవం గ్రౌండు నానుకుని ఉన్న రోడ్డు మీద వెళుతూ వక్తయిన స్వాముల వారి కంట పడ్డాయి అదే క్షణంలో లేబరు కాలనీలో సింహాచలం భార్య, ఖరీదైన మెటర్నటీ నర్సింగ్ హోమ్‌లో వెంకటేశ్వరరావు శ్రీమతి, చిన్న అద్దె ఇంట్లో పాపారావు భార్య ప్రసవ వేదన పడుతున్నారు ముగ్గురికీ కొడుకులే పుట్టారు వాళ్ల ముగ్గురి పేర్లు నిఖిల్, రామారావ్, ఎంకటేశు నిఖిల్‌ని రెసిడెన్షియల్ స్కూలులో చేర్చడానికి తీసుకు వెళ్లింది ట్యూషన్ టీచరు రామారావు మామూలు బడికి వెళుతున్నాడు వెంకటేశు బతుకు బడిలో పాఠాలు అభ్యసిస్తున్నాడు



– బెత్తెడు గుడ్డ ముక్క కూడా ఉండదు. ఆమె – ఒక తొడమీద మరొక తొడ వేసుకుని – వెల్లకిలా... విలాసంగా... నిర్లక్ష్యంగా.... చూసి పోదురు గాక నాకేటి చేటన్నట్లుంటుందా భంగిమలో. ఆమె గుండెలు – నగ్నంగా... పుష్టిగా.... గుండ్రంగా... లంక దోసపళ్లలా నోరూరిస్తూ ఉంటాయి. ఎవరయినా – ఆడవాళ్లకి పెద్ద తలకట్టు (జడ) అందమని అంటే- వాళ్ల నిక్కడకి తీసుకొచ్చి చూపిస్తే – తెంపతేసుకుని – "లేదు లేదు... వాల్లదకంటె బాబ్డ్ హెయిరే బ్రహ్మాండం" అని అంగికరించేస్తారు అపాలజీస్ చెప్పుకు మరి. ఆ బ్లాండ్ అంత బాగుంటుంది. ఆ పొట్టి జుత్తు తమాషాగా ఉంటుంది చెవులమీద పడుతూ. ఆమె సౌందర్యం – ఆమె నగ్నత్వంలో ఉంది. అది – పాపారావుకి తెలుసు. ఒక్క క్షణం అతని హృదయం అసంతృప్తితో మూలుగుతుంది. పెళ్లయిందన్న

మాటే కాని సంసారం చేస్తున్నాడన్న మాటేకాని పిల్లల్ని కన్నాడన్నమాటే కాని. ఒక్కసారన్నా ఫ్రీగా . తన భార్య అందాలని కళ్లారా చూశాడా? ఊహుఁ . ఏదో కక్కుర్తిగా చీకట్లో అంతే దీపం వెయ్యనివ్వదిల్లాలు "ఛీ నాకు సిగ్గు మీరు మరీ పోకిరి నేనేమన్నా సంసారి ననుకున్నారా సానిదాన్ననుకున్నారా?" అంటుంది ఈ సంసార స్త్రీలని దేముడే రక్షించాలి మొగుడి ముందర సిగ్గు! మొగుడికి కూడా చూపించకుండా దాచుకునే అందాలనేం చేసుకుంటారో? ఈ అమ్మాయి కట్టువంటి అనవసరపు సిగ్గులేల్లేవు. వెరీ ఫార్వర్డ్ తన అందంతో విందు చేసేస్తుంది కళ్ళుండి చూసే వారందరికీ ఎంత చక్కని పోజు! ఈ బార్‌లో – యీ బొమ్మని చూస్తూంటే పాపారావ్‌కి కాలమే తెలియదు బొమ్మలోని భామతో – మానసిక వ్యభిచారం చేస్తూ . కాపురం చేసేస్తూంటాడు పెళ్లాంమీద అయిష్టమో అసంతృప్తో అసహ్యమో కలిగినప్పుడల్లా యిక్కడికి వొచ్చేస్తాడు మానసికానందంకోసం అతనికి బార్‌లో తను కోరుకునే జీవితంలో కొంత ముక్క దొరుకుతూంటుంది

ఇక్కడ- ఆకాశం చూడొచ్చు ఆకాశంలో చందమామని చూడొచ్చు తాగొచ్చు. . వాగొచ్చు తాగి తూగొచ్చు' బార్ కనుక – గొంగట్లో వెంట్రుక వెరే వారుండరు. అందరూ ఆ జాతి పక్షులే కనుక తప్పుపట్టే వారుండరు. హాయిగా ఉంటుంది స్వేచ్ఛగా ఉంటుంది సుఖంగా ఉంటుంది ఇల్లనే నరకంనుంచి – బార్ అనే స్వర్గం – మహ గొప్ప రిలీఫ్ ఆ రిలీఫ్ కోసమే పాపారావిక్కడికి తరచుగా వొస్తూంటాడు. ఇవాళ – కొడుకు పాసయ్యాడనే ఆనందాన్ని ఒంటరిగా అనుభవించాలని వొచ్చాడు అనుభవిస్తున్నాడు

సింహాచలం కూడా – అనుభవిస్తున్నాడు!

ప్రభుత్వ సారాయి దుకాణం (ప్రసాదు) లో.. తీరిగ్గా నేలమీద చతికిలపడి– "పెద్ద గ్లాసు పట్రా"

త్రివేణి

అన్నాడు ధీమాగా "ఆ చేత్తోనే చీకులు కూడా (చీకులంటే కవాబు పుల్లలు ఖరీదయిన హోటళ్లలో స్టీలు ఊచలకి గుచ్చి కాల్చిన మాంసపు ముక్కలు కవాబులయితే , సారా దుకాణాల పక్కా కల్లుపాకల పక్కా చవకబారు మనుషులు పుల్లలకి గుచ్చి కాల్చి యిచ్చే మాంసం ముక్కలు – చీకులు సారా తాగి చీకులు చీకుతూ బీడి కాల్చుకోవడంకంటె స్వర్గం వేరొకటుండదు లేబరుకి ఒకవేపు నిషా ఎక్కించే సారా మరోవేపు – మసాలా కారంతో చీకులు బీడి బ్రహ్మానందమే బీదవాడికి పై వాళ్ళ కది బీదానందమూ పేదానందమూ అనిపించినా విదేశీ విస్కీకి తీసిపోకుండా సారా కూడా మనిషి సంతోషాన్నెక్కువ చేయగలదు విచారాన్ని తగ్గించగలదు మనిషిని మత్తెక్కించ గలదు)

సింహాచలం – మూడో గ్లాసులోకి వొచ్చేసరికి – పక్కవాడడిగాడు "ఏట్రోయ్. యివాళ బండి మంచి జోరుగుంది? "మూడో గ్లాసు కొడుతున్నావ్ ఏటిశేషం?"


"మూడో గ్లాసు కాదు ముప్పయ్యో గ్లాసైనా తాగుతాను నాకేటి?"

ఏటయింది రా నీకు?

'నా కొడుకు అందొచ్చాడ్రా ఇక మనకి లోటులేదు బండిమిదొచ్చిందంతా మనం మజా చేసేసుకోడమే " సింహాచలం కంఠంనిండా సంతోషం గర్వం పుత్రోత్సాహం ఒక్కసారతగాడికి జరిగింది గుర్తొచ్చింది

6

మజ్జాన్నం గంజి కెళ్లేటప్పటికి – రావులమ్మ, ఎంకటేసూ చేటంత ముఖం చేసుకుని చెప్పారు



మనింటి ముందు లారి ఆగిందయ్యో "

'దానికేముంది ఏదో అద్దె వొచ్చుంటాది" అనేశాడు సింహాచలం అమాయకంగా

అలాగేంకాదు మనకోసఁవే ఆగిందది "

'మనకోసఁవా?" ఆశ్చర్యంగా చూశాడు ఒకలారి తమకోసం యింటిముందుకొచ్చి ఆగిందంటే అతనికి నమ్మకం చాలడంలేదు తల్లీ కొడుకూ కలసి తన నెకసక్కెఁ వాడుతున్నారేమో అనుకున్నాడు

"ఆహాఁ మనకోసఁవే అంటె మన కోసంకాదు "

ఏటే తికమక నువ్వేం జెప్తున్నావో తెలుస్తుందా? ఓసారి మనకోసఁ వంటావు. అంతలోనే మనకోసం కాదంటావు ఏట్నియవ్వారం?'

"అదే మాఁవా లారి – ఎంకటేసు కోసమొచ్చింది . "

"ఎంకటేసు కోసఁవా'

'ఔను ఆడిని లారి ఎక్కించుకుని మరి వొచ్చారు "

'ఔనయ్యో నేనేమో కాగితాలేరుతున్నాను ఇవాళ బాగానే పోగయ్యాయి పోగేసిన కాగితాలని చంక కిందెట్టుకున్నాను ఇంకా దొరుకుతయ్యేమో అని ఎదుకుతున్నాను రోడ్డుమీద అంతలో – నాపక్క లారి ఆగింది మొదట నేను దాన్ని కానుకోనేలేదు లారిలోంచి దిగి ఎవరో నా దగ్గర కొచ్చారు నన్ను ఎగా దిగా చూశారు ఏటా అలా చూస్తున్నాడనుకున్నాను

నీ పేరేమిటి?" అడిగాడా బాబు

"ఎంకటేసు - " చెప్పేను

ఎవరబ్బా యివి?"

"మా అమ్మ రావులమ్మ మా అయ్య సింహాచలం

"మి అయ్యేం చేస్తూంటాడు?"

'రిచ్చా లాగుతాడు మా అమ్మేమో పాచి పన్లు చేస్తది '

అతను నవ్వి – 'నువ్వేటి చేస్తవ్?" అన్నాడు

"పుల్లలేరుకొస్తా కాగితా లేరు కొచ్చి సంచిలు చేస్తా

అతని కళ్ళు మెరిశాయి పక్కనున్న వాడితో – "పని కొచ్చేలాగుంది కుర్రాడు ' అన్నాడు నేనేమో ఏటనకుండా ఊరుకున్నాను.

మి యిల్లు చూబించు '

నడవబోయాను

"నడిచొద్దు లారి ఎక్కు.'

"దగ్గరే "

"ఫర్లేదు లారి వెళ్తుందా?'


"ఓ! మా యింటి ముంగలే పెద్ద రోడ్డున్నాది." నాకు బలె సంతోషంగా ఉంది లారి ఎక్కుతూంటే అయ్యో! నువ్వెంతకి నీ రిచ్చా బండే తప్ప ఒక్కపాలయినా బస్సూ ఎక్కించలేదు, రైలుబండీ ఎక్కించలేదు."

నిష్ఠుర మాడాడు ఎంకటేసు.

"సర్లె తరాతేటయింది?"

"నేన్లారి ఎక్కేను లారి అంటె లారికాదు. బలేలారి ఎర్రగుంది జోరుగా పరిగెత్తింది.

పట్టు వస్త్రాలలో కమనీయ కవిత - మరపురాని అసంపూర్ణ కావ్యచరిత





పిల్లలమర్రి

ఆనాదిగా కళాసృష్టికర్త పుట్టుకతో పుణికి పుచ్చుకున్న కోరికలు, కళాపిపాస, భావ ప్రకటన, ఆత్మ విశ్వాసము, నిండుదనము, లక్ష్యాలు, సౌందర్యా విష్కరణకు దోహదం చేస్తున్నై.

ప్రకాశవంతమైన ప్రకృతి సౌందర్యశోభ కళ్లతో . కలిసి మాట్లాడుతున్నట్లు కనిపిస్తుంది. ఈ మాయాజాల కాలచక్ర పరిభ్రమ పథంలో ఐహికాత్మ ప్రయాణిస్తూ సమైక్యత చెందినట్లు అనిపిస్తుంది.

కళ్ళముందు కనిపించే ప్రత్యక్ష సౌందర్యాల చైతన్య ప్రకంపనాలను నేతనేసిన చేనేత నిపుణుని ప్రతిభ ప్రస్ఫుటమౌతుంది.

ప్రకృతి ప్రవాహాన్ని ఆకళింపు చేసుకుని, చేనేత కళా సృష్టి కర్త నిలబెట్టిన చెదరని చైతన్య స్వరూపం గద్వాల్ చీర.

ఆప్కో

చేనేతలు

kiron/apco/85/ 3

త్రివేణి

తొరగాసెప్పెహె "

"ఇంకేటుంది సెప్పడానికి? ఆళ్ళు యింటిముందాపించారు లారిని

మన గుడిసె చూపించాను అమ్మ యింటికాడె ఉంది అమ్మే మాట్లాడిం దాళ్ళతొ నాకేటి తెల్డు" అనేశాడు ఎంకటేసు

'ఏటి మాట్లాడేవే?' రావులమ్మ నడిగాడు సింహాచలం అతనికి మహ ఆత్రంగా ఉంది వాళ్ళెవరా అనీ ఏం జరిగిందనీ

నీ గురించి అడిగారు వొచ్చేవేళ చెప్పాను ఆవేళ కొస్తామని నీతో మాట్లాడతామని వెళ్ళిపోయారు

"సంగతేటొ కనుక్కోనేక పోయావా?" విసుక్కున్నాడు సింహాచలం

అదేదో ఆడదాయిని నాకు సెప్తారేటి? సెప్పేదయితే నేనడక్కుండా వాళ్ళే సెప్పేవారుగా? అయినా ఎందుకంత తొందర నీకు? వాళ్ళు రానే వొస్తారు గడియో చనమో

ఆమె మాట ఆమె నోట్లోనే ఉంది గుడిసె ముందిరి రొడ్డు మీద లారి ఆగింది పెద్ద శబ్దం చేసుకుంటూ కాళ్ళ కడ్డం పడుతున్న చంటి పిల్లని తప్పించుకుని ఆత్రంగా ఎంకటేసుని చెయ్యిపట్టుకుని లాగుతూ – లారి దగ్గరికి పరుగెత్తాడు సింహాచలం ఏమి తెలియకుండానే

ఆ వూరికి యిరవై మైళ్ళ దూరంలో జనం అట్టే ఉండని అడవిలాటి ప్రాంతం అక్కడ చాలా పెద్ద కాంపౌండులో ఒక ఫ్యాక్టరి ఆ ఫ్యాక్టరి అగ్గిపెట్టిలను తయారు చేస్తుందని చాలా మందికి తెలిసిన విషయమయితే – ఆ ఫ్యాక్టరి – ప్రమాదకరమయిన మందుగుండు సామాను, దీపావళి సామగ్రి తయారు చేస్తుందని కొందరికే తెలిసిన విషయం. ఆ కంపెనీకి అగ్గిపెట్టిల తయారిలో వొచ్చే లాభం **అతి తక్కువ** బాణా సంచా తయారిలోనూ మందుగుండు సామాను తయారిలోనూ వొచ్చే లాభాలు అతి ఎక్కువ ఫ్యాక్టరికి కొంచెం దూరంలో – చిన్న కాలని ఆఫీసర్ల కాలని అనవొచ్చునేమో దానిని వేలకొద్దీ జీతాలు లేదా కంపెని లాభాలలో శాతం తీసుకునే భాగస్వాములు కంపెనిని నడిపించేవాయా అక్కడుంటారు. ఆ కాలనీ తప్ప అక్కడింకేమి వూరులేదు. నిజంగా పనిచేసె వాళ్ళు ఫ్యాక్టరినుంచి పదిహేనూ యిరవై మైళ్ళనుంచి వొస్తూ – పోతూంటారు రోజూ వర్కర్ల రాక పోకలకి లారిలని కంపెనియే ఏర్పాటు చేస్తుంది పబ్లిగ్గా అగ్గిపెట్టిలనూ దీపావళి బాణా సంచానూ తయారుచేసె ఆ ఫ్యాక్టరి – దొంగతనంగా (లైసెన్సు లేకుండా) డిటొనేటర్సునీ (కొండలనీ బండలనీ పగలగొట్టే బాంబులు) నాటు బాంబులనీ కూడా తయారు చేస్తుంది ఆ కంపెనీ ఆర్జించె లాభమంతా అక్కడే అక్కడి వర్కర్సులో పదిశాతమె పెద్దవాళ్ళు నూటికి తొంభైమంది చిన్న పిల్లలే ఎనిమిదినుంచి – పదహారేళ్ళ మధ్యవారే

పనిచేసేది వాళ్ళు ప్రమాదాన్నెదుర్కొనేది వాళ్ళు ప్రాణాలు పోగొట్టుకునేది ఆ పసివాళ్ళు పెద్దవాళ్ళకిచ్చే రోజు కూలిలో మూడోవంతు కూడా యివ్వరి పిల్లలకి రోజుకి కనీసం పన్నెండు గంటలు పనిచేయిస్తారు అగ్గిపెట్టిల ఫ్యాక్టరిలో సాధారణంగా ప్రమాదం సంభవించదు ఏ నిప్పు రవ్వో పడితే తప్ప కాని బాణా సంచా తయారిలోనూ డిటొనేటర్స్ తయారిలోనూ ప్రమాదాలు సర్వ సాధారణం అందుకు కారణం- తగిన జాగ్రత్తలు యాజమాన్యం కల్పించక పోవడం అగ్గిపుల్లలకి పూసె మందులో భాస్వరం ఉంటుంది. అది – నీళ్ళలో ఉంటె తప్ప గాలి తగిలితేనే మండిపోతుంది అలాగే బాణా సంచా పేలుడు పదార్థాలలో పటాస్ ఉంటుంది. దానికై అది పేలక పోయినా ఏ గంధకంతోనో కలసి – కొంచెం వొత్తిడి చెందితే చాలు – బ్రహ్మాండమయిన పేలుడు సంభవిస్తుంది డిటొనేటర్స్ తయారి చెప్పనే అక్కరలేదు కొన్ని సౌలభ్యాలకోసం కర్చులు మిగుల్చుకోడంకోసం మూడు విభాగాలనీ పక్కపక్కనే ఏర్పాటు చేసింది యాజమాన్యం తమ లాభాలే తప్ప పనివాళ్ళ ప్రాణాలు వాళ్ళకతి తేలిక

ఆ ఫ్యాక్టరి ఆవరణలో – గాలిలో గంధకపు రేణువులు తేలుతూ ఉంటాయి ఇంకా సూక్ష్మాతి సూక్ష్మమయిన పటాసువంటి పదార్థాల రేణువులు కూడా తేలియాడు తూంటాయి పనివాళ్ళు పీల్చే ఆ గాలి సర్వ విధాలా కలుషితమై ఉంటుంది ప్రత్యక్ష ప్రమాదాల సంగతటుంచింతే – యీ పరోక్ష ప్రమాదాలు మరి దారుణాలు ఒక్కసారిగా ప్రాణం తియ్యక – మనిషిని – తీసుకుని తీసుకుని చంపుతాయి క్షయవంటి వ్యాధులు కలిగిస్తుందా ఫ్యాక్టరి గాలి చర్మంమీద పోసినా బ్రాంది మనిషికి మత్తెక్కించ గలిగినట్లే – ఆ తయారిలో ఉపయోగించె పదార్థాలు నిరంతరం చర్మానికి తగులుతూండడంవల్ల చర్మ వ్యాధులూ, ఎముకలకి సంబంధించిన వ్యాధులూ వొస్తాయి పనివాళ్ళకి ఊపిరి తిత్తులూ చెడిపోతాయి ఈ పేలుడు పదార్థాలతో కలుషితమయిన అక్కడి నీరు తాగడంవల్ల జీర్ణకోశం పాడవుతుంది అయితే – యివన్నీ వెంటనే జరగవు మెల్లమెల్లగా జరుగుతాయి పదిహేనూ పదహారూ నిండాక ఫ్యాక్టరివాళ్ళు బయటకు పంపేశాక అప్పుడు – గత జీవిత కాలుష్యం తాలూకు విషప్రభావం మనిషిమీద కనపడడం ప్రారంభిస్తుంది సరయిన ఖరీదయిన తక్షణ వైద్యం తీసుకోలేకపోతే ఆ మనిషి జీవచ్ఛవంగా మిగలవలసిందే జీవితాంతమూ

సింహాచలానికివేవీ తెలియవు అతని కంటికి కనపడుతున్నదల్లా ఎంకటేసుకి కంపెనీ యిచ్చే – రోజుకయిదు రూపాయలు! రోజుకయిదు రూపాయలంటె తక్కువేం కాదు. ఎనిమిదేళ్ళ గుంటడికి సంపాదన చాలా ఎక్కువ ఒక్కోరోజు రిక్షా అద్దెపోను తనకె మిగలదంత

ఎంకటేసుకి తనెంటువంటి జీవితంలో అడుగుపెట్టబోతున్నాడో ఏమి తెలియదు పట్టుమని పదేళ్ళయినా లేని వాడికేం తెలుస్తుందని? వాడి కర్థమౌతున్నదల్లా ఒక్కటె

రాజమంద్రిలోని లయన్ లేడిస్ క్లబ్‌వారి ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి సందర్భంగా నవంబరు 14వ తేదిన స్థానిక పి.వై.ఎస్.కె స్కూలునందు 10వ తరగతి బాల బాలికలకు ఉచితంగా ఇంగ్లీషు, సోషలు, సైన్సు సబ్జక్టులలో ప్రతి శనివారము, ఆదివారము కోచింగ్ ఇచ్చు క్లాసులు ప్రారంభించిన సందర్భంగా శ్రీమతి కొత్తపల్లి రత్నావతి శేషయ్య (క్లబ్ అధ్యక్షురాలు) ప్రసంగిస్తున్న దృశ్యం శ్రీయుతులు కె శేషయ్య (లయన్స్ అధ్యక్షులు) ఎస్ సుబ్బారావు (క్లాసులు నిర్వహించు మాస్టారు), కె రత్నాజి (లయన్స్ కార్యదర్శి), శ్రీమతులు వై యశోద (స్కూలు హెడ్ మిస్ట్రస్) కె రాధిక (క్లబ్ కార్యదర్శి) గార్లను ఈ చిత్రంలో చూడవచ్చు



డ్రీమ్‌బాయ్ బాలకృష్ణ చిత్రావళి


"ముద్దుల కృష్ణయ్య" షూటింగ్ రాజమండ్రి దగ్గర కడియం గ్రామంలో జరుగుతున్నప్పుడు **అరికాలులో అంగుళంన్నర లోతు** వరకు ఓ పూలచెట్టు మోడు గుచ్చుకోవ**డంతో** గాయపడ్డ బాలకృష్ణ **అలాగే ఆ షూటింగ్‌ను** పూర్తి చేసి మద్రాసుకు **చేరుకున్నారు. పాత్రికేయులతో** ముచ్చటిస్తూ, తన కొత్త చిత్రాల వివరాలు తెలిపారు.

కె. **రాఘవేంద్రరావు సొంత** చిత్రంలో విజయశాంతి, భానుప్రియ నాయికలు. ఎస్. ఎస్. రవిచంద్ర దర్శకత్వంలో లక్ష్మిరామా ఆర్ట్స్ అధినేత ధనేకుల శివన్నారాయణ నిర్మించే చిత్రంలో రాధిక నాయిక. కె. మురళీ మోహనరావు దర్శకత్వంలో ఎ.వి.కె. ప్రసాద్ నిర్మించే విశ్వశాంతి ఎంటర్ ప్రైసెస్ చిత్రంలో విజయశాంతి నాయిక. కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో కె. సి. శేఖర్‌బాబు నిర్మించే గేపీ కమల్ మూవీస్ చిత్రం, "బేతాబ్" ఆధారంగా నందమూరి రమేష్ దర్శకత్వంలో ఎన్. భాస్కర్ నిర్మించే వనితా ఆర్ట్స్ చిత్రం, తాతినేని రామారావు దర్శకత్వంలో అనుమోలు వెంకట సుబ్బారావు నిర్మించే ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ "పల్లెటూరు", రామకృష్ణా సినీ స్టూడియోస్, శ్రీ లీలావరప్రసాద్, భార్గవ్ ఆర్ట్స్ గోపాలరెడ్డి చిత్రం. మే నెలలో అమెరికాకు వెళ్ళిరాగానే కోదండరామిరెడ్డి దర్శకత్వంలో జయబాబు నిర్మించే జె.బి. క్రియేషన్స్ చిత్రం, సత్యం సినీ ఎంటర్ ప్రైసెస్ చిత్రం వగైరా...



"ముద్దుల కృష్ణయ్య"లో రాధ, విజయశాంతి

బంగారం, సబ్బులలో బంగారం!
సూపర్ 777 డిటర్జెంట్ ఉతికే బార్



సూపర్ 777 తో అన్నిటికంటే ఎక్కువ నురుగు, ఉతుకు, మెరుపు, తెలుపు, పరిమళం మరియు పొదుపు! అందుకే సూపర్ 777 డిటర్జెంట్ బార్ ఉతికే సబ్బులన్నిటిలో బంగారం!



ప్రపంచపు నం.1 పసుపు రంగు డిటర్జెంట్ బార్

సూపర్ 777

అన్నిటికంటే ఎక్కువ పొదుపు మరియు గొప్ప ఉతుకు
ఇస్తుందనే పొగడ్త కేవలం పొగడ్త కాదు హామీ కూడా!

Shilpi–DM 7/85 Tel



"స్రవంతి"

క్రాంతికుమార్ – జయకృష్ణ కాంబినేషన్‌లో "స్రవంతి" డిసెంబర్ చివరన విడుదల

సమాజంలోని స్త్రీ ఎదుర్కొనే సమస్యలతో చిత్రాలను రూపొందించాలనే ధ్యేయంగల క్రాంతికుమార్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంతో విలక్షణమైన చిత్రాలను అందించాలనే తపన గల జయకృష్ణ నిర్మించిన ముద్దు ఆర్ట్స్ మూవీస్ "స్రవంతి" చిత్రం డిసెంబర్ ఆఖరున విడుదల కాబోతోంది. మానవత్వానికి తలవంచి– హక్కుల కోసం పోరాడిన "స్వాతి"గా ప్రశంస లందుకున్న సుహాసిని– జీవితంలో ఎన్ని ఒడుదుడుకులు ఎదురైనా, మంచినీ, చెడునీ చిరునవ్వుతో తీసుకునే పాత్రలో "స్రవంతి" చిత్రం ద్వారా మరి కొన్ని అవార్డులు అందుకుంటుందని రషెస్ చూసిన వారి అభిప్రాయం. శరత్‌బాబు, మోహన్, గుమ్మడి శుభలేఖ సుధాకర్, అరుణ, అంజలీదేవి, నిర్మల తతిమ్మా భూమికలు నిర్వహించారు. గణేశ్‌పాత్రో మాటలు, వేటూరి పాటలు, చక్రవర్తి సంగీతం, హరి అనుమోలు ఛాయ, రామచంద్రసింగ్ శిల్పం, కృష్ణంరాజు కూర్పు, రామారావు ప్రొడక్షన్, గొగినేని రాఘవ సహదర్శకత్వంతో కె. కేశవరావు సమర్పించే అపురూపమైన చిత్రమిది.

సినిమా

బాలకృష్ణ, ఎన్. బి. చక్రవర్తి కాంబినేషన్‌లో మిద్దె రామారావు చిత్రం "నిప్పులాంటి మనిషి"

మా హీరో పాత్రకు అనుగుణంగా ఉన్న 'నిప్పులాంటి మనిషి' అనే టైటిల్‌ని ఖాయం చేశాం

జనవరిలో విడుదల" అన్నారు నిర్మాత మిద్దె రామారావు వీరి రాజ్యలక్ష్మి ఆర్ట్స్ "నిప్పులాంటి మనిషి చిత్రంలో బాలకృష్ణ, రాధ, రాజ్యలక్ష్మి, శరత్‌బాబు, నూతన్‌ప్రసాద్, వేలు, ఏ జె శర్మ, హేమసుందర్, వై విజయ, సుందరి, సిల్క్‌స్మిత, అనూరాధ, బబిత పాల్గొన్నారు సత్యానంద్ సంభాషణలు, చక్రవర్తి సంగీతం, సుధాకరరెడ్డి ఛాయ, శాయికుమార్ శిల్పం, రావుగోపాలరావు సహ దర్శకత్వం, డి వెంకటరత్నం కూర్పు కాశీ-మల్లిక్ సహకార దర్శకత్వంతో ఎన్ వెంకటేశ్వరరావు ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం ఎన్ బి చక్రవర్తి

నా చిత్రానికి ప్రజలే నిర్మాతలు!




మణివణ్ణన్ దర్శకత్వంలో విజయకుమార్ నిర్మించే "జనరంజని"


"నవంబర్ 14 నుంచి 25 వరకు మద్రాసులో షూట్ చేశాం డిసెంబర్ 1 నుంచి 31 వరకు విశాఖపట్నం, అరకులోయ ప్రాంతాలలో మొత్తం షూటింగ్ పూర్తయి పోతుంది," అన్నారు విజయదుర్గ సినీ ప్రొడక్షన్స్ అధినేత విజయకుమార్ ఈయన నిర్మించే "జనరంజని" చిత్రంలో మురళి, రమ్యకృష్ణ నాయకా నాయికలు రావు గోపాలరావు, రాజేంద్ర ప్రసాద్, బాలాజీ, వేలు, మల్లికార్జునరావు, ఏడిద శ్రీరామ్, అశ్విని, జానకి నటిస్తున్నారు డి వి. నరసరాజు సంభాషణలకర్త ఇళయరాజా స్వరకల్పనలో సి నారాయణ రెడ్డి, వేటూరి గీతాలు రాశారు సభాపతి ఛాయ, కళై శిల్పం, అనిల్ మల్నాడ్ కూర్పుతో ఎన్ నరసింహారావు సమర్పించే ఈ చిత్రానికి ఎం. డి. ఎం ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కాకర్ల సత్యనారాయణ (చిన్ని) సహ నిర్మాత జగన్మోహనరావు ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ □

కష్టపడి రిక్షా లాగి లాగి
ఇలా విశ్రాంతి తీసుకుంటే బాగుంటుంది





కలలు కనే
కళ్ళున్నాయా మీకు?
కనకవర్షం కురిపించే
పథకముంది మాకు!
నేరుగా పోస్టాఫీస్
సేవింగ్స్
బ్యాంకుకురండి!



రెండొందల రూపాయల్ని లక్షగా మార్చే మాజిక్ గురించి వింటారా? ఇందులో మాయా మర్మం లేదు. పోస్టాఫీస్ సేవింగ్స్ బ్యాంక్‌లో మీరు దాచుకునే డబ్బు 200 రూ.లకు పైబడిందనుకోండి. ఏడాదికి రెండు సార్లు (జనవరి, జూలైనెలల్లో) తీసే డ్రాలో అదృష్టం వరిస్తే అక్షరాలా ఒక లక్ష మీదే. లేదంటారూ! 50 వేలు రావచ్చు. కాదంటారూ 20 వేలు రావచ్చు. ఇంకా 5 వేలు, 5 వందలు, ఆఖరికి 50 రూపాయల వరకు రెండు సార్లు డ్రా తీస్తే ఒక్కమారయినా తగలకుండా వుంటుందా? లేకపోయినా మీకు నష్టమేముంది. మీ డబ్బు భద్రం. ప్లస్ వడ్డీ ప్లస్ బోలెడు సౌకర్యాలు. ఈ మాటలు ఎవరో చెప్పేవి కావు. పో. ఆ.సే. బ్యాంకులో చేరిన 4 కోట్ల మంది చెబుతున్నారు. వింటారా? కాదంటారా?

కమీషనర్ స్మాల్ సేవింగ్స్
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాద్

వివరాలకు:—
దగ్గరలోని పోస్టాఫీసులు లేక స్మాల్ సేవింగ్స్ ఏజంట్లు కలెక్టరేట్‌లోని స్పెషల్ తహసిల్దారులను సంప్రదించండి.


జాతీయ పొదుపు సంస్థ


SRUJANA/SS/861

ఖర్చుచేస్తే తరుగుతుంది పొదుపుచేస్తే పెరుగుతుంది

సీరియల్

ప్రతిభ





డాక్టర్ ముదిగొండ శివప్రసాద్

(గత సంచిక తరువాయి)

ప్రతిభను చూచేందుకు వాత్స్యాయన శర్మ వచ్చాడు భవభూతి గారెక్కడున్నాడో మీకేమైన తెలుసా? అని ప్రతిభ ప్రశ్నించింది

"లేదమ్మా! ఆయన దేశాలు పట్టుకొని ఎక్కడో తిరుగుతున్నారు. ఆయన ఈ సృష్టిలో దేన్నో అన్వేషిస్తున్నాడు కన్పడేదానిని ఆధారంగా చేసుకొని కన్పడని దాని వద్దకు చేరుకోవడం ఒక విలక్షణమైన అన్వేషణా పద్ధతి"

ప్రతిభ నవ్వింది ఆ నవ్వులో నిర్మలత్వమూ లేదు. అట్లని మాలిన్యమూ లేదు చాల మామూలుగా ఉదాసీనంగా ఉంది

"భవభూతి దయవల్ల నేను చాల మారిపోయానమ్మా! మా కవుల కాలేజి పిల్లలకు సన్మానాలతో పాటు చివాట్లు చెప్పు దెబ్బలు కూడ వస్తున్నాయి మొన్న ఒకరి షష్టిపూర్తి సభలో మనవాడు వెళ్ళి పంచరత్నాలు చదివాడు దురదృష్ట మేమిటంటే అవే పద్యాలు కొన్నాళ్ళ క్రితం షష్టిపూర్తి చేసుకొన్నాయన తండ్రిగారు పోయిన సందర్భంలో ఏర్పాటు చేసిన సంతాపసభలో చదివినవే ఈ మధ్య మరీ వీరి గిరాకీలు ఎక్కువ గావడంతో ఏఏ సభల్లో ఎవరెవరు ఏఏ పద్యాలు చదువుతున్నారో గూడ నేను జ్ఞాపకం పెట్టుకోలేక పోతున్నాను దానితో ఆ షష్టిపూర్తి చేయించుకున్న పెద్ద మనిషికి కోపం వచ్చి చావుకు పెళ్ళికి ఒకే మేళమా నీకు బుద్ధి లేదా అని అంతకు ముందు మీదగప్పిన శాలువాను గూడ గుంజుకొని బయటికి తరిమేశాడు అలాగే విప్లవ కవికి కూడ దెబ్బలు పడ్డాయి సభలో బాగా గొంతెత్తి నరకండి నరకండి కరవండిరా కొయ్యండి ముక్కలుగా తరగండిరా అని ఓ గేయం చదివాడట దాంతో సభమీద కుళ్ళిపోయిన టమాటలు, వంకాయలు, పొట్లకాయలు పడ్డాయి వాటి నన్నింటిని ముక్కలుగా తరిగి, కొసి పులుసులో వేసుకొమ్మని దాని భావం చేతనైతే తుపాకి భుజాని కేసుకొని "ఏటూరు నాగారం అడవు"ల్లోకి పో! అంతేగాని నగరం నడిమధ్యలో ఉంటూ టర్లిన్ బట్టలు వేసుకొని ఈ ఎంగిలి అరుపు లేమిటి అని విమర్శించారట. కొంచెం ఉంటే వారు తంతారేమోనని భయపడి పారిపోయి వచ్చేశాడట అలాగే మన నవలా మణులకు కూడ బ్యారం సరిగ్గా లేదు జీవితం మీద మీకున్న దృక్పథం ఏమిటి సమాజానికి మీరిచ్చే సందేశం ఏమిటి రసము స్థాయి భావాలు అలంకారాలు ఇవన్నీ మీకు తెలుసా శ, ష, స అనే మూడక్షరాలు భాషలో ఉన్నాయనే విషయం తెలియకుండా ఆష, నిసిధి, సుక్రవారం అని వ్రాస్తున్నారే జాగ్రత్త అని కాలేజీ పిల్లలు బెదిరిస్తున్నారట నేను కూడ వెనుకటిలాగా అందరినీ పొగిడి డబ్బులు సంపాదించుకోవాలనే మనఃప్రవృత్తిని పోగొట్టు కున్నాను భవభూతి నాలో విమర్శనా జ్యోతిని వెలిగించాడు సదసద్వివేకాన్ని కలిగించాడు వరుస కతనిని నేను తమ్ముడని పిలిచిన అతడే నా గురువు. దైవం సాహిత్యంలోనే కాదు జీవితంలో కూడ ఏది ఔచిత్యమో, ఏది అనౌచిత్యమో నేర్పిన రసయోగి!"

ప్రతిభ మనస్సు ఆర్ద్రమైంది ఆమె మనస్సులో శరత్కాలంలో మల్లెల పందిరి విరిసింది

'వాత్స్యాయన శర్మగారు! నేను కూడ ఇప్పుడు నృత్యాలు మానుకున్నాను నాకు డబ్బు అక్కర లేదు పేరు ప్రఖ్యాతులు వద్దు. విజయవాడలో ప్రమాదం జరిగినప్పటి నుండి నా కుడిపాదపు వ్రేళ్ళు సరిగ్గా కదలడం లేదు కొంత కాలం పాటు నేనే "డ్యాన్స్ తెరఫీ"ని ప్రాక్టీసు చేయాల్సి వచ్చేటట్టుంది"

మాటల మధ్యలో సుధారాణి అక్కడికి వచ్చింది 'ఎవరూ వాత్స్యాయన శర్మగారా? రవీంద్ర భారతిలో మీ రామకథ ఉన్నట్టు వార్త వచ్చిందే"

"అవునమ్మా! అది చెప్తామనే వచ్చాను. భవభూతి రచించిన రామకథ నృత్య రూపకంలో ఆండాళ్ సీతగాను, నేను రావణాసురుడిగాను అభినయిస్తున్నాము మీరు తప్పకుండా రావాలి" అని పాసులు అందించాడు.

ప్రతిభ నవ్వి "అదేమిటి మీరు రాముని వేషం వేస్తే బావుండేది"

"లేదమ్మా భవభూతి దృష్టిలో రావణుడొక భక్తుడు జగన్మాతయైన సీతను తన ఉద్యానవనంలో ప్రతిష్ఠాపించి అర్చించు కోవాలనే కుతూహలం గలవాడు. సీతకు అతనిపై ఉన్న ప్రేమ వైవాహిక సంబంధ మైనది కాదు అది దైవీయ మైనది. ఆత్మసాక్షాత్కార కారక మైనది నేనొక లొల్లాయి వెధవను. జీవిత మంతా ఆషామాషీగా గడిపాను. భవభూతి దయవల్ల ఇలాంటి బరువైన పాత్రలో ప్రవేశించాను. ప్రదర్శన ఎలా వుంటుందో మీరే చెప్పాలి."

'ప్రదర్శన కేం తప్పకుండా బావుంటుంది" అన్నది సుధారాణి.

"చూడక ముందే అలా మునగ చెట్టు ఎక్కిం చేయకండి. భవభూతి దేశ దిమ్మరి అయిపోయాడు. అతడీ ప్రదర్శనకు వస్తే ఎంత బావుండు" అని నిట్టూర్చాడు వాత్స్యాయన శర్మ. వాత్స్యాయన శర్మ వెళ్ళి పోయాక ప్రతిభ,

జరిగిన కథ –21 : పోలియో వల్ల అవిటిదైన ఆశాలత మీద నాట్యామృతాన్ని ప్రయోగించింది ప్రతిభ ఆశాలత సంపూర్ణ ఆరోగ్యవంతురాలయింది. ఈ వార్త భవభూతికి చెప్పాలని కబురు చేస్తే అతను నగరంలో లేడని సమాచారం అందింది ఆండాళ్ తనపై వేసిన నిందలకు కృంగిపోయిన ప్రతిభ, ఆయా యాదమ్మను తీసుకుని యాత్రలకు వెళుతుంది. కాళహస్తిలో వారికి భవభూతి కనబడతాడు విలువైన 'నాట్యామృతం' ప్రతిని ఎవరో కాజేసినట్లు భవభూతి ప్రతిభకి చెపుతాడు ప్రతిభకి వివాహం చేసుకొని, తల్లిని కావాలనే కోరిక దినదినానికి పెరిగిపోసాగింది ప్రతిభలోని మాతృత్వపు ఆర్తి చూసి ఆమె ఉన్మాదిని అవుతున్నదేమోనని సుధారాణి భయపడింది.

సుధారాణి చాలసేపు కబుర్లు చెప్పుకున్నారు వారి సంభాషణ అండాళ్, భవభూతిల గురించి గూడ సాగింది అండాళ్ ఏవిధంగా తనను అల్లరిపాలు చేయడానికి ప్రయత్నించిందో, విభూతి గజ్జెల గుర్రం అని స్కాండలైజు చేసిందో ప్రతిభ సుధారాణితో చెప్పింది

నేనసలే మంచిదాన్ని కాదు విదేశాల్లో గురుపాదస్వామి స్కూళ్ళను మట్టి గరిపించాను నీకు జరిగిన అన్యాయాని కలా పగ దీర్చుకున్నాను. అక్కా! నాకు తిక్క దిరిగిందంటే ఈ అండాళ్‌ను ఓ అర్థరాత్రి వేళ పగిలిన ఓ సారా సీసాతో పొడిచి చంపి ఆవిడ ఇంటికి వచ్చిన తాగుబోతు అతిథి ఎవడో హత్య చేసి వుంటాడని పుకారు పుట్టిస్తాను మానసికంగాను, శారీరకంగాను నీ వీ స్థితికి రావడానికి అదే కారణం' అన్నది సుధారాణి కోపంతో

'సుధా! అనవసరంగా కోపం తెచ్చుకోకు నేనీ విధమైన జీవన మార్గాన్ని స్వీకరించినపుడు ఇందులో మంచి చెడు రెండింటికీ నేను దోసిలి పట్టాలి కావాలని క్షీరసాగర మథనం మొదలు పెట్టి హాలాహలం పుట్టిందని భయపడడం ఎందుకు?'

'అదికాదక్కా! విజయవాడలో జరిగిన ప్రమాదానికి కూడ అండాళ్ కారణమని నగరంలో ఒక వర్గం వారనుకుంటున్నారు అఘోరయ్య నీ మీదికి మంత్ర ప్రయోగం చేశాడని కొందరంటే కాదు డబ్బిచ్చి ప్రదర్శన సమయంలో దూలం మీద పడేలా చేసారని కొందరంటారు"

'తన కళ్ళను తాను రక్షించుకోలేని అఘోరయ్య నా మీదికి ఎలాంటి మంత్ర ప్రయోగం చేయగల్గుతాడు ఎవరి పాప పుణ్యాలు వారే అనుభవిస్తారు' అన్నది ప్రతిభ

18

భవభూతి రచించిన రామకథను అరంగేట్రాల అండాళ్ నేతృత్వంలో రవీంద్ర భారతిలో ప్రదర్శించారు ఇది నృత్యరూపకమేనా అంటే అవునని చెప్పాలి కాదంటే కాదని చెప్పాలి ఇందులో వాత్స్యాయన శర్మ పౌలస్త్యుని వేషం ధరించాడు ఇతనికి నాటకీయమైన అభినయమే తప్ప భరతశాస్త్ర సంబంధమైన ముద్రల్లు, అడుగులు ఉండవు అయినా ఇదొక నృత్య రూపకమే తక్కిన వారంతా ఈ 'బ్యాలే' లో అభినయిస్తూనే వుంటారు అనాడు వాత్స్యాయన శర్మకు చేసిన మేకప్ చెప్పుకోదగిన విశేషం నిజానికి రావణాసురుడనగానే భయంకరంగాను, క్రోధరసం ప్రధానంగాను ఆహార్యాన్ని తరతరాలుగా రూపొందిస్తూ వచ్చాడు కాని ఈ రావణాసురుడు ధూర్తుడు కాడు, క్రోధికాడు, విటుడు కాడు శృంగారి అసలే కాడు ఇతనొక భక్తుడు ఉజ్వల నీలమణి కర్త రూపగోస్వామి భక్తియే రసమని ప్రపంచించాడు భక్తి నవరసములలో చేరుతుందా, వేరదా అని శాస్త్ర చర్చ మాట ఎలా ఉన్నప్పటికీ వాత్స్యాయన శర్మ ఆహార్యము, ఆంగికము ఈ రెండింటిని మించి అతడు చూపిన సాత్వికము, ప్రేక్షకులనే గాదు రంగస్థలంపై సాటి నటీనటులను గూడ నివ్వెర పరిచాయి నిజానికి ఇందులో రావణాసురుడు విలన్ కాడు హీరో భాసుడు మొదలైనవారు దుర్యోధనుడు మొదలైన పాత్రలను ప్రధానంగా తీసుకొని వ్రాసిన నాటకా లున్నాయి అయితే అందులో వారు ప్రతి నాయకులే కాని నాయకులు గాదు నాటకమంతా దుర్యోధనుడే కనబడ్డప్పటికీ కథాఫలం ధర్మరాజుకు చెందుతుంది కాబట్టి ధర్మజుడే హీరో అని శాస్త్రవేత్తల నిర్ణయం వాత్స్యాయన శర్మ ముఖ్యంగా అశోకవనిలో సీతాదేవితో మాట్లాడిన సన్నివేశం అద్భుతంగా ఉంది రాముడు యుద్ధానికి వచ్చాడన్నపుడు విభీషణాదులు సంధి ప్రయత్నాలు చేయమని చెప్తే రావణుడు నవ్వి ఆ పుణ్యమూర్తి చేతిలో నా తనువును




విముక్తం చేసుకోవాలని నేనింత శ్రమపడితే అదంతా విఫలమై పోయేటట్లు ఇప్పుడు సంధి ప్రయత్నాలు చేయాలా? మన సింహళం ఒక శ్రీ చక్రం దీని కధిష్ఠాన దేవత భూజాత పృథ్వీతత్వానికి అంటే షట్ చక్రాల్లో మొదటి దశకు ఈమె నిలయం రాముడు సాక్షాత్ పరబ్రహ్మ స్వరూపం నన్నా సహస్ర కమలాన్ని అందుకోనివ్వండి అంటాడు భవభూతి ఈ రామకథ ద్వార రామాయణానికి

ప్రతిభ

చెప్పిన వ్యాఖ్యానం రసజ్ఞులైన ప్రేక్షకులను ఆశ్చర్య చకితులను చేసింది కరతాళధ్వనాలతో థియేటర్ ప్రతిధ్వనించి పోయింది ప్రదర్శన చూడడానికి నగరంలో ఇతర పెద్దలు వచ్చారు సుధారాణి, ప్రతిభ కూడ వచ్చి ప్రదర్శనలో తాదాత్మ్యం చెందారు ప్రతిభకు ఆండాళ్ నటనలో విశేషమేమి కనబడలేదు కాని వాత్స్యాయన శర్మ ఇంత గొప్ప నటుడు అని ఆమె కలలో గూడ ఊహించి వుండలేదు ఎప్పుడు నవ్వుతూ తుళ్ళుతూ చమత్కారాలు విసురుతూ రోడ్లపై తిరిగే ఈ కవుల కాలేజి క్రిటిక్ శర్మలో ఇంతటి మహాయోగి దాగి వున్నాడా'

ప్రదర్శనానంతరం గ్రీన్ రూంలోకి వెళ్ళి ప్రముఖులంతా పాత్రలను అభినందించి వచ్చారు ఫొటోలు, పూలదండలతో పాటు ఆటోగ్రాఫ్‌ల వేట మొదలైంది. ఆండాళ్ ఓపిగ్గా అందరికి సంతకాలిచ్చింది వాత్స్యాయన శర్మ మాత్రం ఎవరితో మాట్లాడకుండా కుర్చీలో కూర్చున్నాడు అతని కన్నులు అర్ధనిమీలితాలైనాయి అతని మనస్సు శ్రీ చక్రంలో విహరిస్తుంది భవభూతి ఈ నాటకానికి వ్రాసినది డ్రామా డైలాగులు కావు వేద మంత్రార్థాలు అర్థం నుండి శబ్దం పారిపోలేనట్లు భావం నుంచి వాత్స్యాయన శర్మ దూరం కాలేక పోయాడు ఆండాళ్ మేకప్ విప్ప వేసింది ముఖం మాత్రం కొబ్బరి నూనె పెట్టి కడుక్కో లేదు ఇంటికి వెళ్ళాక రంగులు తుడుచుకుంటానన్నది వాత్స్యాయన శర్మ మేకప్ మార్చుకున్నాడు మిగిలిన కళాకారులందరి వద్ద నుండి వారి వారి దుస్తులను మేకప్‌మాన్ విప్ప వేష భూషణాదులను తన పెద్ద రేకు పెట్టెలో భద్రపరుచు కున్నాడు ఆండాళ్ తన కారెక్కి వాత్స్యాయన శర్మను ఎక్కమన్నది అతడు కూడ ఆండాళ్ ప్రక్కనే కూర్చున్నాడు మా ఇంటికి వెళ్ళి భోంచేద్దాం తర్వాత మీరు వెళ్ళి పోవచ్చు అన్నది వాత్స్యాయన శర్మ సరే అన్నాడు ఇరువురు ఆండాళ్ నృత్య మందిరానికి చేరారు వాత్స్యాయన శర్మ నులివెచ్చటి నీటిలో స్నానం చేద్దామనుకున్నాడు. ఆండాళ్ అతనికి వస్త్రాలు అందిస్తూ అతని వంక చూచింది అతని కనుబొమ్మలకు, కను రెప్పలకు, పెదవులకు వేసుకున్న రంగు ఇంకా చెదిరి పోలేదు ఆండాళ్ అతని కన్నుల్లోకి చూచింది మేకప్ మీద పౌలస్త్యుడు ఆమె హృదయాన్ని దోచుకున్నాడు ఆండాళ్ గట్టిగా వాత్స్యాయన శర్మను కౌగిలించుకుంది అతడు నివ్వెర పోయాడు ఆండాళ్ వాత్స్యాయన శర్మ పెదవుల కోసం తహతహ లాడింది వాత్స్యాయన శర్మ నిరుత్తరు డయ్యాడు ఆమె అతని తలను వంచింది వాత్స్యాయన శర్మ యాంత్రికంగా వంగిపోయాడు ఆండాళ్ అతని పెదవుల మీద, బుగ్గల మీద బలంగా ముద్దు పెట్టుకొంది ఆమె అతనిని తన బాహు పరిష్వంగం నుండి వదల లేదు కొన్ని క్షణాలకు వాత్స్యాయన శర్మ ఇహలోకంలోకి వచ్చాడు "చెప! నీవు మైలపడ్డావు" అన్నాడు. ఆండాళ్ నవ్వి 'ఇద్దరం స్నానం చేస్తే మళ్ళీ పరిశుభ్రంగా ఉంటుందిలే" అన్నది వాత్స్యాయన శర్మ ఏమి మాట్లాడ లేదు స్నానానికి వెళ్ళాడు స్నానానంతరం ఇరువురూ



భోజనం చేశారు ఆండాళ్ అతనిని ఆ రాత్రికి అక్కడే వుండి పొమ్మని బలవంతం చేసింది డ్రైవరు కూడ వెళ్ళిపోయాడు మిమ్మల్నిపుడు దింపడం కష్టం నగరంలో బందిపోట్లు దొంగతనాలు కూడ జరుగుతున్నాయట ఈ అర్ధరాత్రి వేళ పోతుంటే ఏ పోలీసువాడో దొంగ అని పట్టుక పోతాడు" అంది ఆండాళ్ నవ్వుతూ 'అందరమూ కర్మచేత దొంగలమే భగవంతుడొక్కడే దొర అన్నాడు వాత్స్యాయన శర్మ వాత్స్యాయన శర్మ వెళ్ళిపోయిన తర్వాత ఆండాళ్ తలుపులు భద్రంగా వేసుకుంది తన సోఫాపై పడుకొని అటు ఇటూ దొర్లింది ఆమెకు నిద్ర పట్టలేదు వాత్స్యాయనుడు పట్టి జడుడు ఉండమని బలవంతం చేసినా పారిపోయాడు రిఫ్రిజిరేటర్ నుండి మాదకద్రవ్యాన్ని తీసుకొని గ్లాసులోకి పోసుకొని త్రాగింది. దాంతో ఆమె శరీరం గాలిలో తేలిపోతున్నట్లని పించింది ఆ తర్వాత ఆమె కెప్పుడు నిద్ర పట్టిందో ఆమెకే తెలియదు మర్నా డుదయం ఆయా తలుపు తట్టింది కాని ఆండాళ్ లేచి తలుపు తియలేదు పొద్దెక్కినా ఆమె లేవకపోయే సరికి ఆయా కనుమానం వచ్చి కిటికీ గుండా చూసింది ఆమె పడుకొన్న చోట గాజు తలుపులు పగల గొట్టి వున్నాయి ఆయాకు భయం పుట్టి కేకలు వేసింది నలుగురూ వచ్చారు తలుపులు అమాంతంగా తీసి లోనికి వెళ్ళారు ఆమె మంచంపై చచ్చిపోయి వుంది ఎవరో ఆమెను పగిలిన బ్రాంది సీసాతో పొడిచి హత్య చేసారు ఈ వార్త శీఘ్రంగానే పోలీసుల కందింది వారు హుటాహుటి తరలి వచ్చారు ఫోటోగ్రాఫర్లు, పత్రికా విలేఖర్లు, సానుభూతిపరులు ఇల్లంతా సముద్ర ఘోషలా వుంది ఎవరు చేశారిపని? ఎవరి కింత అవసరం ఉంది. ఆయాయే చేసిందా? కారు డ్రైవరా? వాత్స్యాయన శర్మ లేక ఈమె మీద వృత్తి రీత్యా పగబట్టిన ప్రతిభగాని, సుధారాణిగాని చేయించారా? బందిపోటు దొంగలు రాత్రి ఈమె బెడ్‌రూంలోకి ప్రవేశించి దోపిడి చేస్తుంటే ఆమె అరిచిందా? అందుకని ఆమె నోరు మూయించేందుకు సీసాతో పొడిచి చంపారా? పరిస్థితి అయోమయంగా ఉంది పోలీసులందరిని అనుమానిస్తున్నారు పేరు పేరునా ప్రశ్నిస్తున్నారు ఆ సాయంత్రం సుధారాణిని, ప్రతిభను అరెస్టు చేశారు మర్నాడు అన్ని దినపత్రికల్లోను ఈ వార్త ప్రముఖంగా ప్రచురింప బడింది. ఈ కేసు నగరంలోనే కాదు మొత్తం దేశంలోనే పెద్ద సెన్సేషను సృష్టించింది వృత్తిరీత్యా ఉన్న కోపంతో ఒక మహానర్తకి మరొక మహానర్తకిని హత్య చేయించింది ప్రతిభను అరెస్టు చేశారన్న వార్త వినగానే భవభూతి హైదరాబాదు కొచ్చాడు. అతడింత కాలం ఎక్కడో అజ్ఞాతంగా ఉన్నాడు. తన అన్వేషణ ఏదో తాను సాగించు కుంటున్నాడు ప్రతిభను అనుమానించారని, నిర్బంధించారని వినగానే భవభూతి తనకు తానుగా పోలీసులకు పట్టుబడ్డాడు

"నా పేరు భవభూతి ఆండాళ్ నాకు శత్రువు. ఈమె నన్ను సమాజంలో చాల అప్రదిష్ఠ పాలు చేసింది అందుకే ఈమెను హత్య చేసి పరారీలో ఉన్నాను అలా చెప్పాడు భవభూతి

'అలాంటప్పుడు నీలో అకస్మాత్తుగా ఎందుకింత మానసిక పరివర్తన కలిగింది నీ అంతకు నీవే ఎందుకు స్వాధీన మైనావు" అని పోలీసులు ప్రశ్నించారు

"హత్యానేరం ఎవరిమీదకో పోతుందను కున్నాను కాని అమాయకురాలైన ప్రతిభను మీరు అరెస్టు చేస్తారనుకోలేదు ఆమె కాలుకు దెబ్బ తగిలింది రాత్రి 12 గంటలకు బంజారాహిల్సుకు వచ్చి కిటికీ గుండా దూరి ఆమె హత్య చేసిందనడం అనుచితం. అసంభవం ఆమె కాని సుధారాణిగాని దోషులు కారు ఈ అమాయకుల్ని రక్షించే నిమిత్తం నేను నిజం చెప్తున్నాను" అన్నాడు భవభూతి

పోలీసులు భవభూతిని గూడ లాకప్పులో పెట్టారు. వారు భవభూతికి సంబంధించిన కొన్ని వివరాలు సేకరించారు దాంతో కేసుకు మంచి బలం ఏర్పడింది అప్పుడు వారు రిపోర్టు ఇలా తయారు చేశారు. భవభూతికి, ప్రతిభకు అక్రమ సంబంధముంది దాన్ని సహించలేక ఆండాళ్ విభూతి గజ్జెల గుర్రం అని

వీరిని అల్లరిపాలు చేసింది దానితో ప్రతిభ, భవభూతి కలిసి కుట్రపన్ని ఆండాళ్‌ను హత్య చేశారు అయితే ప్రతిభ ఇప్పుడు పట్టుబడడంతో తన ప్రియురాలి కెక్కడ శిక్ష పడుతుందోనన్న భయంతో పరారీలో సున్నా పరుగెత్తుకుంటూ వచ్చి నిజం చెప్పాడు ఇతడు కొంత కాలంగా హైదరాబాదులో లేనట్లు నటించాడు కాని నిజానికి ఇతడు ఇక్కడే ఎక్కడో దాక్కొని వున్నాడు. కాని నిజానికి ఇతడే హంతకుడు. కేసు విచారణ కొచ్చింది ఒక్కొక్కరినీ పరీక్షిస్తున్నాడు రామకథ నాటి రాత్రి ఆండాళ్‌ను వదిలిపెట్టి లీవు మీద వెళ్ళిపోయిన కారు డ్రైవరు, భోజనానికి వచ్చిన వాత్స్యాయన శర్మ, ఇంట్లో వుండే ఆయా తాము చూచింది, విన్నది చెప్పున్నారు భవభూతిని బోనెక్కించారు

"నీ వింత కాలం ఎక్కడ దాక్కొన్నావు?"

"నే నెక్కడా దాక్కోలేదు. ఒకానొక అన్వేషణలో తిరుగు తున్నాను అది సభాముఖంగా చెప్తాను గోదావరి జిల్లాలో ద్రాక్షారామం అనే పుణ్యక్షేత్ర ముంది. అక్కడ కొంత కాలం క్రితం ఆనందవల్లి అనే సుప్రసిద్ధ నర్తకీమణి వుండేది ఆమెను స్థానిక జమిందారు గారి కుమారుడు వివాహం చేసుకొన్నాడు వివాహానంతరం ఆమె తన కళను విరమించుకోవాలసి వచ్చింది దీంతో ఆమెలో ఒక తపన ప్రారంభమై అశాంతితో మరణించింది "

"ఈ హత్యకు ఆనందవల్లికి ఏమిటి సంబంధం?"

"అదే మనవి చేస్తున్నాను ఈనాడు విశ్వవిఖ్యాత నర్తకి ప్రతిభ ఒకనాటి ఆ ఆనందవల్లి కుమార్తెయే అయితే ఆనందవల్లి కిద్దరు కుమార్తె లున్నట్లు నేను అన్నవరం వెళ్ళినప్పుడు విన్నాను. అంతటి మహానర్తకికి కుమార్తెగా జన్మించిన అదృష్టం ఎవరికి కల్గిందా అని నేను అన్వేషణ మొదలు పెట్టాను సుధారాణి తన జన్మ వృత్తాంత మంతా నాకు చెప్పింది ఆమె ప్రతిభను అక్కా అని గూడ పిలుస్తుంటుంది. ఈమె తాను నంద్యాలలో ఒక తోలు బొమ్మల కళాకారుల ఇంట్లో పుట్టినట్లు చెప్పింది నా కది నమ్మ బుద్ధిపుట్టలేదు సుధారాణియే ప్రతిభ చెల్లెలని తీర్మానించుకున్నాను."

"అయితే వీరిద్దరూ అక్కచెల్లెళ్ళన్న మాట."

"కాదు యువరానర్! నా పరిశోధనలో సుధారాణి చెప్పింది నిజమేనని తేలింది పారిజాతమ్మ ఇచ్చిన ఆధారాలతో ద్రాక్షారామం వెళ్ళి నేను సాగించిన పరిశోధనలలో మరొక అపూర్వమైన అంశం బయట పడింది ఈ అరంగేట్రాల ఆండాళ్ ప్రతిభకు చెల్లెలు. ఆనందవల్లి రెండవ కూతురు ఆనందవల్లి తన చివరి కాలంలో ప్రతిభను గురుపాదస్వామి కప్పగించినట్లే ఆండాళ్ పెంపకం గూడ రహస్యంగానే జరిగే ఏర్పాట్లు చేసింది ఆండాళ్‌ను పెంచిన వారికి కూడా ఆమె ఆనందవల్లి కూతురనే విషయం తెలియకుండా నిర్వహింపబడింది దీనికి కారణం ఒక్కటే! తన దురదృష్టము, తన అవమానం తన కుమార్తెలకు అంటగూడదని ఆమె సంకల్పం."

సభ మొత్తం దిగ్భ్రాంతమైంది ప్రతిభ పిచ్చి చూపులు చూస్తుంది సభ ఆనాటికి వాయిదా వేశారు వృత్తి రీత్యావున్న కక్షతో చెల్లెల్ని అక్క చంపించిందట. రచయితలే సమాజంలో హంతకులా! కళాకారుల్లోనే ఇన్ని రాజకీయాలా?

సభ మళ్ళీ సమావేశమైంది. భవభూతి కేవలం తన మీద సానుభూతితో ఇలా చెప్తున్నాడే కాని అతడు హంతకుడు కాదని, చీమకు దోమకు కూడ అపకారం చేయడం అతనికి చేతకాదని, అలాంటిది ఒక నిండు ప్రాణాన్ని అతడెందుకు బలి తీసుకుంటాడని ప్రతిభ చెప్పింది.


విభూతి గజ్జెల గుర్రం అని అవమానం పాలు చేసినందుకు ప్రతీకారంగా భవభూతి ఈ పని చేసి వుండవచ్చు కదా!"

"భవభూతికి ప్రతీకారమా? ఉపకారాలు ప్రతికారాలు స్వార్థాన్ని వదలని మానవులవి అతడు శీతోష్ణ సుఖదుఃఖాలని అతిక్రమించిన దశకు చేరాడు అతడొక మహాయోగి రచన ద్వార ఆత్మ సాక్షాత్కారాన్ని పొందాలను కుంటున్నాడు. క్షీరసాగర మథనం, మోహినీ భస్మాసుర, కుమార సంభవం మొదలగు నృత్య రూపకాలు ఆయన రాయడంలోని పరమార్థ మిదే రామకథలోని పౌలస్త్యుడు తానే పాత్రలతో అంతగా తాదాత్మ్యం చెంది రచనలు సాగించిన మహాయోగి ఆయన " అంది ప్రతిభ.

- "పౌలస్త్యుని పాత్రలో తాదాత్మ్యం చెందింది నేను యువరానర్!" అంటూ వాత్స్యాయన శర్మ లేచి నిలబడ్డాడు అందరూ అతని వంక చూచారు. దయచేసి నన్ను నిజం చెప్పనివ్వండి అన్నాడు వాత్స్యాయన శర్మ.

"ఆ రోజు రాత్రి నేను రావణుని పాత్రను అభినయించాను. అభినయించాను అనడం కన్నా పాత్రలో జీవించాను అనడం సముచితంగా వుంటుంది. నాటక మైనప్పటికి నేను బాహ్యజగత్తులోకి రాలేక పోయాను ఇదంతా భవభూతి మాహాత్మ్యం అతడు నా కిచ్చిన రసశిక్షణ నన్నిలా చేసింది. నాటకమైన తర్వాత నేను, ఆండాళ్ వారింటి కెళ్ళాం ఆమె సీత పాత్రలో జీవించ లేదు తన దుస్తులను విప్పగానే ఆ పాత్ర కూడ ఆమె మనస్సులో నుంచి పోయింది ఆమె కన్నులకు నేనొక దివ్యమనోహర మూర్తి వలె కన్పించాను ఆ రాత్రి నన్ను తన ప్రియునిగా వుండమని కోరింది నా పెదవులను, చెక్కిళ్ళను ముద్దు పెట్టుకొంది గట్టిగా కౌగిలించుకుంది. ఆమె నన్ను చుంబించినపుడు రావణాసురుడినైన నన్ను సీతాదేవి తాకినట్లు భావన చెందాను. ఇంతకు మించిన అనౌచిత్యం, అసభ్యతా మరొకటి ఉండదు నా దృష్టిలో సీత దేవత నేను వాత్స్యాయన శర్మను కాను రావణాసురుడినే మా ఇరువురి ముఖాల నిండా ఆ రంగులు ఇంకా అలాగే వున్నాయి దానితో నా నెత్తిన పిడుగు పడినట్లయింది. పాత్రలో పూర్తిగా తాదాత్మ్యం చెందిన నేను సీత అలా ముద్దు పెట్టుకొనే సరికి సహించలేక ఆమెను చంపేశాను. ఆ చంపింది వాత్స్యాయన శర్మ కాదు రావణాసురుడు భోజనానంతరం రావణుడు ఇంటికి వెళ్ళ లేదు నిజాని కతడు భోజనం చేయలేదు ఆండాళ్ తన పడగ్గదిలోకి వెళ్ళగానే అతడు ఆమెను బ్రాంది సీసాతో పొడిచి చంపి కిటికీ గుండా వెళ్ళి పోయాడు నిజం చెప్తున్నాను. ఆ రాత్రి మొత్తం నేను వాత్స్యాయన శర్మననే విషయం నాకు తెలియదు మర్నాడు సూర్యోదయం వరకు నే నా పాత్రలోనే జీవించాను ఆమె హత్య చేయబడ్డదని తెలిసి నలుగురితో పాటు నేనూ గాభరా పడ్డాను ఈ అరెస్టులు, గొడవ కేసులు జరిగేసరికి క్రమంగా నా కానాటి రాత్రి సంఘటనలు ఒక్కొక్కటే గుర్తు కొస్తున్నాయి భవభూతి, ప్రతిభ, సుధారాణి పూర్తిగా నిర్దోషులు.'

(ఇంకాఉంది)



సి. హెచ్. కె. ఎన్ – సత్తెనపల్లి

నా వయస్సు 63 సం. ఒక రైల్వే ఉద్యోగిని (రిటైర్డ్) నేను రిటైర్ అయినప్పటి నుండి నరాల బలహీనతకు లోనైనాను. నిలబడినపుడు, నడిచేటపుడు తాగిన మనిషిలా వూగిసలాడుచున్నాను. నా కన్న పెద్దలు నా యెదుట బాగానే వున్నారు. వారు బాగా తిరుగుచున్నారు.

మీరు న్యూరాలజిస్టులను సంప్రదించండి. నరాలలో కొన్ని రోగాల వల్ల ఇలా జరిగే అవకాశం ఉంటుంది.

రోగాలు కొన్ని వ్యక్తిగతంగా ఒక్కొక్కరికి ఒక్కో విధంగా వస్తూ ఉంటాయి. ఇంకొకరితో పోల్చి చూడటం వల్ల లాభం లేదు.

కె. ఎస్. ఆర్– మద్రాసు

నాకు ఎప్పుడూ నీరసముగా ఉంటుంది. ఏదో తెలియని ఆందోళన, చికాకు, ఏ పని చెయ్యాలన్నా అయిష్టత, రోజూ ఎందుకు తెల్లవారుతుందా అని ఉంటుంది. కొంచెం పని చేసే సరికల్లా అలసట వచ్చి కాసేపు పడుకుందామని అనిపిస్తుంది. బ్రతుకు మీద విరక్తి పుట్టి పోయింది.

పై లక్షణాలన్నీ "డిప్రెషన్" అనే మానసిక రోగాన్ని తెలియజేస్తాయి. మీరు నిపుణులైన సైకియాట్రిస్టులకి చూపించి వారి సలహా ప్రకారం మందులు వాడటం మంచిది.

జీవితంలో మంచిని చూడటం చిన్నప్పటి నుంచి అలవాటు చేసుకోవాలి. తల్లిదండ్రుల మానసిక స్థితి, టెన్షన్ వాతావరణములో ఉండటం, వ్యక్తిగతముగా పరిపక్వం చెందక పోవటం, వారి కాళ్ళ మీద నిలబడగల సామర్థ్యం లేకపోవటం, చేతగానితనం ఇలా జరగటానికి దోహదం చేస్తాయి.

టి. ఎస్. ఎల్ –విశాఖపట్నం

నాకు తరచు నోటి పుండ్లు ఏర్పడి చాలా బాధగా ఉంటుంది. ఆ సమయంలో అన్నం కూడా సరిగా తినలేను.

దీనిని "ఆఫ్ తస్ స్టోమటైటిస్" అని అంటారు. ఇవి ఎందుకు వచ్చేది ఇదమిత్థముగా తెలియదు. బి. కాంప్లెక్స్ విటమినుల లోపం, ఫంగస్ ఇన్ఫెక్షన్, మానసిక ఆందోళన, అజీర్ణం, ఆహారంలో అధికంగా కారం వాడటం, పదునైన దంతాలు మొదలైనవి కారణాలవుతాయని నిపుణుల అభిప్రాయము.

దీనికి బి. కాంప్లెక్స్ మాత్రలతో పాటుగా, ఒక శాతం సిల్వర్ నైట్రేట్ పై పూతగా అద్ది, వెంటనే ఉప్పు నీళ్ళతో నోటిని పుక్కిలించవలసి వుంటుంది. అలా వరుసగా రెండు, మూడు రోజులు చేస్తే మంచిది. □

తీరని ఆకలి

బాసిరెడ్డి



ఆ రోజు కాలేజీ గ్రౌండ్స్‌లో క్రొత్త వాతావరణము అలుముకొంది కొందరు యువజనులు, విద్యార్థులు ఆసక్తిగా ఏదో చర్చించుకొంటున్నారు

అది భారత విప్లవ యువజన సంఘము ప్రభావమే తన ఇరవై అయిదవ రాష్ట్ర మహాసభలను తిరుపతిలో జరుపుకోనుంది దాని తాలూకు ఏర్పడిన చిన్న సమావేశమిది

చాలా మంది వెళ్ళడానికే నిశ్చయించుకున్నారు సభకు కాదు తిరుపతికి. ఆ సంఘం జిల్లా నాయకుడు ప్రకాష్ చిన్న వుపన్యాసం ఇవ్వాలనుకొన్నాడు కాబోలు, కాలేజీ ముందున్న ఎత్తైన స్టేజి నదిరోహించాడు ఆవేశంగా వుపన్యసించటంలో ఈయన మహాఎక్స్పర్ట్ అది చూచి కొందరు ఈలలు వేయసాగారు కొందరు ఆనందంతో గంతులు వేస్తున్నారు కాస్సేపటికి కాస్త సద్దుమణిగింది మైక్ లేకుండానే వుపన్యాసం ప్రారంభించాడు

"మైడియర్ ఫ్రెండ్స్" చాలా బిగ్గరగా అరిచాడు

"ఇరవై రెండవ తేది అంటే ఎల్లుండి మనము తిరుపతి వెళ్తున్నాం'

"ఎందుకు?" చెయ్యెత్తి ప్రశ్నించాడు

"తిరుపతి చూడటానికి, మహాసభలో సన్మానం కోసము కాదు"

"ఎందుకంటే, పేదప్రజల కడుపు కొడుతున్న ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వుద్యమం లేవదియాలి' చివర్లో చెయ్యెత్తి అరిచాడు మళ్లీ అలాగే "హాస్టల్ విద్యార్థులకు పాకెట్ మనీ పెంచాలి?"

"ఇబిసి విదార్థులకు - విద్య, ఉద్యోగావకాశాలివ్వాలి." ఆవేశం ఆకాశాన్నంటింది ఆలోచన పాతాళానికి దిగజారింది ఆలోచన కందుబాటులో వున్న 'వట్టి మాటలు కట్టి పెట్టోయ్ గట్టిమేల్ తలపెట్టవోయ్" అన్న శ్రీగురజాడ మాటలు కూడ మటుమాయమయ్యాయి మళ్ళీ సోదె అదే

"కడుపుకు కూడు లేక, కట్టడానికి బట్టలేక, ఉండటానికి ఇల్లు లేక అలమటించి పోతున్న బడుగు వర్గాల వారిని ఉద్ధరిస్తానని వాగ్దానం చేసి, ఇపుడేం చేశాడు?" చాలా బిగ్గరగా ప్రశ్నించాడు కొందరు ప్రోత్సహిస్తున్నట్లు చప్పట్లు చరిచారు

అగ్నికాజ్యం పోసినట్లయ్యింది నాయకుని వుపన్యాసం కట్టలు తెగిన వరద వలె వుంది గొంతు జీరవోయింది. ఒక్కొక్కరే నిష్క్రమించసాగారు విధిలేక ముగిస్తున్నట్టు ముగిస్తూ "మైడియర్ ఫ్రెండ్స్! రేపు బయలుదేరే ట్రెయిన్‌కే మనమిక్కడి నుంచి బయలుదేరుతున్నాము " "భారత్ విప్లవ యువజన సంఘం" "వర్ధిల్లాలి" "ధర్మారావు" (ముఖ్యమంత్రి) "డౌన్ డౌన్" మళ్లీ అన్నారు కొందరు తికమక ధర్మారావు" వర్ధిల్లాలి అని నాలుక్కరుచుకున్నారు

సభ ముగిసింది

★ ★ ★ ★

"అమ్మా! కొంచెము పెట్టమ్మా" ఆకలితో అడిగింది ప్రమీల. "ఒద్దు బుజ్జీ! అన్నయొచ్చే-టైమయ్యింది. మధ్యాన్నము కూడ తినుండడు అన్నముంటుందేమోనని ఆశతో వస్తాడు ఈ పూటకి గంజి తాగావు కదమ్మా! .... ఉ (. పడుకో పో" ఆప్యాయంగా లాలిస్తూ చెప్పింది ఆ ఏడేళ్ళ పసిపాపకి తల్లి. అన్న మీద మమకారంతో నో, అమ్మ అంటే భయంతో నో ఆకలిని చంపుకోడానికి ప్రయత్నిస్తోంది ఆ పసి హృదయం. అన్నము

"అవున్రా మన లాంటి పేదోళ్ళకి గంజినీళ్ళు కాక మెతుకులెక్కడివి పొద్దున్నించి అన్నం తిన్లేదు ఈ పసిబిడ్డ" అంటూ చిన్నగా ఏడుస్తున్న ఆ పాపని ఒళ్ళోకి తీసుకుంది తాను ఏడవసాగింది కాస్త సానుభూతి లభించే సరికి పాప ఇంతవరకు అణుచుకున్న బాధ తీరేలా తల్లి గుండెలపై గట్టిగా ఏడుస్తోంది రమేష్ నొచ్చుకున్నాడు పాపను

'గుర్తొచ్చినపుడల్లా ఆకలెక్కువవుతోంది చితికిన చాప ఒకటేసుకొని అతుకుల గుడ్డ పేలిక కప్పుకొని మూలుగుతూ పడుకొంది.

"ప్రమీలా మీ అన్న అరటి పళ్ళు తెచ్చాడే" అమ్మ పిలిచింది ఆకలితో నకనకలాడిపోతున్న లేత శరీరం గబగబ వచ్చి అమ్మ చేతిలో వున్న అరటి పళ్ళు అట్టేలాక్కుంది గబగబ తినటం కాస్త అసహ్యంగా కనిపించిందేమో రమేష్ లెంపకాయ కొట్టాడు కాస్త కోపంగానే.

"ఏందిది, ఇంత అసహ్యంగా, ఎన్నడూ కూడే తిన్నట్టు" అని అరిచాడు

క్షమించమన్నట్టుగా చూస్తూ ఒళ్ళోకి రమ్మని చేతులు చాచాడు. కంటిలో నీరు కారుతున్న ఆ చిన్ని మొహం ఎంతో అందంగా, నవ్వుతోంది ఎండలో వానలా వుంది అన్నయ్య ఒడిలో ఒదిగింది చిన్నారి చెల్లిని ఎత్తుకొని ప్రేమతో ముద్దు పెట్టాడు

"నీ బుద్దే ఇంత ముందావేశ పడ్డావు తర్వాత బాధ పడ్డావు" అంది తల్లి నవ్వుతూ "అమ్మా నాన్నెప్పుడొస్తాడు"

"ఏమోరా! ఈసారి పంట బాగొస్తే బాబుగారు భూమి మనకే ఇస్తారట్రా" భూమిలో పండే పంటలో సగం వారికిస్తే చాలు

"ఏమో నాకు నమ్మకం లేదు"

"ఛ! అదేం రా ఇంతకు ముందు మనకు ఈ ఇల్లు ఇచ్చింది ఆయనే."

"ఆ (అందరూ ఇలాగే వుంటారా?" అంటూ పైకి చూస్తూ" అందుకే మేము మనలాంటోల్ల భూముల కొసం వుద్యమం లేవదీస్తున్నాం ఎల్లుండే తిరుపతిలో మీటింగ్. రేపు సాయంత్రం వెళ్తున్నామ్మా."

"వచ్చేటప్పుడు వీలైతే నాన్న వున్న వూళ్ళో దిగి నాన్నను కలిసే వస్తానమ్మా"

ఆ తండ్రికి రమేష్ అంటే ఆరవప్రాణం ఒక్కగానొక్క కొడుకు కాబట్టి అంత ప్రేమ వారిద్దరి మధ్య వుంది తల్లి డబ్బు లివ్వబోతే అక్కర్లేదని చెప్పాడు.

* * * *

అది సుమారైన రైల్వే స్టేషను. పెద్ద పెద్ద ఎక్స్‌ప్రెస్‌లు కూడా రెండు, మూడు నిముషా లాగుతాయి ట్రయిన్ అయిదు గంటలకి వుంది విద్యార్థులు యువకులు ఒక్కొక్కరే స్టేషన్ చేరుకొంటున్నారు అలజడి సందడి రానురాను పెరుగుతూవుంది ప్రతి గుంపులో జోకులు పేలి పోతున్నాయి కొందరు గట్టిగా అరుస్తున్నారు. కొందరు అర్థమైన బండ బూతులతో కొందరు నాయకుల్ని తిడుతున్నారు వారినిచూసి ఇంకొందరు ప్రోత్సహిస్తున్నట్టు నవ్వుతున్నారు నాలుగున్నర అవుతూనే సంఘ నాయకుడు ప్రకాష్ స్టేషన్‌కు వస్తున్నాడు వాని ముందు "ఝుర్ఝుంనకన ఝునారే ఝునకు ఝున ఝునారో" అని పాడుతూ స్టెప్పు లేసుకుంటూ, ఈల లేసుకుంటూ వస్తున్నారు. అవధులు లేని సంతోషమది బ్రేకు-ల్లేని బండ్లలాంటివారు వారు రైలు వచ్చేముందుగా గంట కొట్టడానికి ఓ స్టేషన్ గుమాస్తా వచ్చాడు మహాసముద్రంలో ముంత నీరు కలిసినట్టు ఆ ఈలలు కేకలలో గంట శబ్దం లీనమైంది. మైమరిచి గంతులేస్తున్నారు కొందరు. అవసర మున్న ప్రయాణీకులు తప్ప చాలా మంది ప్రయాణాన్ని విరమించు కొన్నారు.

"ఒరే మనకు దడిసి కొందరు. వెనక్కు పోయార్రా"

వారిలో మన హిస్టీ లెక్చరర్ కూడా వున్నాడ్రా" అంటూ ఒకడు నవ్వాడు" ఒకవేళ ఎక్కడానికి ట్రై చేసినా ఎక్కనిస్తేగా"

"అదెలారా" సందేహంగా అడిగాడొకడు.

తీరని ఆకలి

"ఏముంది ప్రతి పెట్టె ముందూ దారికడ్డంగా వుండి పెట్టె హౌస్‌ఫుల్ సార్ అంటే సరి"

"అసలే ముసలమ్మ మొగుడు, ఇదేదో అశోకుని దండయాత్రలా వుంది. అనుకుని వెనక్కు పోతాడు" అన్నాడో యువకుడు

"అశోకుని దండయాత్ర కాదు బాబు ఘోరి దండయాత్ర" అని వినపడింది. ఓ అనుభవ పూర్వకమైన గొంతులాగ వుందది.

అందరూ వెన్కు చూశారు
వెనుక హిస్టీ లెక్చరర్ ఖంగు తిన్నారు.

"సారీ సార్! కూర్చుందురు రండిసార్" ఇందాక ఎక్కకుండా చేయడానికి ప్లాన్ చెప్పిన విద్యార్థి స్టేషన్‌లో వున్న ఒక బెంచి చూపిస్తూ.

సమయ మాసన్న మయ్యింది స్టేషన్ నిండుగా నల్ల తలకాయలలో దట్టంగా నల్లగా కారడవిలా వుంటే వరదలా వచ్చి ఆగిందా రైలు. నది సంద్రంలో గండిపడ్డ ఒడలో కెళ్ళి నీటి వలె వెళ్ళారు ఈ

కత్తుల గుప్పిట్లో

-డా. సి. నారాయణ రెడ్డి

కత్తుల గుప్పిట్లో
కాలం ఊపిరి పీలుస్తుంది
మెత్తని చిరునవ్వుతో
పాపం ఆ చిరునవ్వుకి
ప్రతిక్షణం మరణం
జననం చిరునామాతో

యువకులు పేర్చినట్టు నిండుకున్నారు పెట్టెల నన్నిటిని ప్రయత్నించి ఫలము లేదన్నట్టు రైలు ప్రక్కగా వెళ్తున్నాడు టి సి. స్టేషన్ మాస్టరు దగ్గరికి కాబోలు.

"ఒరే ఎవర్‌గ్రీన్ హీరో వెళ్తున్నాడ్రా"

"వీడాడపిల్లల్ని టికెట్టడగడంట."

"ప్రైవేటుగా అడుగుదామనుకున్నాడేమో"

"వీళ్ళి ఒకతే తగుల్కొందిరా. దానికెపుడూ ఫ్రీనే"

"అందుకే నేమో మన కాలేజి దగ్గర టీట్లు కొడుతుంటాడు"

"మొన్న నేనొచ్చేటపుడు టికెట్టడిగాడ్రా"

నన్ను కూడా అడిగాడ్రా ఏమో వీడబ్బసొమ్మడిగినట్టు"

"స్టూడెంట్లంటే ఏమనుకున్నాడో . పాపం" జాలిపడ్డాడొకడు

"ఇంతకుముందొడు స్టూడెంటంటె హడలి చచ్చేవాడ్రా"

"ఇప్పుడు నాలుగు తందామా" రోషంగా అన్నాడొకడు.

"అబ్బే వీడి లవర్ బాధపడుతుందిరా" అంటూ నవ్వుకుంటున్నారు ఇవన్నీ మామూలే అన్నట్టు ఆయనలాగే వెళ్తున్నారు

"గురూ వీడి కడ్డపేరేమి?" అడిగాడొకడు ఇంకొకడు చెప్పాడు వాడు గట్టిగా అరిచాడు "మితంభొట్లు" అని ఇంకాగట్టిగా నవ్వుకొన్నారు

ఈవిధంగా పెట్టె పెట్టెలోను వినిపిస్తున్నాయి చివరి పెట్టెలో తప్ప. అక్కడ హిస్టీ లెక్చరర్, ఇంకొందరు నిశ్శబ్దంగా వుండే విద్యార్థులు కొందరు మామూలు ప్యాసింజర్లు వున్నారు వారిలో రమేష్ ఒకడు

రైలు కదిలింది "అయ్యో నా ఫ్రెండింకా అక్కడే వున్నాడ్రా."

"అబ్బా డోంట్ వర్రీబ్రదర్ రైలాగుతుందిలే

రైలు కాస్త వేగం పుంజుకుంది చెయిన్ లాగారు రైలాగింది ఫ్రెండెక్కాడు రైలు మళ్ళీ కదిలింది జోకులు, ఈలలు, కేకలు, గంతులుతో రైలు అంతానిండింది ఒక్క ఆఖరుపెట్టె మినహా

ఒక చిన్న స్టేషన్ వచ్చింది హిస్టీ లెక్చరర్ దిగిపోయారు అయినా ఆ పెట్టె నిస్పందదిగానే వుంది రైలు తక్కువ వేగంతో నే వెళ్తోంది.

దారిలో ఓ చెరుకు తోట కనిపించింది

"భాస్కరా చెరుకు తినాలని వుందిరా"

"దానికేమి హాయిగా తిను పో" అంటూ చెయిన్ లాగాడు వాడు పరుగెత్తుకుంటూ వెళ్ళి చెరుకు తెచ్చాడు

"మన ప్రకాష్ కొకపిచ్చి ఇవ్వరా!"

"ఒకపిచ్చేం ఖర్మ పది తీస్కో."

అంతే గుంపులు గుంపులుగా వెళ్ళి చెరుకుతోటపై బడ్డారు

చెరుకు తోట ధ్వంసం అయింది

అప్పటికి సూర్యాస్తమయం కావస్తుంది చెరుకులన్ని తిన్నారు కొన్ని పారేశారు

"ఇంకాఏమైనా తినాలనిపిస్తుంది గురూ"

"నీ ఆశ ఫలిస్తుంది శిష్యా"

"ఏమిట్రా"

"అదిగో వేరు శనగ"

"అయితే ఆపురైలు"

"అరే చెయిన్ లాగకనే రైలాగిందే"

'వేరేపెట్టెలో ని మన ఫ్రెండ్స్ చలవగురూ"

దబదబ దిగి చేనువైపు పరిగెత్తారు చేను ప్రక్కన ఓ గుడిశె వుంది మనుషు లెవరూ అగుపించలేదు అయినా వీరవి గమనించలేదు చేతి కందినన్ని శెనగ చెట్లు తీసుకున్నారు గుడిశెలో నుండి నలభై అయిదేళ్ళ వ్యక్తి విస్మయంతో చూచి క్రోధంతో ఓ విద్యార్థిని చేతికట్టెతో బాదాడు వాడు మూర్ఛపోయాడు చేను మీద వందల మంది పడ్డారు. వారిలో కొన్ని పదుల శరీరాలు ఆ ముసలి శరీరంపై బడ్డాయి. బాగా తన్నాయి. ముసలి శరీరం నిస్సృహతో కూలిపోయింది రెండు రక్త గాయాలు కూడా అయ్యాయి సూర్యుడు అస్తమించాడు

మళ్ళీ రైలు కదులుతోంది కొందరు వేరుశనక్కాయల్ని దాచిపెట్టు కొంటున్నారు

మొదలెట్టండి యివాళే – 6 వారాల్లో చూడండిక –

వంటిఛాయను మెరుగుపరిచే క్రీమ్

క్లియర్•టోన్


మీ రంగురూపాల్ని కొత్తదనంతో రూపొందిస్తుందిక

1వ వారం



కోమలమైన చర్మం కేవలం మూడు రోజుల్లో!

2వ వారం




మొటిమల గుర్తులు పోతున్నాయి...
అబ్బ ఎంత హాయి!

3వ వారం




చూసావా, మోచేతులు నిగనిగలాడుతున్నాయి అప్పుడే.

4వ వారం



"నీ ముఖానికి ఛాయవచ్చి మెరుస్తోంది."
అంది ఓ మిత్రురాలు.

5వ వారం



ఎండలోకెళ్ళినా, వాడదిక చర్మం.

6వ వారం



ఇప్పుడు నేనున్నా క్లియర్.టోన్ బృందంలో!

క్లియర్•టోన్‌లోని అద్వితీయ సూత్రీకరణ. మీ చర్మానికి మరింత మెరుపునిస్తూ మరింత మెరుగైన ఛాయతో రూపొందిస్తుంది. సున్నితంగా. అంతేకాదు. క్లియర్•టోన్‌లో గల ఒక ప్రత్యేకమైన పదార్థం, అసహ్యమైన ఆ మచ్చల్ని పోగొడుతుంది. దీనిలోగల ప్రభావమైన 'మాయిశ్చరైజర్' మీ ఛాయను యితరులు మెచ్చుకునేటంతగా మెరుపునూ, మృదుత్వాన్నీ యిస్తుంది. ఇదంతా కేవలం 6 వారాల్లో!

చక్కని ఆ ఫలితాలు అలాగే వుండటానికోసం క్లియర్•టోన్‌ని రోజుకు రెండుసార్లు రాసుకుంటూ వుండండి, యింట్లోనూ, ఎండలో బయిటికి వెళ్ళినప్పుడూను.


మెరుగైన ఫార్ములా
తిరుగులేని ఫలితం



క్లియర్•టోన్ మెరుగైన వంటిఛాయలోని రహస్యం – సహజమైన రీతిలో

లండన్ • పారిస్ • న్యూయార్క్

ఇ వేమన పద్యాలు



బాలప్రాయంబునను ముక్తి బడయలేదు
వయసునందున కామంబు వదలబోదు
ముదిమియందున చింతలో ముక్తిగలదె
విశ్వదాభిరామ వినుర వేమ

కొందరు అంటున్నారు రమేష్ కూడా ఎడికెతు ఉత్సాహం దాచుకొన్నాడు

అందరూ తిరుపతికి ఉదయం చేరుకున్నారు అక్కడ కొందరు దేవునివైపు మళ్ళారు

రాష్ట్ర సంఘాధ్యక్షుని వుపన్యాసం బ్రహ్మాండంగా సాగుతోంది ఆర్థికంగా వెనుకబడి, ఏ ఆధారములేని వృద్ధ రైతులకు కుల వివక్షత లేకుండా ఎంచను ఇవ్వాలి ఇది జరగని పక్షంలో మనం వుద్యమం తప్పక లేవదియాలి!" చప్పట్లు చరిచారు

ఎండనక వాననక, గాలనక శ్రమించి, చమటోడ్చి పనిచేసె పేద రైతులకు స్వంత భూము లిస్తామని చెప్ప మన ప్రభుత్వ మేం చేస్తోంది?" అని బిగ్గరగా అరిచాడు

కొందరు గట్టిగా "వారినే దోపిడి చేస్తోంది!" అని అరిచారు

మళ్ళీ చప్పట్లు

తీరని ఆకలి

ఆ సభ ఇరవైనాల్గవ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహించాలని నిర్ణయించింది

కొన్ని విప్లవ గీతాలు పాడారు డాన్సులు కొన్నింటితో సభ ముగిసింది

అందరూ వెనక్కు వచ్చేశారు

★ ★ ★ ★

రమేష్ వూరికి వస్తున్నాడు

రమేష్ టౌన్ సమీపంగా వున్న పల్లెటూళ్లో వుంటున్నాడు ఏదో తెలీని విజయోత్సాహం మొఖంలో తొణికిస లాడుతోంది

ఊర్లో ఏదో జరిగినట్లు అందరూ గుంపులు గుంపులుగా వున్నారు కొందరు రమేష్ వైపు చూస్తూ "ప్చ్! పాపం" అని నిట్టూర్చారు అందరూ రమేష్ వైపు చూస్తున్నారు రమేష్‌కు వచ్చేటప్పుడు తండ్రినిచూసి రావాలన్న సంగతి అప్పుడు జ్ఞప్తికి వచ్చింది ఆ సందడిలో మరిచి పోయాడు గుండె లయ తప్పింది మనసు భయాన్ని శంకించింది వడివడిగా అడుగులేస్తూ ఇల్లు చేరాడు ఇంటి ముందు పెద్ద గుంపు వుంది

ఏం బాబూ వచ్చావా? సూణ్నాయనా ఎంత పని జరిగిందో" ఓ ముసలవ్వ ఏడ్చింది

లోపలికి వంగి చూశాడు స్థాణువై పోయాడు చేతిలో వున్న బ్యాగు జారి పోయింది

మృత్యువుకు అతి చేరువన తన తండ్రి

"సూడు బాబు! ఎవరో కొట్టి శనగ చెట్లన్నీ పీక్కొని పోయార్ర రాత్రి బాబుగోరు మనుసులు వచ్చి దించిపోయారు బతుకుతాడో లేదో శానాకట్టంగా వుంది బాబు' పక్కింటావిడంది

ఇపుడేదో నా మొగుడు నాటు వైద్యికం సేశాడు అందుకే కొంచెము కళ్ళు తెరిశాడు అందింకొకావిడ

తల్లి గట్టిగా ఏడుస్తూనే వుంది మూఢ్రో జాల నుండి ఆకలితో అలమటిస్తున్న ఆ పాప అన్నయ్య ఏం తెచ్చాడోనని గబగబ బాగు తీస చూసింది కర్చీఫ్ ముడివేసిన వేరుశనక్కాయలు తినడం ప్రారంభించింది తల్లి రమేష్ పైన ఏడ్వసాగింది రమేష్ చేతులు వణుకు తున్నాయి నాయకుని వుపన్యాసాలకు చప్పట్లు చరిచి వేడెక్కిన ఆ చేతుల మరిన్ని తల్లి వేడి కన్నీరు తడిపేసరిక అలా జరిగింది పాప అన్నీ తినేసింది కాని ఆకలి తీరలేదు

తండ్రి ఆ రోజు రాత్రి టౌన్లో గల డాక్టర్ని బతిమాలి పిలుచుకొని వచ్చి చూపించాడు కొన్ని మందులు రాసిచ్చాడు అవి తీసుకొని రావటాని రాత్రిక రాత్రే వెళ్ళాలని ఎంచింది తల్లి వారించింది ఆ రోజు రాత్రి ఆవేళప్పుడు వెళితే మందులు దొరకవని తల్లి చెప్పింది ఆమె కాస్త చదువుకొన్నదే రేపు బంద్ అన్న సంగతి కూడా మరిచిపోయాడు రమేష్ ఇంట్లో మెతుకైనా వండలేదు ఎవరితోనో బదులు తీసుకొని టౌన్ కెళ్ళాడు బంద్ బ్రహ్మాండంగా వుంది ఏడ్చె పనయ్యింది ఏదో ఓ ప్రైవేటు డాక్టరు దగ్గర కాళ్ళా వేళ్ళా బతిమాలి ఎలాగో మందులు తెచ్చాడు

తండ్రికి కాస్త నయ మనిపించింది మళ్ళీ గంజి నీళ్ళు ఇంట్లో అందరూ తాగుతున్నారు చుట్టు ప్రక్కల బదుల్లెక్కువయ్యాయి అందుకే ఎవరినీ అడగలేక ఇలా బతుకుతున్నారు

తర్వాత కొన్నాళ్ళక

రైల్వే చార్జీలు పెంచుతున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు


అందుకు ఒకరోజు నిరసన దినంగా పాటించాలని సంఘ నాయకుడు పిలుపు నిచ్చాడు

మళ్ళీ ఫలితం లేనందును సమ్మె చేశారు

మళ్ళీ ఒక పెట్రోలు గూడ్సు రైలును పట్టాలు తప్పించారు మళ్ళీ ఏంతో పెట్రోలు, నష్టం, పెట్రోలు ధర పెంపు నిరసన, సమ్మె ఇలా ఇలా సాగిపోతోంది

పాపమింకా ఆకలి తీరలేదు □

ఫ్రిజ్ కొరకు మీరు ఈ రోజునుంచే ఎందుకు పొదుపు చేయాలి ? ఆల్విన్ వారిని అడగండి. చెబుతారు.




మీరిప్పట్నుంచీ ఎందుకు పొదుపు చేయాలి ?

ఫ్రిజ్ కొరకు మీరిప్పుడు చేసే ఆదావల్ల భవిష్యత్తులో మీకెంతగానో ఆదా అవుతుంది. ధరలు తగ్గినప్పుడు మీరు ఫ్రిజ్‌లో నిల్వలు పెంచుకోవచ్చును. బజారుకు పలుమార్లు వెళ్ళే పని వుండదు. మిగిలిపోయిన పదార్థాలనన్నిటిని మీరిప్పుడు పారవేస్తారుకదా. అప్పుడైతే దాచుకోవచ్చును. డాక్టరు ఖర్చుల్లో కూడా మీకు ఆదా కనపడుతుంది. ఎందుకంటే ఆహార పదార్థాలను ఫ్రిజ్ కలుషితం కానీయదు.

అయితే ఏ (జ్ కొనాలి ?

మేం మీకు కొన్ని సూచనలిస్తున్నాం. వోల్టేజిలో మార్పులకుకంప్రెసర్ తట్టుకోగలగాలి. అలా తట్టుకోగలిగింది ఆల్విన్ - హిటాచీ వారు రూపొందించిన కంప్రెసర్. అది 170 - 250 వోల్టుల మధ్య పనిచేస్తుంది. వోల్టేజి స్టెబిలైజర్ కొనడంనుండి మీరు ఆదా చేయగలుగుతారు.

ఆల్విన్ వారి విశిష్టమైన రోల్‌బాండ్ ఫ్రిజర్‌కు ఐస్ ను తయారు చేసేందుకు అతి తక్కువ సమయం పడుతుంది. ఆటో డీఫ్రాస్ట్ వల్ల డీఫ్రాస్టింగు అతి సులభము మరియు శుభ్రముగా చేయబడుతుంది. ఇంకా మర్చిపోకూడని విషయం ఒకటుంది. ఆల్విన్ ఒక్కటే 7 సంవత్సరాల గ్యారంటీని ఇస్తుంది. గ్యారంటీ అంటే మా మీద మీకున్న నమ్మకం మరింత పెంపొందించడమే.



H ఆల్విన్

2000 ఎస్ ఎల్ రిఫ్రిజిరేటర్లు



హిటాచి వారి నుండి లైసెన్సు పొందబడినది

అన్ని సమయాలకు ఆల్విన్

MAA(S) ALN 18 85

సీరియల్

నీడలు-నిజాలు

విన్నకోట సుశీలాదేవి

జరిగిన కథ –6 : రవికి ఏక్సిడెంట్ వల్ల కంటి చూపు పోయింది ఆపరేషన్ చేయగానే చూపు వచ్చింది అందరికి చెప్పలేని ఆనందమయింది. రవి యూనివర్సిటీ మిత్రులు వచ్చి అతనిని యూనియన్ ప్రెసిడెంట్‌గా పోటి చేయమని బలవంతం చేస్తారు రవి అంగికరిస్తాడు. తను సునీతను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నట్లు తల్లితో చెపుతాడు. ఈ విషయం శారదను ఎంత కృంగదిస్తుందో అని లక్ష్మిదేవి బాధపడుతుంది. శారద తండ్రి దగ్గరికి తిరిగి వచ్చేసింది. సునీత గోపాల్‌తో కూడా స్నేహం చేస్తోందని తెలుసుకున్న రవి ఆవేదన చెందుతాడు.

(గత సంచిక తరువాయి)

వెంకట్రామయ్య ఇల్లు కళకళలాడి పోతోంది దానిక్కారణం – ఆరోజు శారదని చూసుకోవడానికి పెళ్ళివారు వస్తున్నారు పెళ్ళికొడుకుది అవూరే! పేరు చంద్రయ్య! వ్యవసాయం చేస్తున్నాడు పొడవుగా – పొడవుకు తగ్గ లావుతో – ఆరోగ్యంతో అందంగా వుండే చంద్రయ్య వెంకట్రామయ్యని ఆకర్షించాడు!

తనే వెళ్ళి శారదని పెళ్ళి చేసుకోమని కోరాడు. చంద్రయ్య వెంటనే అంగికరించాడు శారదంటే అతడికి చాలా అబిమానం! ఈ పెళ్ళి చూపులు పేరుకు మాత్రమే!

ఏకంగా తాంబూలాలు పుచ్చుకుని – ముహుర్తాలు పెట్టుకోడానికి ఏర్పాట్లు చేస్తున్నాడు వెంకట్రామయ్య!

సాయంత్రం – నాలుగవుతుండగా – చంద్రయ్య – అతని తల్లిదండ్రులు – చెల్లెలు వచ్చారు

వెంకట్రామయ్య వాళ్ళని సాదరంగా ఆహ్వానించి కూర్చొబెట్టి లోపలికొచ్చాడు

"అమ్మా! శారదా! వాళ్ళు వచ్చారమ్మా!" శారద మంచం మీద చెంపకు చెయ్యి చేర్చుకుని శూన్యంలోకి చూస్తూ కూర్చుని వుంది

"శారదా! నువ్వింకా ఇలాగే కూర్చున్నావా! తొందరగా తయారవు తల్లీ!" అన్నాడాయన

శారద తలెత్తింది.

'నాన్నా! నేను చెప్పిన విషయం ఏం చేశావ్" అంది

ముందు నువ్వొచ్చి ఒక్కసారి కనబడి వెళ్ళమ్మా!"

'నన్ను రోజూ చూస్తూనే వున్నారుగా! ఇంక కొత్తగా చూసేదేముంది నేను చెప్పింది ఆలోచించు నాన్నా!'

'అబ్బాయితో ఇప్పుడు మాట్లాడాలంటే ఎలా కుదురుతుందమ్మా?" అన్నాడాయన!

'అంతా అయ్యాక ఇక మాట్లాడేందుకు ఏముందీ నాన్నా!ఇప్పుడే అన్ని విషయాలు మాట్లాడుకోవడం మంచిది'

"ఎలాగ తల్లీ" సాలోచనగా అన్నాడు

'నువ్వే ఏదో విధంగా అతనికి చెప్పి లోపలికి తీసుకురా నాన్నా! నేనతనితో మాట్లాడుకుండా ఈ పెళ్ళికి ఒప్పుకోలేను నాన్నా!'

కూతురి పట్టుదలకు ఆయనకు విసుగు కలిగింది కానీ చేసేదేముంది! చంద్రాన్ని ఎలాగో ఒప్పించి లోపలికి తీసుకురావాలని హాల్లోకి వచ్చాడాయన.

వంటావిడ ఫలహారాలందిస్తోంది అందరూ టిఫిన్లు తినడంలో నిమగ్నమయి వున్నారు

వెంకట్రామయ్య – చంద్రయ్య ప్రక్కకు వెళ్ళి – "చంద్రం" అని పిలిచాడు మెల్లగా

తింటున్న వాడల్లా తలెత్తి ఆయన వేపు చూశాడు చంద్రయ్య

'ఒక్కసారి ఇలా వస్తావా!"

చంద్రయ్య ప్లేటు టేబిల్ మీద పెట్టి – లేచి ఆయన వెనకే వచ్చాడు

"చంద్రం! శారద నీతో మాట్లాడాలంటోంది ఒక్క అయిదు నిముషాలు వెళ్ళి మాట్లాడిరా బాబూ ఈ లోపు నేను మిగతా ఏర్పాట్లు చేస్తుంటాను" అన్నాడాయన

చంద్రం "అలాగేనండీ" అంటూ లోపలి గదిలోకి వచ్చాడు

శారద చంద్రయ్యని చూసి లేచి నిలబడి 'కూర్చొండి" అంటూ కుర్చి చూపింది చంద్రయ్య కూర్చున్నాడు

"మీరూ కూర్చొండి."

శారద మంచం మీద కూర్చుంది సంభాషణ ఎలా మొదలు పెట్టాలో తెలీలేదు

శారద అవస్థ గమనించిన చంద్రయ్య చిన్నగా నవ్వుతూ "ఏదో మాట్లాడాలన్నారుట!" అనడిగాడు

శారద తటపటాయించింది

"చెప్పండి "

శారద ధైర్యం తెచ్చుకుంది

'మీరు నన్ను ఇష్టపడే పెళ్ళి చేసుకుంటున్నారా?" అనడిగింది

"అదేం ప్రశ్న! ఇష్టం లేకపోతే ఎందుకు చేసుకుంటాను? నేనేం చిన్నపిల్లాడిని కాదుగా! అయినా మీరెందుకిలా అడుగుతున్నారో అర్థం కాకుండా వుంది!"

"ఎందుకంటె . నేను అందంగా వుండను కదా "

చంద్రయ్య నవ్వేశాడు

'అదా మీ అనుమానం! శారదా! ఒక విషయం చెప్పనా! అందం మనిషిలో వుండదు. చూసె వాడి కళ్ళల్లో వుంటుంది మీరు నా కంటికి చాలా అందంగా వున్నారు అంతేకాదు! భగవంతుడి సృష్టిలో అందవిహీనత అనేది లేదు. ప్రతి మనిషిలోనూ ఏదో ఒక అందాన్ని, అమరుస్తాడు దేవుడు మట్టిలోని మాణిక్యంలా అది తళుక్కు మంటుంది ఆ సౌందర్యాన్ని గమనించిన వ్యక్తే రసహృదయుడు. మీలో ఎంత అందం వుందో మీకు తెలీదు. పైకి మీ ముఖం నల్లని మచ్చలతో అసహ్యంగా కనబడవచ్చు కానీ నాకు ఆ మచ్చలు కనబడటం లేదు ఆ మచ్చల వెనక నల్లని చేపల్లా తళుక్కుమనే మీ కళ్ళు. పగడాలు కుప్ప పోసినట్లున్న ఆ చిన్న ఎర్రటి పెదవులు – నాకు కనిపిస్తున్నాయి. అవే నన్ను వూరిస్తున్నాయి ఇలా అంటున్నందుకు కోపగించుకోకండి? మీరు అడిగారు కాబట్టి చెప్పాలిసి వచ్చింది. అయినా కాబోయే భార్య అందాన్ని వర్ణించడం తప్పు కాదు గదా" చంద్రం నవ్వాడు

శారద సిగ్గుపడింది ఎందుకో విపరీతమైన ఆనందం కూడా కలిగింది. బహుశ సౌజన్యం మూర్తీభవించిన చంద్రయ్య భర్త కాబోతున్నందుకేమో?

శారద తలెత్తి అతడి వేపు చూసింది తెల్లని గ్లాస్కో పంచె – సిల్కు చొక్కాలో హుందాగా వున్నాడు తను నిజంగా ఇతడి ముందు తీసికట్టే.

"మీరు నా మీది జాలితో పెళ్ళి చేసుకుంటున్నారేమో అనుకుంటున్నాను అటువంటి జాలి – సానుభూతిని నేను భరించలేను '

చంద్రయ్య నవ్వాడు! 'జాలి కలిగితే మాటల్లో చూపాలి గానీ, ఎవరైనా పెళ్ళి చేసుకుంటారా? ఇంకో విషయం మీ డబ్బుని చూసి కూడా చేసుకోవడం లేదు. డబ్బుకి అమ్ముడు పోవడానికి నేనేమీ పశువుని కాను సంస్కారమున్న మనిషిని, ఆ దేవుడి దయవల్ల నాకు కొద్దో గొప్పో ఆస్తి వుంది. ఆ పైన కష్టపడి పని చేయడానికి కావలసిన కండ బలం వుంది ఇంక నాకేం తక్కువ ఇక మీరు

నాకు భార్య అయితే నా అంత అదృష్టవంతుడు మరొకడు వుండడు అన్నాడు గర్వంగా

శారద మనస్సు మబ్బు విడిన ఆకాశమైంది అతని మాటలు పూలజల్లులా కురిసి మనస్సుని గిలిగింతలు పెట్టాయి అతడిది కాదు అదృష్టం తనది ముళ్లబాట అవుతుందనుకున్న తన జీవితం నందనవనం కాబోతోంది శారద హాయిగా వూపిరి పీల్చుకుంది తన మాటలకు చంద్రయ్య ఎవన్నా నొచ్చుకున్నాడేమో అని సందేహం కలిగింది

చూడండి' నా మనసులో వుండే ఆరాటం కొద్దీ అడిగాను' మీరేం అనుకోకండి' నేనున్న పరిస్థితిని బట్టి అలా అడగాల్సి వచ్చింది

అబ్బే' నేనేమీ అనుకోలేదండీ' మనసులో సంశయాలు వుంచుకుని బాధపడే కన్నా ఇలా అడగడమే మంచిది' ముఖ్యంగా పెళ్లి విషయంలో మొహమాటాలుండకూడదు' అప్పుడే వైవాహిక జీవితం ఆనందప్రదమవుతుంది

శారద అతని మంచితనాన్ని మరోసారి మనసులో మెచ్చుకుంది

మీ అనుమానాలు తీరినట్లేనా' అన్నాడు శారద వేపు చూస్తూ

శారద నవ్వింది'

ఆ' తీరాయి

చంద్రం లేచాడు

శారదా' ఇప్పుడు నాకెంత ఆనందంగా వుందో తెలుసా' వివాహానికి వధూవరులందరూ ఇలా పరస్పరం అభిప్రాయం తెలుపుకోవడం చాలా మంచిది మన అనుమానాలు తీరాయి' మనసులు తేలికపడ్డాయి' నా జీవితంలో ఈ క్షణాలు మరుపురానివి అన్నాడు

శారద మనస్సు ఝల్లుమన్నట్లయింది ప్రేమించడం కంటె ప్రేమింపబడటం చాలా గొప్ప విషయం అంటారు ఆ ప్రేమ లోని మాధుర్యాన్ని తనివితీరా అనుభవించబోతోంది'

నేను అదృష్టవంతురాలిని అప్రయత్నంగా పైకి అనేసింది శారద

చంద్రయ్య నవ్వాడు

ఉం ను' మళ్లీ పెళ్లి రోజున కలుద్దాం' అని బయటకు వచ్చాడు



ముహూర్తం వుంది సమయం తక్కువని వెంకట్రామయ్య సంశయించినా – చంద్రయ్య ఆ ముహూర్తాన్ని ఖాయం చెయ్యమన్నాడు

ఆ ముహూర్తమే స్థిరపరుచుకుని శుభలేఖలు వ్రాసుకున్నారు

వెంకట్రామయ్య ఆ రాత్రి భోజనం చెయ్యలేదు శారద ఆశ్చర్యపోయింది

ఎందుకని నాన్నా

ఇంకెందుకమ్మా భోజనం నా కడుపు నిండిపోయింది చంద్రం లాటి అల్లుడు దొరుకుతాడని నేను కలలో కూడా అనుకోలేదమ్మా! చంద్రం రవిలాటి వాడు కాదమ్మా! చంద్రం మనస్సు బంగారం! నా తల్లి సుఖపడుతుంది ఇప్పుడు నాకెంత సంతోషంగా వుందో తెలుసా! నీ పెళ్ళి ఆ రవి పెళ్ళి కంటి ముందు జరుగుతోంది! ఇంకేం కావాలి నాకు

గ్లాసుడు మంచి నీళ్ళు త్రాగాడు ఆరు బయట మంచం వేసుకుని పడుకున్నాడు

శారదకి అన్నం తినబుద్ధి కాలేదు కిటికీ దగ్గర కూర్చుని బయటకు చూడసాగింది

తూర్పు కొంత ఒడిలో నుండి లేచి బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటున్నాడు చంద్రుడు నక్షత్రాలు చంద్రుడి కోసం గబగబా ముస్తాబు చేసుకుని మెల్ల మెల్లగా – ఆకాశవీదిలోకి చేరుకుంటున్నాయి

ఆ చంద్రుడిని చూస్తోంటే – శారదకి చంద్రయ్య గుర్తుకు వచ్చాడు

చంద్రయ్యది కూడా చల్లటి మనస్సు అతడి చల్లని నీడలో తన జీవితం హాయిగా సాగిపోతుంది

తను కూడా గతాన్ని మర్చిపోవాలి! తననికోరి చేసుకొంటున్న చంద్రాన్ని అన్ని విదాలా సుఖపెట్టడానికి ప్రయత్నించాలి ఆ ప్రయత్నంలో తను తప్పకుండా నెగ్గుతుంది! తనకా నమ్మకం వుంది!

* * * * *

అమ్మా! శారదా! టెలిగ్రాం వచ్చిందమ్మా! ఏమిటో చూడు! వెంకట్రామయ్య బిగ్గరగా అరిచాడు

టెలిగ్రాం మాట వినగానే శారద లోపలి నుండి పరిగెట్టుకు వచ్చింది


తండ్రి చేతిలోని కాగితాన్ని తీసుకుని గబగబా చదివింది! శారద ఖిన్నురాలవడం చూసి –

ఏమిటమ్మా! ఎవరిచ్చారు? అనడిగాడు వెంకట్రామయ్య ఆరాటంగా

శారద క్షణం ఆగి మెల్లగా చెప్పింది

నాన్నా! బావకి ఏక్సిడెంటయిందట

వెంకట్రామయ్య తెల్లబోయాడు



శారద మౌనంగా నిలబడిపోయింది ఇదివరకులా ఆమెకు దుఃఖం రావటం లేదు బావ మీద జాలి వేస్తోంది

శారద మనస్సులో ఆనాడు హాస్పిటల్లో డాక్టరు అన్న మాటలు మెదిలాయి

శారద హఠాత్తుగా అంది

నాన్నా! నేను వెళ్ళి అత్తయ్యను ఒక్కసారి చూసొస్తాను

ఆ మాట వినగా వెంకట్రామయ్యకి క్షణకాలం మతిపోయినట్లయింది శారద వెపు వెర్రిగా చూస్తూ –

ఏమిటమ్మా! నువ్వనేది? అన్నాడు

నేను హైద్రాబాద్ వెళ్ళాలి అంది వెంకట్రామయ్యకు కోపం వచ్చింది

శారదా! నీకు బుద్ధుందా లేదా? నాలుగురోజుల్లో పెళ్ళి పెట్టుకుని అక్కడకు వెడతావా?

నాన్నా! వెంటనే వచ్చేస్తాను! అక్కడ వుండను ఒక్కసారి వాళ్ళను చూసొస్తాను బావకి ఏక్సిడెంట్ ఎలా జరిగిందో! బావ ఎలా వున్నాడో! ఒక్కసారి చూడాలని వుంది నన్ను పంపించు నాన్నా బ్రతిమిలాడింది శారద

శారదా! నువ్వెళ్ళడం నాకు ఇష్టంలేదు అన్నాడు ఇంకా ఆయనకు కోపం తగ్గలేదు! శారద మాటలు చిరాకుని కలిగిస్తున్నాయి! కాని గట్టిగా కాదని చెప్పలేకపోతున్నాడు

నాన్నా! వెంటనే వచ్చేస్తాను రాకపోతే అప్పుడు అను నాకు మాత్రం తెలీదా? బ్రతిమిలాడసాగింది

వెంకట్రామయ్యకి ఏం చెప్పాలో తోచలేదు గట్టిగా కాదంటే శారద బాదపడుతుందేమో! కానీ శారదని పంపించడం కూడా ఇష్టంలేదు శారద అక్కడికి వెళ్ళి రవిని చూస్తే ఇక ఈ ప్రపంచమే మర్చిపోతుంది శారదకి రవి అంటే ప్రాణం! అతడు కష్టంలో వుంటే చూస్తూ వూరుకోలేదు అతడిని వదిలి రాలేదు అప్పుడు తనేం చెయ్యాలి అయినా ఈ టెలిగ్రాం ఇప్పుడే రావాలా! ఏమిటో అంతా గొడవగా వుంది

ఆయన చిరాకు పడిపోతున్నాడు

శారదా! నీ పట్టుదలనిదేగాని ఎదుటి వాళ్ళ మాటలు విన్పించుకోవు చిరాకుని అణచుకుంటూ అన్నాడు!

శారద నవ్వింది

నాన్నా! నీ బయమేమిటో నాకు తెలుసు కానీ నేనెప్పుడూ తెలివితక్కువగా ప్రవర్తించను! నాకు రైలుకు టైమవుతోంది అని లోపలకు వెళ్ళింది

వెంకట్రామయ్య రైలు కదిలే వరకూ శారదకి వెంటనే వచ్చెయ్యమని చెప్తూనే వున్నాడు తండ్రి చాదస్తానికి నవ్వుకుంటూ అలాగే నని శారద మాటిస్తూనే వుంది

రైలు కనుమరుగయ్యేంత వరకూ వుండి – వెంకట్రామయ్య ఇంటికి తిరుగుముఖం పట్టాడు! ఆయన మనస్సు భారంగా వుంది శారద తిరిగి వస్తుందనిపించటం లేదాయనకు

శారద రవిని చూడగానే మారిపోతుంది అది నిజం ఇప్పుడు తను పెళ్ళి పనులు చెయ్యాలా! వద్దా? అయినా లక్ష్మికి బుద్ధి లేదు అక్కడేం జరిగినా ముందు తనకు కబురు చేస్తుంది వాళ్ళ అవసరం తీరేవరకూ సేవ చేయించుకోవడం ఆ తర్వాత వదిలించి కొట్టడం వాళ్ళకు అలవాటు!

వాళ్ళ స్వబావం తెలిసుండి శారద అక్కడి నుండి కబురు రాగానే పరిగెడుతుంది

చ! చ! మద్యలో తనకొచ్చింది బాద ఎవ్వరికి ఏం చెప్పలేకుండా వున్నాడు, శారద రాకపోతే వూళ్ళోవాళ్ళ ముందు తను తలెత్తుకోలేడు! తనకిక ఆత్మహత్యే శరణ్యం అనుకుంటూ నిరాశగా దిగులుగా నడుస్తున్నాడు!

* * * * *

శారద ఆటో దిగి లోపలికొచ్చింది వరండాలో పని కుర్రాడు కూర్చుని వున్నాడు!

శారదని చూసి లేచి నిలబడ్డాడు శారద తన చేతిలోని సూట్‌కేస్ వాడికిచ్చింది!

అత్తయ్యేదిరా? అనడిగింది

ఆ గదిలో పడుకున్నారమ్మా!

బావ ఎక్కడున్నాడు?

మేడ మీద వున్నారమ్మా!

అత్తయ్య నిద్రపోతోందా?

అవునండి! ఎవరో వస్తే ఇప్పటి వరకూ మాట్లాడారు ఇప్పుడే పడుకున్నారు!

శారద మేడ మీదికి వెళ్ళింది రవి గది ముందు నిలబడి దగ్గరగా వేసి వున్న తలుపుల్ని మెల్లగా తీసింది తలుపులు తెరుచుకున్నాయి

శారద లో పలకు వచ్చింది రవి శారద అడుగుల చప్పుడు విని –

శారదా! అని ఎల్చాడు శారద చటుక్కున ఆగింది

శారదా! ఆగిపోయ వేం రా అన్నాడు శారద దగ్గరగా వెళ్ళింది

శారదా! వచ్చావా? నీ కోసమే ఎదురు చూస్తున్నా! అన్నాడు రవి సంతోషంగా

ఎందుకు బావా! సేవ చెయ్యడానికా? నవ్వింది శారద రవి దెబ్బతిన్నట్లయ్యాడు

శారదా

బావా! నీ సునీత – నీ స్నేహితురాలు రాలేదా నీకు సేవ చెయ్యడానికి! వ్యంగ్యంగా అంది!

రవి మాట్లాడలేదు

నీకు సేవ చెయ్యడానికి నేను – నీతో సినిమాలకు షికార్లకు సునీత ఈ పద్ధతి చాలా బాగుంది బావా

శారదా! నన్ను క్షమించు! నీకు చాలా ద్రోహం చేశాను

శారద బిగ్గరగా నవ్వింది

బావా! నువ్వీ మధ్య నాటకాల్లో వేషాలు కూడా వేస్తున్నావా ఏమిటి? డైలాగులు బాగా చెప్తున్నావ్

శారద ఇలా మాట్లాడుతున్నందుకు రవి ఆశ్చర్యపోతున్నాడు

శారదా! ఈసారి నిజంగా నా కళ్ళు తెరుచుకున్నాయి ఇక మళ్ళా ఎన్నడూ గ్రుడ్డివాడినవను అన్నాడు

శారద రవి వేపు పరిశీలనగా చూసింది తలకి – కళ్ళకు కట్లు, నలిగిన బట్టలు చిందరవందరగా ముఖం మీద పడుతున్న జుట్టు – నీరసించిన శరీరం చాలా దయనీయంగా వుంది రవి స్థితి!

శారద హృదయం ద్రవించసాగింది కానీ కరగబోతున్న గుండెను గట్టి చేసుకుంది ధైర్యం కూడగట్టుకుంది!

శారదా! నన్ను అర్థం చేసుకోవూ! రవి వేడుకున్నాడు

శారద చిన్నగా నిట్టూరుస్తూ – లాభం లేదు బావా! సమయం మించిపోయింది అంది

శారదా

"అవును బావా! నేనిప్పుడు నీకు సేవ చెయ్యడానికి రాలేదు అత్తయ్యని ఒకసారి చూసి వెళ్ళడానికి వచ్చాను అంది

కానీ శారదా నేను శాశ్వతంగా గ్రుడ్డివాడినయిపోయాను దుఃఖంతో రవి గొంతు పూడుకుపోయింది

ఆ మాటతో శారద గుండె అదిరింది ఆనాడు డాక్టరు చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి అయితే బావకిక కళ్ళు రావేమో? దుఃఖం వుబికి రాబోయింది! కానీ శారద బలవంతాన అణచుకుంది!

కొద్ది క్షణాల తర్వాత నిర్లిప్తంగా అంది ఏం చేస్తాం బావా! ఎవరి కర్మ వారిది!

రవి ముఖం నల్లబడింది

అంతేనా శారదా బాధగా అన్నాడు

బావా! నువ్వంటే నాకెంత ప్రేమ వుందో నీకు తెలీదు మొదటిసారిగా నువ్వు నన్ను తిరస్కరించినప్పుడు జీవితం మీద విరక్తి కలిగి చావాలనుకున్నాను కానీ నాన్న కోసం ఆ ప్రయత్నం విరమించాను నేను కొద్దికొద్దిగా పాత జ్ఞాపకాలను మరిచిపోతున్న సమయంలో – నీకు యాక్సిడెంటయిందన్న వుత్తరం వచ్చింది వెంటనే బయలుదేరి నీ దగ్గరకు వచ్చాను నీ స్థితి చూశాక నీ మీది కోపం పూర్తిగా పోయింది మబ్బు విడిన చందమామలా నీ మీది ప్రేమ తిరిగి మొలకెత్తింది నీకెంతో అనురాగంతో సేవ చేశాను నీ కళ్ళు రాకపోతే నావి తీసి నీకు ఇద్దామనుకున్నాను నువ్వు కూడా నీ అవసరం కొద్దీ ప్రేమ వున్నట్లు నటించావు తర్వాత నీకు కళ్ళు వచ్చాయి నా అవసరం తీరింది ఇక నన్ను వీదిలోకి విసిరి పారేశావు కానీ కోపం రాలేదు జీవితం మీద విరక్తి కలగలేదు అంత వరకూ నా కళ్ళకు కమ్మిన పొరలు విడిపోయినట్లనిపించింది జీవితాన్ని గూర్చిన నిజమైన విలువలు అప్పుడే తెలుసుకున్నాను! గతాన్ని మరచి క్రొత్త జీవితాన్ని ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నాను

శారదా నా కోసం ఈ ఒక్కసారికి నీ నిర్ణయాన్ని మార్చుకోవా? రవి ప్రార్థించాడు

శారద నవ్వింది

బావా! ఒక విచిత్రం చూశావా! నువ్వు గ్రుడ్డి వాడివైతే తప్ప ఈ అనాకారి శారద గుర్తుకు రావడం లేదు ఎందుకనో సుమా

శారదా! నీకు దణ్ణం పెడతాను నన్ను మాటల్తో వాంసించకు శారదా నాకు నవ్వంటే చాలా ఇష్టం కానీ శారదా! నా మన స్సేమిటో నాకే అర్థం కావడం లేదు కళ్ళు రాగానే నేనెందుకలా ప్రవర్తిస్తున్నానో నాకే తెలీకుండా వుంది నేనేం చెయ్యను? శారదా! నాకేది కావాలో ఇప్పుడర్థం చేసుకున్నాను నాకు కావలసింది అమృతహస్తం! చల్లని నీడ! అది లభ్యమయ్యేది నీ దగ్గరే శారదా నాకు కావలసింది నువ్వే నేనీ ఒంటరితనాన్ని భరించ లేకుండా వున్నాను శారదా నాకు ఆప్యాయతనీ – ఆదరణనీ అందించు నిన్ను దేవతలా పూజించుకుంటాను శారదా! మూర్ఖుడైన ఈ బావని చివరిసారిగా క్షమించు ఇంకెప్పుడూ ఇటువంటి తప్పులు చెయ్యను! బాధగా ఆవేదనగా రవి ఏదేదో మాట్లాడేస్తున్నాడు!

ప్రేమబీజం

–కలువకొలను సదానంద

నీలాల నింగిలో తిరిగే జాబిల్లి
నింగికేమిస్తుంది ఓలి?
బ్రతుకులో వెన్నెలై కరిగే మగనాలి
వరకట్న మెందు కివ్వాలి?

పతికి ప్రేమామృతము పంచితే చాలదా?
పాపలకు తల్లియై పెంచితే చాలదా?
ఇంటిలో దీపమై వెలిగేటి ఇల్లాలి
కంట నీరొలికించు కట్నాలు ఇంకేల?

మగవాడి నీడయే మగువ కానందం
మగువ తోడుంటేనె మగవాడి కందం,
సుఖదుఃఖములు రెండు చెరిసగము పంచుకొని
సాగు దాంపత్య మొక జోడెడ్ల బండి!

బ్రతుకు బంగరునేల, పెండ్లి తొలకరి జల్లు
రేపు పండే పంట కిపుడు గింజలు చల్లు!
ప్రేమ బీజాలతో పసిడి పండేను
కట్నాలు బ్రతుకులో కలుపు నింపేను!

నీడలు – నిజాలు

[illegible]
చలనాన్ని కలిగించటం లేదు రవి రెండవసారి తిరస్కరించిన నాడే అతడిపై నున్న ప్రేమ ఆవిరై పోయింది! ఈనాడు సాటి మనిషిగా అతడిపై సానుభూతి వుంది గ్రుడ్డివాడనే జాలి వుంది! అంతే!

'శారదా! నా ప్రేమ నీ కింకా అర్థం కాలేదా?" దీనంగా అడిగాడు రవి

'బావా! నువ్వు సునీతని కూడా చాలా గాఢంగా ప్రేమించావు అవునా?

'ప్లీజ్! శారదా! సునీత పేరెత్తకు! అది నీ కాలిగోటికి కూడా పోలదు! నేనప్పుడు కళ్ళుండి గుడ్డివాడినయ్యాను దేవత లాంటి నిన్ను దూరం చేసుకున్నాను!"

"ఎందుకు బావా! నిన్ను నువ్వు మోసం చేసుకుంటావ్! నీకు మళ్ళా కళ్ళు వస్తే సునీతే దేవత అవుతుంది! బావా! నువ్వసలు ఎవ్వర్ని ప్రేమించ లేదు నీలాంటి వాడు ఎవ్వర్ని ప్రేమించ లేడు నువ్వు అవసరానికి మనుషుల్ని వాడుకుని ఆ తర్వాత వాళ్ళని వీధిలోకి పారవేసే స్వార్థపరుడివి!

'శారదా! ప్లీజ్! ఈ ఒక్క అవకాశం ఇచ్చి చూడు! నేను ఎంత నిజాయితీ పరుడినో నిరూపించుకుంటాను! శారదా! ఈ సారితో నాకు పూర్తి జ్ఞానోదయమైంది! మనుషుల స్వభావాలు పూర్తిగా తెలిశాయి! సునీతకు కావలసింది నేను కాదు! నా డబ్బు, నా బాహ్యారూపం ఆమెది ప్రేమ కాదు మోహం! ఆమె ప్రస్తుత ప్రియుడెవరో తెలుసా గోపాల్‌గాడు! నా స్నేహితులు కూడా ఇప్పుడు వాడి చుట్టూ చేరి భజన చేస్తున్నారు! సునీత కోసం, స్నేహితుల కోసం గోపాల్‌తో విరోధం పెట్టుకుని– దెబ్బలు తిని గ్రుడ్డివాడి నయ్యాను! నేను మంచంలో పడగానే నా స్నేహితులు– సునీత మారిపోయారు! శారదా! వాళ్ళు నన్ను మోసగించినందుకు బాధగా లేదు! ఒక విధంగా వాళ్ళు నాకు ఉపకారమే చేశారు! నా మనస్సుకున్న కళ్ళని తెరిపించారు! నా శారదని నా రత్నాన్ని నాకు [illegible]

[illegible] నాకు [illegible]

శారద చిన్నగా నిట్టూర్చింది!

'కానీ! బావా! నేను మళ్ళా పొరపాటు చెయ్యదలుచుకో లేదు!

శారదా!'

అవును బావా! నా పెళ్ళి స్థిరపడింది! బుధవారం రాత్రి తొమ్మిది గంటలకు ముహూర్తం! నేను చేసుకోబోయే చంద్రం నన్ను మనస్ఫూర్తిగా ఇష్టపడ్డవాడు అతను అమృత హృదయుడు ఇంకో విషయం– అతడు గ్రుడ్డివాడు కాదు ఈ విషయం చెప్పి అత్తయ్య ఆశీర్వాదం పొందాలని వచ్చాను!" అంది

రవి మాట్లాడ లేదు అతడు మబ్బు కమ్మిన సూర్యుడిలా అయిపోయాడు! అతడి కళ్ళ నుండి నీళ్ళు ధారాపాతంగా జారి ప్రక్క మీద పడి ఇంకిపోతున్నాయి!

ఆ స్థితిలో రవిని చూడగానే శారద మనస్సు ద్రవించి పోయింది అంతవరకూ అతికష్టం మీద అణచుకున్న దుఃఖం, జాలి ఒక్కసారి పైకి ఉబికాయి రవి మంచం దగ్గరగా వెళ్ళి– అతడి చేతిని పట్టుకుంది

'బావా! విచారించకు! మన మందరం ఆ దేవుడి చేతిలోని కీలు బొమ్మలం! మనకు రాసి పెట్టి వుంది ఇంతే! ఏం చేస్తాం!

శారద కొంగుతో అతడి కన్నీటిని మెల్లగా తుడిచింది రవి శారద చేతిని తన గుండెలపైకి చేర్చుకున్నాడు.

శారదా! అమ్మ ఎప్పుడూ అంటుండేది! రవీ! కాస్సేపన్నా ఇంట్లో విశ్రాంతిగా వుండరా!' అని! ఇక ఇప్పుడు చూశావా! ఎంత విశ్రాంతో! ఈ గ్రుడ్డివాడికి నిముషాలు, గంటలు, రోజులూ– రాత్రి పగలూ అన్నీ ఒక్కటే! అంతా చీకటి దట్టమైన చీకటి! మంచం నుండి దిగలేను! జీవితమంతా ఒకరి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి వుండాల్సిందే కదా!

క్షణం ఆగి అన్నాడు

"శారదా! ప్రతి మనిషి జీవితానికి ఏదో ఒక లక్ష్యం వుంటుంది ఒకప్పుడు నా జీవితానికి లక్ష్యం వుండేది! జీవితంలో ఏవేవో సాధించాలనుకున్నాను. ఈ అపురూపమైన మానవ జీవితాన్ని అందంగా– ఆనందంగా మలుచుకోవాలనుకున్నాను ఎంతో గొప్పవాడిగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలనుకున్నాను! కానీ భగవంతుడు నా జీవితాన్ని గొడ్డలితో మొదలంటా నరికేశాడు ఇప్పుడు నా జీవితానికి లక్ష్యం ఏమిటో తెలుసా! చావు కోసం ఎదురు చూడటం ఇటువంటి స్థితి శత్రువులకు కూడా రాకూడదు

శారదా! నా వలన నీకు చాలా అన్యాయం జరిగింది ఇకనైనా నీ జీవితం హాయిగా సాగాలి! నువ్వు పిల్లా పాపలతో నూరేళ్ళూ వర్ధిల్లు శారదా! నన్నిక మర్చిపోతావా! ఈ శూన్య గృహంలో – గాఢాంధకారంలో– ఒంటరిగా ఈ మంచం మీద పడుకుని మృత్యువు పిలుపు కోసం ఎదురు చూసే ఈ గ్రుడ్డి బావ ఎప్పుడైనా గుర్తుకు వస్తే ఒక కన్నీటి బొట్టు విడువు ఈ మూర్ఖుడికి– నిర్భాగ్యుడికి అది చాలు శారదా!

అని రవి అటుప్రక్కకు మెల్లగా ఒత్తిగిల్లి పడుకున్నాడు

శారద రవి వైపే చూస్తూ నిలబడింది రవి గుండెలు పగిలేలా ఏడుస్తున్న సూచనగా రవి శరీరం ఎగిరెగిరి పడుతోంది

శారద జాలిగా చూసింది!

తనకేది కావాలో తెలుసుకోలేక– వచ్చిన అవకాశాల్ని జారవిడుచుకుని– గుడ్డివాడై– ఒంటరిగా ఏడుస్తూ పడుకున్న రవిని చూస్తుంటే– శారద హృదయం వెయ్యి చెక్కలవుతోంది!

కానీ–- చేసేదేమి లేకపోవడంతో– గుండెలు చిక్కబట్టుకుని– నిట్టూరుస్తూ వెనుదిరిగింది

(అయిపోయింది)

రిటైరయిన జేబుదొంగ!

లండన్‌లో కల్లా సుప్రసిద్ధి చెందిన రోజిజోన్స్ అనే ఆవిడ జేబు దొంగతనాలలో కొత్త కొత్త ప్రయోగాలు చేసి తన జీవిత కాలంలో సుమారు 20 సంవత్సరాలు జైల్లో గడిపిందట ఆమెకు యిపుడు 75 ఏళ్ళట జీవితంలో హస్త లాఘవంతో తాను చాలా ఘన కార్యాలు చేశానని చెప్తూ ఆమె యిహ తను రిటైరవు తున్నట్టు ప్రకటించి. శరీరమూ, చేతి వేళ్ళూ చురుకుదనాన్ని పోగొట్టు కున్నాయి అన్నదట

అమెరికాలో హత్యలు!

యు. ఎస్ ఎ లో రాన్రానూ మనిషిని మనిషి చంపుకోడం చాలా ఎక్కువై పోతోందట ఇప్పటి లెక్కల ప్రకారం ప్రతి 23 నిముషాలకు ఎక్కడో ఒకచోట ఎవడో ఒకడు ఎవడో ఒకణ్ని చంపేస్తున్నారట మామూలు జీవితాలు గడిపేవారు కూడా తమ యిళ్ళలో తుపాకులు పెట్టుకుంటున్నారట సుమారు 50 మిలియను తుపాకులు లైసెన్సులు లేనివి ఆ దేశపు పౌరుల వద్ద వుండి వుండచ్చని అంచనా అట ఈ చంపుకోడాలు ఇలా ఎక్కువైతే యిహ దేశ చరిత్ర ఏమవుతుందోనని చరిత్ర రాయ తలచిన వారు గగ్గోలెత్తి పోతున్నారట

గుర్తు తెలియని యువతి శవం!

మదనపల్లికి చెందిన బి కొత్తకోట నుంచి హార్స్‌లీ హిల్స్‌కు వెళ్ళే మార్గంలోని జంక్షనులో వో సత్రం ముందు ఒకమ్మాయి నెవరో దారుణంగా చంపేసి పడేశారట. శవం వంటి మీద చీర లేదట. లోపల పరికిణీ, బాడి మాత్రమే వున్నాయట రాయితో తల పగల కొట్టి చంపేసి వుండాలని పోలీసులు నిర్ధారణ చేశారట ఈ అమ్మాయి ఎవరు. ఎందుకు ఎవరు చంపారు అనే విషయాల మీద పోలీసు విచారిస్తోందట

కర్మ చేస్తుంటే తిరిగి వచ్చిన తండ్రి!

కలకత్తాకు చెందిన చందానగర్‌కు చెందిన హరిచరణ్ అధికారి అనే వొహాయన భార్యాపిల్లలతో డిశంబరు ఒకటవ తేది రాత్రి పోట్లాడి, యిల్లు వొదిలి వెళ్ళి పోయాడట తెలవారి రైలుపట్టాల మీద ఛిన్నాభిన్నమై పడివున్న శవాన్నిచూసి ఆ భార్యాపుత్రులు గుండె లవిసేలా విలపించి, అనక కాగల కార్యంలో దిగి స్మశానానికి కొడుకులు వెళ్ళారట. అక్కడా శవానికి శ్రార్ధకర్మలు చేస్తూంటె హరిచరణ్ అధికారి అక్కడ కొచ్చాడట పోయాడనుకుని కర్మ చేస్తూంటె ఆ తండ్రి గుండ్రాయిలా రావడం చూసి ఆ పిల్లలు ఆశ్చర్య నిశ్చేష్టులయ్యారట

ఫాల్గుణి డైరీ

ఆస్తి రాసివ్వని పెంపుడు తండ్రి హత్య!

మధ్యప్రదేశ్‌కు చెందిన ఎ ఐ డి ఇనస్పెక్టరు ఐ డి గౌతమ్ అనే ఆయనకు పిల్లలు లేక ఈశ్వరదాస్ అనే అతన్ని పెంచు కున్నారట ఆ ఈశ్వరదాసు ఇంటి కుక్కలా పెరిగి దుక్క బలిసి, అనక తనకు ఆస్థి రాసి యివ్వమని ఆ తండ్రిని నిలదీశాడట దాని కాయన "నహి" అని అనేసరికి కసక్కున కత్తితో పొడిచి ఆయన్ను చంపేశాడట

పట్టుబడ్డ కామాంధులు!


హైదరాబాదుకు చెందిన సూర్య ప్రకాశరావు అనే వో డాక్టరుగారు, ఆయన బెస్ట్ ఫ్రెండ్ దేవసహాయం కలసి పూటుగా తాగేసి, మధువయ్యాకి మదవతి కోసం వో స్కూటరేసుకుని బయలు దేరారట వూరంతా తిరిగి చివరికి అరు బయట పడుకున్న వో 50 ఏళ్ళ వృద్ధురాలి మీద విరుచుకు పడ్డారట హడలిపోయిన ఆ వృద్ధురాలు పెడబొబ్బలు పెట్టేసరికి బ్రతికి యుండిన బలుసాకు తినవచ్చు అని పారి పోయారట. వారు పారిపోయినా, వా రొదిలేసిన వారి స్కూటరు వారిని పట్టిచ్చిందట


వ్యక్తి ఊపిరి పీల్చే విధానాన్ని బట్టి మనస్తత్వం అంచనా!

మనం వూపిరి పీల్చే విధానాన్ని బట్టి మన మనస్తత్వం కనిపెట్ట వచ్చునని డార్జిలింగుకు చెందిన డాక్టర్ విమల్ దత్‌గారన్నారట ఈయన గత అయిదేళ్ళుగా వో తొమ్మిది వందల మంది ఆడా మగలను క్షుణ్ణంగా పరీక్షించి, పరిశీలించి ఈ నిర్ణయానికి వచ్చారట గాఢంగానూ, నెమ్మదిగానూ వూపిరి పీల్చే మగవారు అతి సుబ్బర నిబ్బర మైన మనస్తత్వం కలవారని, తొందరగా గమ్మున వూపిరి పీల్చే ఆడవారు హడావుడి మనస్తత్వాన్నే కలిగి వుంటారనీ ఈయనన్నారట గాఢంగాను, నిమ్మదిగానూ వూపిరి పీల్చే మగవారు సెక్సు విషయంలో చాలా సమర్ధులై వుంటారని కూడా ఆయనన్నారట!

వెట్టిచాకిరి భరించలేక హత్య!

ధర్మపురికి చెందిన కంభైనల్లూరు గ్రామంలో లక్ష్మణ గవుండర్ అనే ఒకతను నాలుగేళ్ళ క్రితం అదేవూరుకు చెందిన అత్తాయమ్మాళ్ వద్ద వో రెండు వేలు తీసుకుని వడ్డీ లెక్కలో తన కొడుకు సుబ్రహ్మణ్యాన్ని వెట్టిచాకిరికి వుంచాడట నాలుగేళ్ళయినా తనకు విడుదల లేకపోవడంతో అతను రోజూ ఆమె నడిగేవాడట వడ్డీ డబ్బులూ, అసలూ చేరి ఇరవై వేలయ్యాయి అవిచ్చి నీ దారిన నువ్వు పో అందటావిడ ఒక రాత్రి సుబ్రహ్మణ్యం ఆ పత్రాలు పెట్టే పెట్టి పగలేసి, తన పత్రంతో పాటు మిగిలిన పత్రాలన్నీ కూడా తగలేశాడట ఆ మంటకు, కాగితం కాలిన వాసనకూ అత్తాయమ్మాళ్ లేచి వచ్చి, వీరావేశంతో అతని మీద పడిందట తన వద్ద సిద్ధంగా వున్న కొడవలితో అతను ఆమెను, అడ్డం వచ్చిన ఆమె కోడలు సరస్వతినీ, ఆమె కూతురు 11 ఏళ్ళ అరుళ్‌మొళినీ కూడా నరికి చంపేశాడట □





"ఏమండోయ్ లేవండి అబ్బా, త్వరగ లేవండి" అంటూ కుదుపుతున్న, శ్రీమతి ముఖంలోకి చిరాగ్గా చూస్తూ ఏ. . గాలికో దొడ్డి తలుపులు కదిలిన చప్పుడో లేక, ఏ పిల్లో వంటింట్లో చేసిన చప్పుడుకో భయపడి ఇలా నిద్ర భంగం చేసే భార్య అలవాటును తిట్టుకొంటూ , ఏం లేదు లేవే పిల్లి వచ్చుంటుంది పడుకో, అంటూ అటు వైపు తిరిగాడు రాజీవ్‌కుమార్

"అయ్యో అది కాదండి వీధి కొళాయిలో నీళ్లొస్తున్నాయ్." అంటూ మరోసారి కుదిపింది

అంత వరకూ వున్న నిద్రకాస్తా, ఆ ఒక్క మాటతో తెల్లారి పోయినట్లయ్యింది

"ఆ నిజమా? సరిగ్గా చూసావా?" అంటూ లేచి కూర్చున్నాడు రాజీవ్.

"నిజమండి, పక్కింటి వనజా వాళ్ళు అపుడె వెళ్ళా"రంటూ, బిందెలు నాలుగూ, వున్న రెండు చేతుల్లో సంధించి, త్వరగా రండి అంటూ బయలు దేరింది



ఓ కొళాయి కథ!

అహో ఏమిస్వామి నీ లీల అంటూ అంతవరకూ గోడపై వ్రేలాడుతున్న ఏడు కొండల వాని పటం వైపు చూస్తూ చేతులెత్తి నమస్కరించాడు కొళాయిలో నీళ్ళు కాక రాళ్ళు వస్తాయా? అని ఎవరికైనా సందేహం చాలా తొందరగా రావచ్చును అలా ఆ వీధి కొళాయిలో నీరు రావడం నిజంగా ఆ పూరివింతల్లోని అతి ముఖ్యమైన వింత

ఆ పట్టణానికి ఏడు సంవత్సరాల స్పెషల్ ఆఫీసర్ గారి పాలన నుండి మునిసిపల్ ఎన్నికలు జరిగి చైర్మన్ ఎన్నిక వగైరాలన్నీ దిగ్విజయంగా సాగిన మొదటి నెలలో ఆ వీధి ప్రజలు తమ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించిన వార్డు కౌన్సిలర్ గారి వద్దకు పదిసార్లు తిరిగి అతి కష్టంతో రెండేండ్ల క్రిందట సాధించుకొన్నదే ఆ బుజ్జి కొళాయి

ప్రజలు ఎంతో ఆశతో వేయించుకొన్న ఆ కొళాయి వారి ఆశలను అడియాశలుగా మార్చి ఇక చూస్కోండి నా తడాఖా అంటూ మొరాయించింది అది మూణ్నాళ్ల ముచ్చటగా మారింది

అది ఏ శుభ ముహూర్తంలో సమ్మె ప్రారంభించిందో కానీ ఇంతవరకూ దిగ్విజయంగా సాగుతూ వచ్చింది

అయ్యో మీరేయించిన కొళాయి పద్ధతి ఇలా తగలడింది అంటూ కౌన్సిలర్ గారి వద్దకు పరిగెత్తిన ప్రజలకు ఆయన వారం రోజులుగా కనిపించడం లేదనే విషయం ఆయన శ్రీమతిగారు చిరునవ్వుతో తెలియజేసింది

అదేంటి! భర్త కనిపించడం లేదనే బాధ కించిత్తు కూడా లేకుండా బ్రహ్మాండంగా ముస్తాబై క్రొత్తగా చేయించుకొన్నట్టున్న నెక్లెసును మరి మరీ సర్దుకుంటూ ముసి ముసి నవ్వులు దారాపాతంగా పోస్తోందని ఆశ్చర్య పడే వారిని చూస్తూ వెర్రి సన్నాసులను కుంటూ చిరునవ్వుతో లోపలికెళ్ళింది

ఆ తరువాత [illegible]



అంతవరకూ వున్న మునిసిపల్ చైర్మన్ గారిపై అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగింది

అంతకు మునుపు చైర్మన్ ఎన్నికలకై జరిగిన తతంగంలో కౌన్సిలర్లు ఆడుకున్న దాగుడు మూతలు, జట్టు మార్పుడులు మొదలైనవి అతని మనస్సులో మెదిలాయి అపుడర్థమయ్యింది, కౌన్సిలర్ భార్యగారు , భర్త కనిపించడం లేదని చిరునవ్వుతో చెప్పిన దానిలో పరమార్థం

ఆ తరువాత ట్యాంకర్ ద్వారా నీరు ఆ వీదికి వచ్చేది కాని ట్యాంకర్ స్టాఫ్ కొద్ది మందిపై చూపిన ప్రేమ, ఎవరింటివద్ద ట్యాంకర్ ఆగాలనే గొడవతో పాటు, ఆ ట్యాంకర్ వచ్చే వేళ నట్టి, నడిరేయి కావడంతో (పాపం, మునిసిపాలిటీ కున్నవి రెండె ట్రాక్టర్లు, అవే మొత్తం వీధులన్నీ తిరగాల్సి వుంది అందుకే ఆ వీధికి ఆ సమయం కేటాయించ బడింది) పగలంతా కంటి చూపుల కలయికలు, సంజ్ఞల వరకే పరిమిత మైన కొన్ని ప్రేమ జంటలు, ఆ సమయాన్ని చక్కగా వినియోగించు కున్నాయి అలాట్యాంకర్ ప్రేమాయణంతో, నిజ, జీవితంతో కూడా భాగస్వాములైన ముచ్చటైన, మూడు జంటలు ఆ వీధిలో వున్నాయి అనుకున్న విధంగా ఫలితాలు సాధించ లేని జంటల వల్ల నైతేనేమి, సరైన అవగాహన లోపించిన జంటల వల్ల నయితే నేమి, చిలికి, చిలికి, గాలివానలా బిందెలతో మొదలైన పోరాటం కత్తి పోట్ల వరకూ విస్తరించి, బాంబులతో దాడి చేసుకొనే స్థాయి వరకూ పెరగడంతో ట్యాంకర్ అధ్యాయనం పూర్తయ్యింది

మరికొన్ని సార్లు కౌన్సిలర్ చుట్టూ, మునిసిపల్ ఆఫీసు చుట్టూ భ్రమించిన తరువాత, ఆ వీధికి ఒక బోరింగ్ పంపు వేయబడింది

కర్తవ్యం తెలిసిన సిపాయిలా, ఆ బోరింగ్ పంపు తన శాయ శక్తులా, ఆ వీధి వారికి సేవ చేయడం ప్రారంబించింది త్రాగడానికి పనికిరాని దైనా, ఆ నీటినే త్రాగుతూ ఒకటి, అర సార్లు డాక్టర్ల బిల్లులు చెల్లించుకొని అలవాటు పడ్డారు కాలం ఒకేలా సాగితే దాని ప్రత్యేకతంటూ ఏముంటుంది వీధిలోని కొంత మంది దురుసు ప్రవర్తనను, ఓపకున్నంత వరకూ భరించిన కల్ప తరువులాంటి, ఆ బోరింగ్ పంపు ఒక్కసారిగా ఓర్పు నశించి ఇక భరించలేనంటూ నిరశపడింది

ఆ వీధి ప్రజల కష్టాలు మరి మొదటి కొచ్చాయి నీళ్ల సమస్యను ఛేధించ దలచిన రాజీవ్ ప్రతిరోజు ఆఫీసుకు వెళ్లేటపుడు రెండు బిందెలు సైకిలు పై తీసుకెళ్ళి, ఆఫీసులోని బోరింగ్ వద్ద నుండి మద్యాహ్నం భోజనానికి వచ్చేటపుడు నీళ్ళు తెచ్చేవాడు, అదే విధంగా సాయంత్రం కూడా చేసె వాడు స్వతహాగా పరోపకారం ఇదం శరీరం" అనే సూత్రాన్ని,నమ్మిన వ్యక్తి అయినందున అపుడపుడు ఇతరులకు మంచి చేయాలని మునిసిపల్ ఆఫీస్ చుట్టూ తిరిగేవాడు

ఇతని బాధ భరించలేని ఒక సూపర్ వైజర్ బోరింగ్ పంపు మెకానిక్కును పంపాడు భగిరధుడు గంగను సాదించిన తీరులో, ఆ. మెకానిక్కు శ్రేష్టులను

మూత్రపిండాలలోని రాళ్లను నివారించే కొత్త సాధనం!

నీటిలో ప్రేలుడు పదార్థాలను ప్రేల్చడం ద్వారా ఉత్పన్నమయ్యే ఉష్ణ తరంగాలనుపయోగించి మూత్రపిండాలలోని రాళ్లను ధ్వంసం చేసే నూతన సాధనాన్ని తోహొకు విశ్వ విద్యాలయానికి చెందిన మూత్రవయవ వైద్య నిపుణులు కనుగొన్నారు వ్యాధిగ్రస్తునికి అమర్చేందుకు వీలైన అండాకారపు నీటి టాంకు తీసుకుని అందులో రోగికి ఉరోభాగం వరకు నీటినిపోసి, అందులో 10 గ్రాముల అజైద్ ప్లంబమ్ ప్రేలుడు పదార్థాన్ని పేలిస్తే వెలువడే ఉష్ణ తరంగాలు రోగి శరీరంలోని మూత్రాశయ రాళ్లను ధ్వంసం చేస్తాయి

ఓ..... కొళాయికథ

తరలించి కొసూ త్రోవలో , వారికి కాఫీ, ఫలహారాదులు, ధూమపాన సామగ్రితో పాటు సమకూర్చాడు ఇంత శ్రమ పడ్డ రాజీవ్, గంట తరువాత మెకానిక్ గారి పెదవి, విరుపుతో నిరశించి పోయాడు ఆ పంపును అధికంగా బాధపెట్టి నందువల్ల, లోపలి భాగంలో మట్టి కూరుకున్నందున, రిపేరు చేయడం సాధ్య పడదట, కావున దీని ఆశ వదలుకొని మరో బోరింగు పంపుకై ప్రయత్నించాలి

క్రొత్త సిగరెట్ వెలిగించిన ఆ మెకానిక్ గారు, అయినా మా రిపోర్టు ప్రకారం ఇది డెబ్బై అడుగు లుండాలి కానీ ఇది యాభై అడుగులే వేసివుంది అందులోను పైపులు నలభై అడుగుల వరకే వేయడం జరిగింది, అంటూ తన నిజాయితిని తెలపు కొన్న మాటలతో, ఇరవై అడుగుల లోతు పది అడుగుల పైపు ఏమైందో తెలియని అయోమయ పరిస్థితిలో పడ్డాడు రాజీవ్

మునిసిపల్ ఆఫీస్ చుట్టూ తిరగడంతో అంత వరకూ తనకు తెలియని, నీటి రాజకీయాలు చాలా తెలుసుకోగలిగాడు పట్టణానికి దగ్గరలో తల పెట్టిన సమ్మర్ స్టోరేజి ట్యాంక్ ఎందుకు పూర్తికాలేదనే విషయం కూడా తెలుసుకొన్నాడు అనవసరంగా ప్రజాధనం తాత్కాలిక కంటి తుడుపుతో కోట్ల కొద్ది వెచ్చించే పధకాలు తెలుసు కొన్నాడు ఇలాంటి వాటి జాబితాలోవే, రెండు ప్రశ్నలు మాత్రం, రాజీవ్‌కు కొరుకుడు పడలేదు

అందులో ఒకటి , ఇంత వరకూ వేసిన బోరింగ్ పంపుల్లో నీటి మట్టం తగ్గి, నిరుపయోగ మైనా ఆ విషయమై జాగ్రత్తలు తీసుకొనక, క్రొత్త బోరింగులకై కోట్ల కొలదీ ధనం వృథా చేయడం ఇలాగే కొన్నేళ్ళుగా సాగే పక్షంలో, ఈ ప్రాంతంలో నీరు తీయడానికై ప్రస్తుతం, మనం చమురు నిక్షేపాలకై త్రవ్వకాలు చేస్తున్నట్లుగా చేయాల్సి వుంటుంది ఇంత వరకూ ఖర్చు పెట్టిన ధనంతోటి క్రమేపి, శాశ్వత పరిష్కారంగా ఏ జీవనదినో ఈ శాశ్వత నీటి కరువు ప్రాంతానికి తరలించి సస్యశ్యామలంగా మార్చి యుండవచ్చును

ఇక రెండవది నీలగిరి వృక్షాల పెంపకం వల్ల నీటి ఎద్దడి ఎక్కువయ్యే ప్రమాదం వుందని తెలిసిన, ప్రభుత్వమే ఈ ప్రాంతంలో వాటి పెంపకానికై ఎక్కువ ప్రోత్సాహ మివ్వడము ఈ రెండు విషయాలు తల పగిలేలా ఆలోచించినా, రాజీవ్‌కు అర్థం కావడం లేదు కారణం వీటన్నిటి వెనుకా స్వార్థపరమైన రాజకియాలుండటం వల్లనే, అర్థం కాని సమస్యలెదురైతే, నిట్టూర్చడం అలవాటు

అదే ధోరణిలో నిట్టూర్చిన రాజీవ్, అదేంటి నేను లేచి వెళ్లి ఎంత సేపయ్యింది ఇంకా మీరు అలా దేవుని పటం వైపు చూస్తూ నమస్కరిస్తున్నారు క్రొత్తగా సుప్రభాతం మొదలెట్టారా" అంటూ నిండు బిందెతో వచ్చిన భార్య వైపు ఆశ్చర్యంగా చూసాడు రాజీవ్

త్వరగా కానివ్వండి, అవతల మిగిలిన మూడు బిందెలు పట్టి వుంచాను వీలైతే ఈ రోజు మన బాత్ రూంలో కూడా నీరు నింపుకో వచ్చు' నంటూ, కొళాయి వస్తున్న స్పీడును వర్ణిస్తూ, తను లాఘవంతో ఎలా నాలుగు బిందెలు సాదించిందో చెపుతున్న భార్య మాటలు వింటూ, నిన్నటి వరకూ త్రాగడానికై రెండు చెంబుల నీళ్లుంటె చాలన్న మనిషేనా? అని ఆశ్చర్య పడుతూ ఇంతవరకూ జరిగిన తతంగాలన్నింటికి మూల కారణమైన ఆ కొళాయి గారిని దర్శించె పుద్దేశ్యంతో బయలు దేరాడు

ఎదురుగా కనిపించిన దృశ్యం చూసి మనస్సు బాధతో మూల్గింది చేంతాడులా అప్పటికే కొళాయి వద్ద నుండి వీధి మద్యలో వరకూ బిందెలు, బక్కెట్లు క్యూలో వేచివున్నాయి ఆ దృశ్యం, ఉదయం నుండి ఏమితినని అన్నార్థులు పెళ్లి పందిరి వద్ద, పెళ్లి వారు దయతో పెట్టే బిక్ష కొసం ఆత్రంగా ఎదురు చూస్తున్నట్లుగా రాజీవ్‌కు తోచింది

ఖర్మ అపుడే కొళాయి ఆగిపోయిందండి , అంటూ చంకలో బిందెతో పాటు మరో చేతిలో కూడా బిందెతో, ఆలశ్యమైతే ఎవరు లాక్కుంటారో అన్నట్లుగా వస్తూ, అలా నిలుచుండి పోయారేంటి? త్వరగా అక్కడ పట్టి వుంచిన బిందె తీసుకురండి, లేకుంటె ఆ నీళ్లెవరైనా తీసుకుంటారు ' అంటూ తొందర చేస్తూ ఇంటివైపు వేగంగా కదిలింది శ్రిమతిగారు

భార్య హెచ్చరికతో వేగంగా వెళ్లిన రాజీవ్‌ను చూసి అక్కడి ఖాళీ బిందె వెక్కిరించింది తమ ఎదురింటి పిన్ని గారూ వేగంగా నిండు బిందెతో వెనక్కి తిరిగి తన్ను చూస్తూ , పోవడం కనిపించింది త్రాగే నీటిని కూడా దొంగిలించే . స్థితికి ప్రజలను దిగజార్చిన ఈ ప్రజాస్వామ్యాన్ని ఏమనాలో, అర్థంకాని రాజీవ్ కుమార్ ఖాళీ బిందె నూపుకుంటూ ఇంటి దారి పట్టాడు □

కేవలం అసలైన
జిందాతిలిస్మాత్
మాత్రమే తన
అల్యూమినియం
మూతపైగల
సీలుపై ఈగుర్తు
కలిగివుంటుంది.

నకిలీ
మందులు మీకు
ప్రాణాపాయం
కలిగించవచ్చు




నకిలీ జిందాతిలిస్మాత్
తయారుచేస్తున్న
వారిగురించి మాకు
ఆచూకీ తెలిపే
వినియోగదారులకు
డీలర్లకు మంచి
బహుమతి
ఇవ్వబడుతుంది.

కార్ఖానా
జిందాతిలిస్మాత్
అంబర్‌పేట్,
హైదరాబాద్-500013

వ్యక్తిగతం



సోవియట్ యూనియన్‌కి చెందిన శ్రీ జావ్‌గెన ఛెజొవ్‌కి నోబెల్ శాంతి బహుమానం లభించింది కాని పశ్చిమ జర్మని అధ్యక్షుడు డాక్టర్ హెల్మట్ కోహల్, మరో తొమ్మిది మంది యూరోప్‌కి చెందిన నాయకులు శ్రీ ఛెజొవ్‌కి ప్రకటించిన బహుమతిని రద్దు చేయాలని నోబెల్ బహుమతుల సంఘాన్ని కోరారు ఇటీవల రష్యాని వదలి వెళ్ళిపోయిన డాక్టర్ సఖరోవ్‌పట్ల ద్వేషంతో, ప్రతీకార దృక్పథంతో వ్యవహరించిన వారిలో శ్రీ ఛెజొవ్ కూడా ఉన్నారని, కాబట్టి ఆయన నోబెల్ శాంతి బహుమతికి అర్హులు కారని ఈ పదిమంది యూరోపియన్ నాయకులు వాదిస్తున్నారు. □



ఇస్రాయిల్ పరిశ్రమలు, వాణిజ్యమంత్రి అరియల్ షెరాన్ అత్యంత వివాదాస్పదమైన, దయాదాక్షిణ్యాలు లేని వ్యక్తిగా పేరు పొందారు గతంలో ఈయన శ్రీ బెగిన్ మంత్రి వర్గంలో కూడా రక్షణమంత్రిగా పని చేసారు ఇస్రేలీ భూభాగాన్ని జోర్డాన్‌కి అమ్మి వేస్తున్నారని ఆయన ప్రధానమంత్రి షిమోన్ పెరెస్ పై చేసిన ఆరోపణ ఫలితంగా తమ మంత్రి పదవిని కోల్పోయారు లికుడ్ కూటమిలో మంచి పలుకుబడి గలిగిన షెరాన్‌ని మంత్రివర్గం నించి బర్తరఫ్ చెయ్యటం చాలా సాహసంతో కూడిన చర్యగా భావింపబడుతున్నది 1982 లో వందలాది పాలస్తీనా శరణార్థులని నిర్దాక్షిణ్యంగా వధించినందుకు ఆయన తమ రక్షణమంత్రి పదవిని కోల్పోయారు. 1953లో షెరాన్ నాయకత్వం కింద ఉన్న ఒక కమాండోల దళం జోర్డాన్ లోని క్విబ్‌యా గ్రామంపై విరుచుకుపడి 39 నివాస గృహాలని, ఒక స్కూలుని పేల్చివేసి, పసిపిల్లలతో సహా 70 మందిని చంపివేసారు అమానుషమైన ఈ చర్యని అయిక్యరాజ్య సమితికి చెందిన ఒక సంఘం షెరాన్‌కి తీవ్ర ఆక్షేపణని తెలియచేసింది కానీ ఆయనకి చీమ కుట్టినట్లు కూడా లేదు 1967లో ఇస్రేలీ దళాలు మిట్లాకనుమని స్వాధీనం చేసుకున్నప్పుడు ఈజిప్ట్ సైన్యానికి చెందిన ఒక విభాగం మొత్తం పట్టుబడింది. వారిని యుద్ధ ఖైదీలుగా భావించకుండా చిత్రవధ చేసి చంపమని ఆదేశించారట షెరాన్ సైన్యం నించి రాజీనామా చేసి రాజకీయాలలో దిగి రక్షణమంత్రి కాగానే ఆ... 'ఆపరేషన్ పీస్ ఫర్ గెలీలీ' పేర లెబనాన్ పై దుర్ాక్రమణకి పాడిగట్టాడు .. □

వారఫలం

3–1–1986 శుక్రవారం మొదలు

9–1–1986 గురువారం వరకు

★ **మేషం :** వ్యాపారరీత్యా ఉత్తమ కాలమని వేరే చెప్పనక్కర లేదు చాలా భాగం గ్రహానుకూలత గల వారమే ఇటీవల నూతనంగా వ్యాపారం ఆరంభించినలాగైతే అమిత శ్రద్ధాసక్తు లవసరం 3,4 తా లందు చక్కని ఆదాయ మున్నది

★ **వృషభం :** చిరకాలంగా ఒకానొక విషయం ఎటూ తెమలక యిబ్బంది పడుచున్నారు అసలు రహస్యం తెలిసికొని బాగా కృష చేయండి యిబ్బంది తొలగి పోతుంది బిడ్డల విద్యా పెంపును గూర్చి బాగా శ్రమిస్తారు. స్త్రీలకు సామాన్యాదాయం

★ **మిధునం :** విశేషంగా వ్యాపార రీత్యా యత్నించ దగిన సమయం వస్తు సేకరణకై ప్రయాణించ వలసిన కాలం ఇచ్చి పుచ్చు కొనుటలో బహు జాగ్రత్తగా సంచరించదగిన సమయం ఆలోచనలు ఎటూ తెమలక యిబ్బంది పడుతారు స్త్రీలకు: సుఖశాంతులు లోపిస్తాయి

★ **కర్కాటకం :** సర్వే సర్వత్ర యోగదాయక వారం. ధన విషయంలో ఏమాత్రం లోపం చెప్ప వీలు లేదు. రాజకీయవాదులకు ఏమాత్రం ఉపయోగకరములైన దినాలు గావు స్త్రీలకు: ఇంటా బయటా, ఉద్యోగరీత్యా అనవసరంగా యిబ్బందులుంటాయి.

★ **సింహం :** భూస్థితి యందు, పాడి పంటల యందు కొంత అభివృద్ధి కనిపిస్తుంది వ్యాపారాన్ని బాగా పెంపు చేయాలని మీరు గావించే యత్నాలు ఫలదాయకాలే. ఎవరో ఏదో చేస్తారని తిరిగి తిరిగి కాలం వృధా చేస్తారు స్త్రీలకు: అనవసరంగా మాటలు పడక తప్పని కాలం.

★ **కన్య :** ఉత్తముల స్నేహం, భాగ్యవంతుల అండదండలకు అవకాశం వారమంతా ఉత్తమంగా కనిపిస్తుంది. అన్నీ పండుగ దినాలలాగే ఉంటాయి. అధికారమందు అభివృద్ధి కనిపిస్తుంది కొందరకు రాజకీయ రంగాన ప్రగతి సూచితం. అనవసరపు ప్రయాణాలు సాగించి వస్తువులో, డబ్బో పోగొట్టు కొంటారు హుషారుగా ఉండాలి. స్త్రీలకు: శుభకార్య తత్పరత, ధనలబ్ధికి ఆలవాలమైన వారం

★ **తుల :** మీరు రాజకీయ రంగాన పరిభ్రమించే లాగైతే బాగా జాగ్రత్తగా సంచరించాలి వ్యాపార విస్తరణకు కృషి చేస్తారు గాని, కలసి రావటం కష్టం తాపత్రయం అనవసరం స్త్రీలకు ఉద్యోగం చేసేవారు జాగ్రత్తగా ఉద్యోగ ధర్మం నిర్వర్తించాలి

★ **వృశ్చికం :** ఒకానొక విషయం మీ అజాగ్రత్త వలన చేయిజారి పోతుంది ఇంట దొంగతనం జరుగుతుందేమో! జాగ్రత్త అనుకొన్నరీతిగా పంట కూడా యింటికి చేరదు చలన చిత్ర నిర్మాతలకు కూడా అనుకూల కాలం గాదు స్త్రీలకు వృధాశ్రమ, నీలాపనిందలు

★ **ధనుస్సు :** గ్రహబలం క్రమంగా తగ్గు చున్నది లాభించ వలసిన విషయాలలో నష్టం రావచ్చు. వస్తు సేకరణ నిమిత్తం తిరిగి తిరిగి యిబ్బంది పడుతారు దూర ప్రయాణాలకు అర్హమైన కాలం గాదు స్త్రీలకు. ఎంతో కాలంగా అందని 'ప్రమోషన్' అందగలదు

★ **మకరం :** నూతన వ్యక్తుల పరిచయం ఏర్పడటం, నూతన వ్యాపారం ఆరంభించాలనే ఆశ పొడసూపుతుంది వ్యాపారవృద్ధికి తగిన ధనం కూడా లభ్యం కాగలదు ముఖ్య గ్రహాలైన "శని, గురువుల" ఆశీస్సు లందుకో గలుగుతారు స్త్రీలకు సర్వవిధాలా మేలే జరుగుతుంది.

★ **కుంభం :** వ్యవహారం తనఖా పడింది గదా! ఈ వారం యత్నించండి, మీ అభిమతం ప్రకారం సానుకూలం కాగలదు. 'కోర్టు వ్యవహారం కూడా సానుకూలం కాగలదు మీ ప్రగతిని కనిపెట్టియున్న వారున్నారు అటూ యిటూ చూస్తూ ముందుకు సాగవలసిన వారం స్త్రీలకు కళాసాహితీ రంగానుభవం గలవారికి సదవకాశాలు


★ **మీనం :** చాల మందికి ఆరోగ్యరీత్యా హెచ్చరిక చేయవలసి యున్నది కొందరు ప్రయాణాలకు ఆయత్త మవుతారు, సాధ్యమైనంతలో ఆపి వేయటం మంచిది. కొందరకు "రోడ్డు" ప్రమాదాలు కూడ సూచితం, మరి జాగ్రత్త అవసరమేగా! స్త్రీలకు: చేసిన ప్రతి యత్నం అనుకూలమే. అప్పులు వసూలు కాగల సమయమే వ్యాపారం చేసేలాగైతే జాగరూకత అవసరం.

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

ఈనాడే మా అమ్మమ్మ.



కొన్నేళ్ల క్రితం నాటి మాట. అయితేనేం, అమ్మమ్మకి తన చిన్ననాటి నేస్తం గోద్రెజ్ గురించిన తియ్యటి జ్ఞాపకాలు ఇంకా ఉన్నాయి. ఆవిడ కూతురు పెళ్లికూతురు కాగానే తన తోటి ఇంటికి వెళ్లింది కూడా గోద్రెజ్ రిఫ్రిజిరేటరే. అవును మరి. గోద్రెజ్ ఒక అగ్రగామి అయిన రిఫ్రిజిరేటర్. తరతరాలుగా కుటుంబంలో మొదటి ఎంపిక. సహజమే కదా. శ్రేష్ఠత విషయంలో గోద్రెజ్ సంప్రదాయం సుప్రసిద్ధమే.



వీరి గృహోపయోగ వస్తువులు కలకాలం నిలిచే విలువల ఆధారంతో తయారైనవి. వీటి తోటి సంబంధం బహుకాలం సాగే అనుబంధం.

అమ్మమ్మ రూపంలో ఇప్పటికీ అదే కళ. ఆమె పనిలో అదే సమర్థతా, అదే విశ్వసనీయతానూ. అచ్చం గోద్రెజ్ పోలికే!

బహుకాలం మీకు విశ్వాసపాత్రం

Godrej రిఫ్రిజిరేటర్

హైదరాబాదు నోట్‌బుక్

అహమదాబాద్ ఓరియంటల్ కాన్ఫరెన్స్‌కు రాష్ట్ర ప్రతినిధులు :–

అహమదాబాద్‌లో నవంబర్ 6, 7, 8 తేదిలలో జరిగిన 32 వ ఆల్‌ఇండియా ఓరియంటల్ కాన్ఫరెన్సులోను, తదనుబంధంగా జరిగిన పండిత పరిషత్తులోను హైదరాబాద్ నుంచి, ఆంధ్రప్రదేశ్ నుంచి పలువురు పాల్గొని రాష్ట్రానికి కీర్తి సంతరించారు ఈమారు ద్రావిడ భాషా సమావేశానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ సంస్కృత శాఖాధ్యక్షులు ఆచార్య డాక్టర్ ప్రమోద్ గణేశ్‌లాల్యే అధ్యక్షత వహించడం, 1986 డిసెంబరు నెలలో కలకత్తాలో జరుగనున్న 33 వ ఆల్‌ఇండియా ఓరియంటల్ కాన్ఫరెన్స్‌లో జైనతత్త్వ – ప్రాకృత శాఖకు అధ్యక్షులుగా ఎన్నిక కావడం, వచ్చే కాన్ఫరెన్స్‌లో ద్రావిడ శాఖకు కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు డాక్టర్ కోవెల సుప్రసన్నాచార్యులు ద్రావిడ శాఖకు అధ్యక్షులుగా ఎన్నిక కావడం, ఉస్మానియా విశ్వవిద్యాలయం సంస్కృత శాఖాచార్యులు డాక్టర్ పుల్లెల శ్రీరామచంద్రుడు 'సంస్కృతాలంకార శాస్త్రానికి జగన్నాథ పండితరాయల సేవ' అనే సిద్ధాంత గ్రంథానికి కాన్ఫరెన్స్ బహుమతి లభించడం రాష్ట్రానికి గర్వ కారణం కాన్ఫరెన్స్ ప్రధానాధ్యక్షులు డాక్టర్ ఎం ఎ ఘార్గే సామాన్యాధ్యక్షులు డాక్టర్ దాండేకర్, స్థానిక కార్యదర్శి ఆచార్య ఇ ఎ సోలమన్ ద్రావిడ భాషాశాఖకు అధ్యక్షత వహించిన డాక్టర్ ప్రమోద్ గణేశ్‌లాల్యే తమ అధ్యక్షోపన్యాసంలో తెలుగు తమిళ కన్నడ మలయాళ భాషలలో వివిధ విషయాలలో జరిగిన పరిశోధనలను వివరించారు. దక్షిణభారత భాషలలో చురుకుగా పరిశోధన కొనసాగుతున్నదని, ఇటీవలి వైఖరులను ఉదారంగాను, న్యాయంగాను పరిశీలిస్తే, ఉత్తర దక్షిణాలనే విభేదాల కృత్రిమ కుడ్యాలు కూలిపోయి, సకల భారతీయ భాషల వికాసమనే విస్తృత జాతీయ స్వరూపం సాక్షాత్కరిస్తుందని అన్నారు హైదరాబాద్ నుంచి, రాష్ట్రంనుంచి కాన్ఫరెన్సులో పాల్గొన్న వారు వీరు – శ్రీయుతులు ఎస్ ఎస్ ప్రధాన్ (హైదరా) యమయమి సూక్తంపై పునర్వ్యాఖ్య శ్రీపాద సత్యమూర్తి (రాజమండ్రి) – నాట్యశాస్త్ర లక్షణ విచారః కె వి రాఘవాచార్యులు (తిరుపతి) – నాగేశబట్టు రెండు వైఖరులు జి పార్థసారథిరావ్ (వాల్తేరు) – రుయ్యక జయార్థ శోభాకర మిత్రులు బి నరసింహాచార్యులు (హైదరా) – ధూర్త సమాగమ ప్రహసనం శశిరేఖారెడ్డి (హైదరా)– ఘనశ్యాముని నవగ్రహ చరిత్ర వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి (వాల్తేరు) – మహాభారతే రామకథా బి రామబ్రహ్మం (నాగార్జుననగర్) – బహరి గోపాలరావు శృంగార మంజరి భాణంలో సాంఘిక స్థితి జి స్వామినాథాచార్యులు (హనుమకొండ) – వేంకటాధ్వరి స్తోత్రములు డి ఎన్ దీక్షిత్ (గుంటూరు) – కృష్ణదేవరాయల సంస్కృతకృతులు కె జి ఎన్ ప్రసాదరావు (అమలాపురం) – అగస్త్యుడు వేరు, విద్యానాథుడు వేరు. జె ప్రభాకరశాస్త్రి (వాల్తేరు) – జగన్నాథుని కొన్ని రసధ్వనులు గుణీభూతవ్యంగ్యాలు ఎ పున్నారావు (నాగార్జుననగర్) – వికృతి వివేకం స్వతంత్ర కృతి కె. వి వెంకటేశ్వరరావు (వాల్తేరు) – శూద్రకుడు ప్రథమ సంస్కర్త ఎ ఎ శర్మ (హనుమకొండ) – వేమన పద్యాల సంస్కృతానువాదం టి పి దాస్ (హైదరాబాద్) – 19వ శతాబ్ది ఫ్రెంచి యాత్రికుడు ఆంద్రె చెవ్రిల్లన్ టి శశిరేఖ (హైదరాబాద్) – కౌటిల్యుని అర్థశాస్త్రంలో మహిళలు ఆర్ ఎన్ అరళికట్టి (తిరుపతి) – ఆధునిక సంస్కృతంలో ప్రశ్నా వాచకం ఈశ్వరచరణ్ (సిద్దిపేట) – ఆధునిక తెలుగు సాహిత్యంపై విశ్వనాథ సత్యనారాయణ ప్రభావం ఎస్ గంగప్ప (నాగార్జునసాగర్) – అన్నమాచార్యుల కీర్తనలలో జానపద రీతులు కె. మృణాళిని (హైదరా) – విశ్వనాథసత్యనారాయణ ప్రాచీన పద్ధతి సాహిత్య విమర్శ యు వి నరసింహమూర్తి (విజయనగరం) – శ్రీశ్రీ 'కవితా ఓ కవితా'తో సమాధి స్థితి కె గోపాలకృష్ణరావు (హైదరా)– తెలుగులో అన్యదేశ్య క్రియలు కె ఎల్ రావు (విజయనగరం) – తెలుగు కవితలో సాంకేతికత ద్వా నా శాస్త్రి (నాగార్జునసాగర్) – బహుముఖ ప్రజ్ఞాశాలి మారేపల్లి రామచంద్ర శాస్త్రి కురుగంటి శ్రీలక్ష్మి (సికిందరాబాద్) – తిక్కన కీచకుడు మనస్తత్త్వ పరిశీలన కోవెల సుప్రసన్నాచార్యులు (వరంగల్) – విశ్వనాథ వేయిపడగలలో మూడు అంశాలు కొంకా యాదగిరి (వరంగల్) రాయప్రోలు సుబ్బారావు రచనలలో అమలిన శృంగారం కాశీబట్ల సేతురామేశ్వరదత్త (తిరుపతి) – మధుసూదన సరస్వతి సిద్ధాంత బిందుపై కొత్త వ్యాఖ్య సిద్ధాంతసింధు శ్రీనివాస దీక్షితులు (కొవ్వూరు) – లక్ష్మివిశిష్టాద్వైత వైశిష్ట్యం శ్రీ రామశర్మ (రాజమండ్రి) – జిజ్ఞాసాధికరణే లక్షణాయాః వాక్యభేద స్వచ ప్రయోజనాభావః చావలి రమాదేవి (కొవ్వూరు) – న్యాయశాస్త్రే పదార్థానాం సంఖ్యావిచారః వి ఎ శర్మ (తిరుపతి) – ప్రతికర్మ వ్యవస్థా బి ఎల్ కె రాంబాబు (కొవ్వూరు) – సంశయపక్షతా నిరూపణం కె నరసింహాచార్య (ఆర్మూరు) – దక్షిణభారత గృహాచారాలపై వైష్ణవమత ప్రభావం ఎన్ వేంకటరావు (హైదరాబాద్)– సంస్కృతి జాతీయ సమైక్యం ఎం కేదారనాథశర్మ (సిద్దిపేట) – ముదిగొండ నాగలింగారాధ్యుని గ్రంథాలు ఎన్ గంగాధరన్ (మద్రాసు) – కోహిచిని తిరుమల శేషశాయి (మద్రాసు) – అరవిందో అలగ్జెండర్ల ఆధ్యాత్మిక క్రమ పరిణామం (బహుమతికి ఎన్నుకొన్న పది వ్యాసాలలో ఇదొకటి) ఖండవిల్లి సూర్యనారాయణ శాస్త్రి (తూర్పుగోదావరి జిల్లా) – దీప శిఖాకాళిదాసః సోమయాజులు (రాజమండ్రి)– మీమాంసా దర్శనం తత్ప్రయోజనం పేరి సూర్యనారాయణశాస్త్రి (రాజమండ్రి) – స్ఫోటస్వరూపం కె సత్యవతి – మమ్మటుని సమర్థన ఎ శశికళ – వాక్యపదీయం కె కృష్ణమూర్తి – సంస్కృత నవలా రచన ఎస్ ఎల్ నరసింహ – సంస్కృతానికి వి ఆర్ చంద్రుడు సేవ ఎన్ ధర్మారెడ్డి – ఆండాళ్ ఆముక్తమాల్యద శ్రీ తట్టా నరసింహాచారి (చిట్టిగూడూరు), ఆచార్య గంధం అప్పారావు (మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య ముదుంబై నరసింహాచార్యులు (మద్రాసు విశ్వవిద్యాలయం వైష్ణవశాఖాధ్యక్షులు) ఇరివెంటి కృష్ణమూర్తి మున్నగువారు పాల్గొన్నారు కాన్ఫరెన్స్ సమాప్తమైన తర్వాత రాష్ట్ర ప్రతినిధులు పలువురు ఇతరులతో పాటు గుజరాత్‌లోని ద్వారకా, సోమనాథ్, ఆబూ పర్వతాలు బరోడా మున్నగు ముఖ్యస్థలాలను సందర్శించి వచ్చారు



ఆంధ్ర యువజన సభ స్త్రీల విభాగం (హైదరాబాదు) నిర్వహించిన పోటీలలో తమ "సూర్యుడు తప్పిపోయాడు' కవితా సంకలానికి దేవులపల్లి కృష్ణశాస్త్రి అవార్డుని అందుకున్న శ్రీమతి మందరపు హైమవతి

ఉపశ్రుతి :–

ఏం సార్ మీరు ఆ పుస్తకానికి అంత ఘనంగా పీఠిక వ్రాశారు గ్రంథకర్త తమ పరిచయ వాక్యాలలో మీకు కృతజ్ఞత కూడ చెప్పలేదే? – అనడిగారు ఒక అభిమాని నన్ను వెర్రివాడా, జర్నలిస్టుది ఎప్పుడూ ప్రతిఫలాపేక్షలేని కర్మ. కర్మణ్యేవాధికారస్తే మాఫలేషు కదాచన అని కృష్ణ భగవానుడు అననే అన్నాడు – అని సమాధానమిచ్చారు సాటి జర్నలిస్ట్

– తిరుమల రామచంద్ర

అవీ-ఇవీ-అన్నీ

'మన ప్రజలు–మన రాజకీయాలు'

రచన డా యలమంచిలి శివాజీ ప్రచురణ చేతనా పబ్లికేషన్సు తనుగుంట్ల వారివీది గుంటూరు–3 వెల రు 150/– పేజీలు 800

అనేక సాంఘిక రాజకీయ ఆర్థిక విషయాల గురించి డా యలమంచిలి శివాజీ రాసిన ఈ రచనల సంపుటికి మన ప్రజలు మన రాజకీయాలు శీర్షిక సముచితంగా వుంది ఇహ ఆయన చర్చించిన విషయాల వైవిధ్యం విస్తారం ఆ రంగుల మాలికలో ఒక వైపున గుంటూరు సిటీబస్సులుంటే రెండో చివర జకోస్లవాకియాపై బలాత్కారం కేంద్ర రాష్ట్ర సంబందాలు వున్నాయి

తన విషయ సామగ్రిని నీటుగా సర్ది ప్రదర్శించే చక్కటి నేర్పు డా శివాజీకి వుంది బ్రహ్మజెముడు డొంకల్లో పడి తన దారి తప్పిపోడు

అచ్చులో 800 పేజీల పాటు 170 అంశాలను చర్చించటమే మనల్ని చకితుల్ని చేస్తుంది ఇహ రచనల వెనక వున్న కొండంత కృషినీ పరిశోదననీ తలుచుకుంటే! స్థూలంగా ఆత్యయిక స్థితి అన్న అద్యాయంలో డా శివాజీ తన అరెస్టు విడుదల గురించి చర్చించారు ఆనాటి ఘటనల్ని వివరించినా విశ్లేషించినా ఆపరేషను బల్ల వంక చూస్తున్న సర్జనులాగ ఆయన గోచరిస్తాడు స్వయంగా చెర పడింది తనే అయినా పగా కార్పణ్యాలు వి మూలా మిగిలిపోయి కూడ లేవు ఆ తర్వాత కోర్టులో బన్సిలాల్ అన్న అద్యాయం చూస్తే ఈ విషయం యింకా తేట తెల్లము అవుతుంది రెండు బిన్న పాలనల కందా మారిపోయిన పరిస్థితుల్లోనూ జరిగిన రెండు ఒకే రకపు ఉదంతాల్ని బేరిజు వేస్తూ ఆయన చెప్పిన తీరులో ఆయన నిష్పక్షపాత ఎరిశలనా ప్రయత్నం [illegible]

గ్రంథం ముగింపు ఘట్టాల్లో నాడు– నేడు అన్న అద్యాయంలో అలనాటి స్వాతంత్ర్య పోరాటపు రోజుల్లోను ఈనాడు మన కళ్లముందూ మనుషుల్ని నడిపించిన నడిపిస్తున్న ప్రవర్తనా ప్రవృత్తులూ విలువలూ డా శివాజీ వివరించారు

డా శివాజీ చర్చించిన అంశాల్లో ఈ సమీక్షకుడు ఆమోదించనివి కొద్ది కొద్దిగా వున్నాయి అయితే అక్కడ కూడ చెవిలో యిల్లు కట్టుకుని పోరే ఆయన చిత్త శుద్ధినీ నిజాయితిని మెచ్చుకుండా వుండలేము కళ్లేలు లేని తీవ్ర ఖండనలు ఆయన పద్ధతికాదు సంయమనం సమతూకం రంగరించి పడతాడు తన విషయ వివరణకి మన సమాజ జీవనంలోని ఆత్మహత్యా సదృశ జాతి విద్రోహ తీవ్ర వాద శక్తుల మొరటు [illegible] రాజకీయాలకు డా శివాజీ [illegible] ఎంత దూరమో!

–యం శ్యామలరావు


శివానందలహరి

శ్రీ కలువకొలను సదానంద రచించిన ఈ 200 పేజీల పుస్తకంలో శివ పార్వతులు మొదలు ప్రకృతి మహాత్మ్యం వరకూ మొత్తం 31 కథలు ఉన్నాయి దైవ లీలలని ఆబాల గోపాలానికి అర్థం అయ్యే విధంగా చిత్రించడంలో రచయిత సిద్ధహస్తులని పిస్తుంది శ్రీ బాపు వేసిన అందమైన ముఖ చిత్రం ఈ పుస్తకానికి మరింత శోభని చేకూర్చింది పన్నెండు రూపాయల విలువగల ఈ పుస్తకం కావలసిన వారు రచయిత పేర పాకాల 517112 చిత్తూరు జిల్లాకి రాయవచ్చు □

బాంబినో హల్వా

1 కప్పు బాంబినో
2 కప్పుల నీళ్లు
3 చెంచాల చక్కెర
3 చెంచాల నెయ్యి
1/4 కప్పు తరిగిన డ్రైఫ్రూట్స్ మిక్చర్

బంగారు గోదుమ రంగు వచ్చే వరకు బాంబినోను నేతిలో వేయించాలి దాన్ని వేరే పెట్టి కొంత సేపు ఉన్న తర్వాత మూకుడులో బాంబినోను నీళ్ళు ఇగిరే వరకు ఉడకబెట్టాలి చక్కెర కలిపి 2 నిమిషాలు బాగా కలపాలి సిద్ధంగా ఉన్న హల్వా మీద డ్రైఫ్రూట్స్ ముక్కలు అద్దండి



Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S Nageswara Rao at the Andhra Patrika Press Gandhinagar Vijayawada-3 Editor S Radhakrishna

Editoriel 75667 Phones Business 61247 61248

బాంబినో ఒక అద్భుత మైన వెర్మిసెల్లిని పరిశుభ్రమైన పద్ధతిలో అధునాతన ఇటాలియన్ యంత్రములతో తయారు చేయబడినది మిక్కిలి ప్రోటీన్లు కలిగి యుండి క్రొవ్వు పదార్థము లేకుండుటయే బాంబినో విశిష్టత వండినప్పుడు కాని, తరువాత కాని, ముద్దగాకాక పోవుటయే బాంబినో ప్రత్యేకత నిమిషములలో బాంబినోతో ఎన్నో రకములైన నోరూరించే వంటకాలు, ఫలహారాలు తయారు చేయవచ్చును ఇంకా బాంబినోతో ఎంతో పొదుపు కూడా. నేడే వాడి చూడండి. మీకే తెలుస్తుంది.



బాంబినో పకోడా

మూడు కప్పుల నీళ్ళలో ఒక కప్పు బాంబినో ఉడికించండి ఉల్లి పాయలు 2, ఒక ఆలు దుంప, చిన్న అల్లం ముక్క తరిగి ఉంచం ఒలిచిన వెల్లుల్లి నుండి 5 పాయలు ముద్ద చేయండి దానిని బాంబినోలో కలపండి రుచికోసం పచ్చి మిరపకాయలు వేయండి ఒక కప్పు శనగపిండి వేసి చిక్కటి మ అయ్యేవరకు నీళ్ళు పోసి కలపండి మూకుడులో నూనె మరగించి ఒక్కొక్క స్పూన్‌తో ముద్ద తీసి అందులో వేయం బంగారు గోదుమ రంగు వచ్చే వరకు వే తరువాత దించి, పచ్చడితో కాని టమోటా సాస్‌తో వడ్డించండి




బాంబినో వంటల విధానం తెలిపే పుస్తకం కొరకు వ్రాయండి.

జన జీవన్ ఫుడ్స్ ప్రైవేటు లిమిటెడ్,
1వ ఫ్లోర్, బషీర్‌బాగ్ ప్యాలెస్,
హైదరాబాద్.




IS:1485



వెర్మిసెల్లిని

తీపైనా ఖారా అయిన బాంబినోతో రుచే రుచి!



Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA
3-9, January, '86